epaper.vaartha.com
WWW.VAARTHA.COM
: fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

విశాఖపట్నం
6-7-2024 శనివారం
సంపుటి: 30 సంచిక: 157
పేజీలు: 12 వెల: 6.50

# ఆర్థికసాయం అందించండి



శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న సీఎం చంద్రబాబు

### కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్‌ను కోరిన సిఎం చంద్రబాబు

### అమరావతి అభివృద్ధి, ప్రభుత్వ భవనాల నిర్మాణానికి సహకరించాలని వినతి

### కేంద్రబడ్జెట్‌లో ఎపికి నిధులు పెంచాలని కోరిన సిఎం

### గడ్కరీ, శివరాజ్‌సింగ్ చౌహాన్, మరికొందరు కేంద్రమంత్రులతో భేటీ

**విజయవాడ,జూలై5,ప్రభాతవార్తప్రతినిధి:** అప్పులు భారంతో ఉన్న ఆంధ్ర పదేశ్‌ను అన్ని విధాలుగా ఆదుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు స్వయంగా విజ్ఞప్తి చేసారు. పోలవరం ప్రాజెక్టు, అమరావతి రాజధాని నగరంతో పాటు వెనుబడిన ప్రాంతాలకు నిధులు కేటాయించాలని కోరారు. ఢిల్లీలో శుక్రవారం కుడా ముఖ్యమంత్రి చంద్ర బాబు పర్యటన కొనసాగింది. ఈ రోజు ఆయన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, అవసరతలు, ఆయా ప్రాజెక్టు నిధులు, విభజన వాటాలు తదితరం శాలపై ఆమెకు వినతి పత్రం సమర్పించారు. దాదాపు 50 నిమిషాల పాటు ఆమెతో బేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014-2019 మధ్యకాలంలో ఎన్డీఏ ప్రభుత్వ కాలంలో రాష్ట్రం బాలారిష్టాలను అధిగమిస్తూ అభివృద్ధి పథంలో ఆత్మ విశ్వాసంతో అడుగులు వేసిన విషయాన్ని చంద్రబాబు నిర్మలాసీతా రామన్‌తో ప్రస్తావించారు. 2019-24 మధ్య అధి కారంలో ఉన్న జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అధో గతి పాలు చేసిందన్నారు. ఆ ప్రభుత్వ దుష్ప రిపాలన కారణంగా రాష్ట్రం ఎన్నో ఆర్థిక ఇబ్బం దులను ఎదుర్కొంటుందన్నారు. ప్రభు త్వరంగ సంస్థలన్ని ఆర్థిక సంక్షోభాన్ని చవిచూ స్తున్నా యన్నారు, నగర, పట్టణ, గ్రామీణాభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. రహదారుల పరిస్థితి దారు ణంగా ఉందన్నారు. 2023-24లో రాష్ట్ర అప్పు లు జీఎస్‌డీపీలో 33.32శాతానికి చేరకు న్నాయ న్నారు. 2019-20లో అది 31.02శాతమే ఉం దని గుర్తు చేసారు. రాష్ట్రానికి ప్రస్తుతం ఉన్న ఆర్థిక అవసరాలను ఆమెకు వివరించారు, ఏపీకి నిదులు కేటాయింపులు ఎందుకు పెంచాల్లో తమకు విన తిపత్రంలో సవివరంగా తెలిపినట్లు చంద్రబాబు నిర్మలా సీతారామన్‌కు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న విభజన అంశాలను పరిష్కరించాలని నిర్మలా సీతారామన్ సీఎం చంద్రబాబు కోరారు. గత ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధి కోసం దీర్ఘకాలిక ప్రణాళికతో పనిచేయకపోవడం వల్ల ఆంధ్రప్రదేశ్ దారుణంగా దెబ్బతిన్నట్లు తెలిపారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం సహజ వనరుల దోపిడీ, మానవ వనరుల అభివృదిని గత ప్రభు త్వం విస్మరించిందన్నారు. ఆదాయాలు పడిపోయి అప్పు లు భారీగా పెరిగిపోయినట్లు చంద్రబాబు నిర్మలా సీతారామన్ దృష్టికి తీసుకుని వెళ్ళారు. పోలవరం ప్రాజెక్టు, ఇతర జలవనరులు, రహదారులు, రాజధాని నిర్మాణం గత ప్రభుత్వం విస్మరించిం దన్నారు. దీని వలన చాలా నష్ట పోయామన్నారు. రాష్ట్ర ఆదాయం కంటే జీతాలు, పింఛన్లు, అప్పులు చెల్లింపులు పెరిగిపోయాయన్నారు. దీని వల్ల మూలధన వ్యయం కోసం ప్రభుత్వంవద్ద ఆర్థిక వనరులు లేకుండా పోయాయని ఆర్థిక మంత్రికి చంద్రబాబు తెలిపారు. మద్యంపై భవిష్యత్తులో వచ్చే ఆదాయాన్ని కూడా తాకట్టు పెట్టి అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను కొలు కోలేని స్థితికి తీసుకొని వచ్చిందన్నారు.

>>2



శుక్రవారం లండన్‌లోని 10 డౌనింగ్ స్ట్రీట్ వద్ద సతీమణితో కలిసి కీర్‌స్టార్మర్ విజయ దరహాసం

# బ్రిటన్‌లో 'లేబర్'కు జై

### సాధారణ ఎన్నికల్లో కంగుతిన్న కన్సర్వేటివ్‌లు

### ప్రధాని పదవికి రిషి సునాక్ రాజీనామా

### సునాక్ కేబినెట్‌లోని పలువురు మంత్రులు ఓటమి

### కొత్తనేతగా కీర్ స్టార్మర్

### బకింగ్‌హామ్ ప్యాలెస్ నుంచి ప్రకటన రాగానే ప్రధానిగా స్టార్మర్ బాధ్యతల స్వీకారం

**లండన్, జులై 5:** బ్రిటన్ పార్లమెంటుకు జరిగిన ఎన్నికల్లో లేబర్ పార్టీ అనూహ్య విజయం సాధించింది. ఇప్పటివరకూ అధికారంలో ఉన్న కన్సర్వేటివ్స్ భారీ ఓటమి చవిచూసారు. రిషిసునక్ పాలన యంత్రాంగం ప్రజలకు రుచించలేదు. మొత్తం 650 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో లేబర్ పార్టీ 412 స్థానాల్లో విజయం సాధించింది. కన్సర్వేటివ్స్ 121 స్థానాల్లో విజయం సాధించారు. ఎల్డీ పార్టీ 71 స్థానాల్లోను, ఎస్ఎన్‌పి తొమ్మిది, ఎస్ఎఫ్ ఏడు, ఇతరులు 28 స్థానాల్లో గెలిచారు. 2019 నాటి ఎన్నికల్లో లేబర్ పార్టీకి వచ్చిన స్థానాలకంటే అదనంగా 211 స్థానాలు వచ్చాయి. అలాగే కన్సర్వేటివ్స్‌కు మాత్రం 250 స్థానాలు తగ్గాయి. అదేవిధంగా లిబరల్‌డెమొక్రాట్స్‌కు 63 స్థానాలు ఎరిగాయి. అదేవిధంగా ఎస్ఎన్‌పీకి 38 స్థానాలు తగ్గాయి. ఎస్ఎఫ్ స్థానాలు యధాతధంగా ఉంటే ఇతరులు 28

>>2

| మొత్తం సీట్లు - 650 | |
|---|---|
| లేబర్ పార్టీ | 412 |
| కన్సర్వేటివ్స్ | 121 |
| లిబరల్ డెమొక్రాట్స్ | 71 |
| స్కాటిష్ నేషనల్ పార్టీ | 9 |
| సిన్‌ఫీన్ | 7 |
| ఇతరులు | 28 |



కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడుకి వినతి పత్రం అందిస్తున్న రాష్ట్రమంత్రి భరత్

## విజయవాడ, కర్నూలు మధ్య త్వరలో విమానాలు

### మంత్రి టిజి.భరత్

**విజయవాడ, జులై 5, ప్రభాతవార్త :** రాష్ట్రరాజధాని అమరావతి నుండి కర్నూలుకు త్వరలో విమానసర్వీసులు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు రాష్ట్రపరిశ్రమలశాఖా మంత్రి టి.జి.భరత్ తెలిపారు. ఈమేరకు న్యూడిల్లీలో కేంద్ర పౌరవిమానయాన శాఖా మం త్రి కింజారపు రామ్మోహననాయుడును కలిసి వినతి పత్రం అందచేసారు. కర్నూలు విమానసౌకర్యం కల్పించటంతోపాటు కర్నూలువిమానాశ్రయంలో నైట్‌ల్యాండిగ్ సౌకర్యం కల్పించాలని రామ్మోహన్‌నాయుడుకు విజ్ఞప్తి చేసారు. కర్నూలుకు విమానసౌకర్యం కల్పిస్తే ఓర్వకల్లులోని పారిశ్రామిక

>>2

# నేడు రేవంత్‌తో బాబు భేటీ

### విభజన సమస్యలపై చర్చించనున్న ఇద్దరు సిఎంలు

### తెలంగాణతో ఇంకా అపరిష్కృతంగా ఉన్న పలు సమస్యలు

### హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో జరగనున్న సమావేశం

**విజయవాడ,జూలై5,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల కీలక భేటీకి హైద రాబాద్ ప్రజాభవన్‌లో ఈ నెల 6న జరుగుతుంది. అత్యంత ప్రాధాన్యతాంశాల్లో ఒక నిర్ణయం తీసుకునే దిశలో ఈ సమావేశం జరుగుతుంది. ఇందుకు అవసరమైన దస్త్రాలతో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఇరు రాష్ట్రాల సీఎంలు ఇప్పటికే తమ, తమ రాష్ట్రాల సమస్యలపై ఢిల్లీల్లో పర్యటించారు. కీలకంశాలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళారు. ఈ క్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు, టీజీ సీఎం రేవంత్‌రెడ్డి తమ రాష్ట్రాల పరిధిలోని పలు అంశాలపై కీలకంగా చర్చించి పరిష్కరించుకోనున్నారు. శనివారం సాయంత్రం 6 గంటలకు ప్రజాభవన్‌లో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం కానున్నారు. విభజనకు సంబంధించి అపరిష్కృతంగా ఉన్న అంశాలపై ముఖ్యమంత్రులు భేటీ కావడం ఇదే మొదటి సారి, ప్రధానంగా షెడ్యూల్ 9, షెడ్యూల్ 10 లో ఉన్న సంస్థల విభజనపై చర్చించే అవకాశముంది. విద్యుత్ సంస్థలకు సంబందించి రెండు రాష్ట్రాల మధ్య బకాయిలపై చర్చించే అవకాశముంది. దాదాపు రూ.24వేలకోట్లు ఏపీ ప్రభుత్వం చెల్లించాల్సి ఉందని తెలంగాణ చెబుతోంది. కానీ, రూ.7వేల కోట్లు తెలంగాణ తమకు చెల్లించాల్సి ఉందని ఏపీ పట్టుబడుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతలుచేపట్టిన తర్వాత విభజనకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేకక దృష్టి సారించారు. మార్చి నెలలో సీఎం చొరవతో దిల్లీలో ఏపీ భవన్‌కు సంబంధించిన విభజన వివాదం పరిష్కారమైంది. ఇటీవలే మైనింగ్ కార్పొరేషన్‌కు సంబంధించిన నిధల పంపిణీకి సంభందించిన చిక్కుముడి కూడా వీడిపోయింది. ఇప్పటి వరకు విభజన వివాదాలపై రెండు రాష్ట్రాల అధికారుల మధ్యదాదాపు 30సమావేశాలు జరిగాయి. షెడ్యూల్ 9లో ఉన్న మొత్త 91 సంస్థల ఆస్తులు, అప్పులు, నగదు నిల్వల పంపిణీపై కేంద్ర హోం శాఖ షీలాబేడీ కమిటీ వేసింది. వీటిలో 68 సంస్థలకు సంభదించి అభ్యంతరాలేమీ లేవు. మిగతా 23 సంస్థల పంపిణీపై రెండు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయంకుదరలేదు. పదో షెడ్యూల్‌లో ఉన్న 142సంస్థల్లో తెలుగు అకాడమీ, తెలుగు యూనివర్సిటీ, అంబేద్కర్ యూనివర్సిటీ వంటి 30 సంస్థల పంపిణీపై ఇంకా వివాదాలున్నాయి.



### ఎపి పునర్నిర్మాణమే

# కీలక లక్ష్యం

### కేంద్రం నుంచి సంపూర్ణ సహకారం లభిస్తుందని ఆశిస్తున్నా: ఢిల్లీలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూలై5,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పునర్నిర్మాణమే తమ ముందున్న కీలక లక్ష్యమని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. అయిదేళ్ళపాటు ఆ దిశలో తమ అడుగులు ముందుకు వేస్తామన్నారు. ఇందుకు కేంద్రం నుంచి తమకు సంపూర్ణ సహకారం లభిస్తోందన్న ఆశాభావంతో ఉన్నామన్నారు. ఢిల్లీ పర్యటన ముగింపు సందర్భంగా శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పదే. పదే జగన్ ప్రస్తావన తీసుకుని రావడం తమకు ఇష్టం లేకున్నా, ప్రజలకు వాస్తవాలు చెప్పక తప్పడంలేదన్నారు. అయిదేళ్ళ జగన్ పాలనలో సరిదిద్దలేనంతగా రాష్ట్రానికి అన్ని రంగాల్లో నష్టంజరిగిందన్నారు. దక్షిణాదిలో ఏ రాష్ట్రానికి లేని గొప్పవనరులు మా రాష్ట్రా నికి ఉన్నాయన్నారు. నదుల అనుసంధానం

>>2

## గృహా నిర్బంధంలో రైల్వే ఉన్నతాధికారి

### సిబిఐ సోదాల్లో భారీ ఎత్తున నగదు, బంగారం లభ్యం

### అరెస్టు కోసం రైల్వేజిఎం అనుమతి కోరిన సిబిఐ

**గుంతకల్లు, జులై 5:** దక్షిణమధ్యరైల్వే గుంతకల్లు డివిజన్ అత్యున్నత హోదాలో పనిచేస్తున్న ఉన్నతాధికారిని సిబిఐ అదుపులోకి తీసుకునేందుకు జనరల్‌మేనేజర్ అనుమతి మంజూరుచేసినట్లు అభిజ్ఞవర్గాల సమాచారం. గురువారం సిబిఐ అదుపులోకి తీసుకున్నా ఐదుగురు సిబ్బంది ఇచ్చిన సమాచారం మేరకు డివిజన్‌లో పనిచేస్తున్న అత్యున్నత ఉన్నతాధికారి నివాసం నుంచి వస్తున్న సమాచారం మేరకు రెండు కిలోల బంగారం భారీ ఎత్తున నగదు లభించిందని తెలుస్తోంది. ఇదిలా ఉంటే సిబిఐ అదుపులో ఉన్న నిందితులు ఇచ్చిన సమాచారంమేరకు సిబిఐ అధికారులు డివిజన్‌లో పనిచేస్తున్న అత్యున్నత ధికారిని అదుపులోకి తీసుకుని విచారించేందుకు జనరల్‌మేనేజర్ అనుమతి కోరగా ఆయన మంజూరు చేసినట్లు సమాచారం. గతంలో గుంతకల్లు డివిజన్‌లో పనిచేసి సికింద్రాబాద్‌కు ఇటీవల బదలీ అయిన ఒక ఇంజనీరింగ్ కేడర్ ఉన్నతాధికారిని కూడా విచారణనిమిత్తంప్రత్యేక వాహనంలో గుంతకల్లుకు రప్పిస్తున్నారు. ప్రస్తుతం గుంతకల్లు రైల్వే ఉన్నతాధికారి గృహనిర్బంధంలోఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికీ ఆయన ఇల్లు కార్యాలయం అన్నింటా సిబిఐ సోదాలుచేస్తోంది. కిలోల కొద్దీ బంగారం, భారీ ఎత్తున నగదు ఇప్పటికే స్వాధీనంచేసకున్న అధికారులు ఆయన్నుఅదుపులోకి తీసుకుని మరింతగా విచారించాలని జనరల్‌మేనేజర్ అనుమతి పొందినట్లు తెలుస్తోంది.

### కృష్ణా ఆయకట్టుకు

# ఆగస్టు దాకా నీరు అసాధ్యం

### రాష్ట్ర జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు



**విజయవాడ, జూలై5, ప్రభాత వార్తప్రతి నిధి:** కృష్ణా డెల్టాఆయకట్టుకు ఆగస్టు వరకు సాగునీరు అందివ్వడం సాధ్యం కాదని ఏపీ జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేసారు. శుక్రవారం సచివాలయంలో ఇరిగేషన్ అధికారులతో సమీక్షను నిర్వహించారు. అనంతరం ఆయన పబ్లిసిటిసెల్‌లో మీడియాతో మాట్లాడుతూ .రైతులకు సాగునీరు అందించే విషయంలో నిర్దిష్ట ప్రణాళికతో ముందుకు వెళ్ళనున్నట్లు తెలిపారు. పులిచింతల ప్రాజెక్టులో గతంలో 40 టీఎంసీలు నిల్వ ఉంచుకుని వాడుకునే వాళ్ళమన్నారు. పులిచింతల రిజర్వాయరులో అర టీఎంసీ కుడా నీరు లేదన్నారు. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు కొంచెం మంచినీరు. సాగునీరు ఇవ్వగలుగుతున్నా మన్నారు. ఐదేళ్ళగా నిర్వహణ సరిగ్గా లేనందున పట్టిసీమ మోటార్లు పనిచేయడం లేదన్నారు. ఎంతో దూరదృష్టితో సీఎం చంద్రబాబు ఈ ప్రాజెక్టును నిర్మించారన్నారు. అయితే కేవలం కక్ష సాధింపు వైఖరిలో జగన్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును మూలనపెట్టే ప్రయత్నం చేసిందన్నారు. చివరికి వర్షాభావ పరిస్థితుల్లో ఈ పట్టిసీమ ఎత్తిపోతలే దిక్కు అయిందన్నారు. జగన్ పరిపాలన వల్ల జలవనరుల శాఖ బాగా నష్టపోయిందన్నారు. అసమర్ధపాలన వల్ల సాగునీటి ప్రాజెక్టులు 20 ఏళ్ళు వెనక్కి వెళ్ళాయని ఆరోపించారు. పెండింగ్ ప్రాజెక్ట పనులు ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామన్నారు. పోలవరం ప్రాజెక్ట్ మన జీవనాడి అన్నారు. కేంద్ర సహకారంతో ఈ ప్రాజెక్టును నిర్మించే దిశలో సీఎం చంద్రబాబు ప్రయత్నిస్తున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయంలో పోలవరం 72శాతం పూర్తయితే, వైకాంగ్రెస్ ప్రభుత్వ హయంలో కేవలం 3.84శాతం పనులే జరిగాయి. పోలవరానికి కేంద్రం ఇచ్చిన నిధుల్లో రూ.3,385 కోట్లు మళ్ళించారు. తెలుగుదేశం హయంలో పోలవరం పనులకు ప్రశంసలు దక్కాయి. గిన్నిస్ బుక్ రికార్డు పనుల సందర్భంలో లభించింది. ఏజెన్సీ మార్చకపోతే 2020 నాటికే ప్రాజెక్టు పూర్తయింది. జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో విద్యుత్తు ఉత్పత్తి కోల్పోయాం, దీని ద్వారా రూ.3వేల కోట్లు నష్టపోయామన్నారు. పోలవరం ఆలస్యంతో రైతులకు రూ.45వేల కోట్లు నష్టం జరిగిందని వివరించారు. అంతరాతీయ ,దేశీయ నిపుణుల సాయంతో సమస్యని అధిగమిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ తోడ్పాటుతో సవాళ్ళు అధిగమిస్తామన్నారు. ప్రాజెక్టు కట్టడం కంటే మరమ్మత్తు ఇంకా కష్టమైన పని, పోలవరం కోసం మేం పడిన శ్రమను జగన్ వృధా చేసారు., అర్హత లేనివారికి అధికారం వస్తే అరాచకాలే జరుగుతాయన్నారు., కాఫర్ డ్యామ్ ఎక్కడ ఉందో తెలియని వారు మాపై విమర్శలు చేసారన్నారు. పోలవరంపై సీఎం చంద్రబాబు శ్వేత పత్రం విడుదల చేసారన్నారు. విదేశీ నిపుణులు పరిశీలించామన్నారు. వారు డయాఫ్రం వాల్ తిరిగి కట్టాలంటున్నారన్నారు. ప్రాజెక్టు ఎంత కాలంలో బాగు చేయగలమో నిపుణులే తేల్చాలన్నారు. జగన్ అరాచకంతో నిపుణులు కూడా భయపడే పరిస్థితి వచ్చింది. పోలవరంలో తప్పులు చేసిన అధికారులన్ని మారుస్తున్నామన్నారు. ఇరిగేషన్ ప్రత్యేక కార్యదర్శి సాయిప్రసాద్, సలహాదారులు వెంకటేశ్వరరావు, ఈఎన్‌సి, ఎస్ఈలు ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.



## డిప్యూటీ సిఎం పవన్ వారాహి దీక్షపూర్తి

**అమరావతి, జూలై 5,ప్రభాతవార్త ప్రతినిధి:** సమాజ క్షేమాన్ని, దేశ సౌభాగ్యాన్ని కాంకిస్తూ రాష్ట్ర డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ చేపట్టిన వారాహి ఏకాదశ దిన దీక్ష వారాహి అమ్మవారి ఆరాధాన, కలశోద్వాసన క్రతువుతో పరిసమాప్తమైంది. ప్రదోషకాలానా వేదపండితుల మంత్రోచ్చారణల మధ్యదీక్షాబద్దులైన వవన్ వారాహి మాతకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏక హారతి, ద్వి హారతి, త్రి హారతి, చతుర్ధ, పంచ, నక్షత్ర హారతులను అమ్మవారికి సమర్పించారు. చివరగా, కుంభ హారతితో వారాహి ఏకాదశ దిన ఆరాధన సంపూర్ణంఅయ్యింది. వేదపండితులుబ్రహ్మశ్రీ కోసిగంటి సుధీర్‌శర్మ, హరనాథ్ శర్మ, వేణుగోపాల శర్మ పూజా క్రతవు పూర్తిచేసి ఆశీర్వచనాలు అందజేశారు.

**చాతుర్మాస దీక్ష:**

డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ చాతుర్మాస దీక్ష చేయనున్నారు. గృహస్తాచారరీతిలో ఈ దీక్షను తలపెడుతున్నారు. అధికారిక కార్యకలాపాలు కొనసాగిస్తూనే శుభతిథుల్లో మాత్రం దీక్షవస్త్రాలను ధరిస్తారు. దీక్షా కాలంలో సాత్వికాహారం మాత్రమే ఆయన స్వీకరించనున్నారు.

## జగన్‌తో ముద్రగడ, మహేష్ రెడ్డి భేటీ

**విజయవాడ,జూలై5,ప్రభాతవార్తప్రతినిధి:** కాపులను వెనుకబడిన తరగతుల జాబితాలో చేర్చాలంటూ ఉద్యమాలు నిర్వహించిన ఆ సామాజిక వర్గ నేత మాజీ సీఎం జగన్‌ను కలుసుకున్నారు. ఆయనతో పాటు మాజీ ఎంఎల్‌ఏ కాసు మహేష్‌రెడ్డి జగన్‌ను కలుసుకున్నారు. ఇటీవల బెంగుళూరు నుంచి తాడేపల్లిలోని తమ కార్యాలయానికి చేరుకున్న జగన్‌ను అందుబాటులో ఉన్న నేతలతో సమావేశమవుతున్నారు. ఆయా జిల్లాల నేతలకు ఒడిన నేతలకు ఆయన కౌన్సిలింగ్ చేస్తున్నారు. పార్టీ నుంచి బయటకు వెళ్తున్నారని కొందరు నేతలు ఆయన దృష్టికి తీసుకుని వస్తున్నారు. వెళ్ళేవారిని ఆపాలన్న ఆగరు, కాబట్టి ఆ దిశలో ఆలోచించవద్దని జగన్ చెబుతున్నారు. ఈ నేపథ్యంలో పిఠాపురంలో పవన్ కల్యాణ్ గెలిస్తే తన పేరు చివర రెడ్డి చేర్చుకుంటానన్న కాపు నేత ముద్రగడ పద్మనాభం అన్నట్లుగానే గెజిట్ పరంగా తన పేరును కాపుల నుంచి తీవ్ర వ్యతిరేక వ్యక్తమవుతున్న పద్మనాభరెడ్డిని మార్చుకున్నారు. తనకు ఎవ్వరులేని ఆయన వ్యాఖ్యానించినట్లు కథనాలు

>>2



శుక్రవారం రాజధాని అమరావతిలో ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ నివాస గృహాలను పరిశీలిస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

### ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్లు

# 9నెలల్లో పూర్తి

### స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**సచివాలయం,జూలై 5,ప్రభాతవార్త:** ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్ల భవనాలను 9నెలల్లో పూర్తి చేయాలని రాష్ట్ర శాసన సభాపతి చింతకాయల అయ్యన పాత్రుడు సిఆర్డీఏ అధికారులను కోరారు. శుక్రవారం అసెంబ్లీ కమిటీ హాల్లో సిఆర్డీఏ, అసెంబ్లీ అధికారులతో అసెంబ్లీ భవనం, ఆ ప్రాంగణంలోని మీడియా పాయింట్‌తో కూడిన అనెక్సా భవనం నిర్వహణ, రాయపూడిలో నిర్మాణంలో ఉన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్ల భవన సముదాయాలపై ఆయన సమ న్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే,

>>2

6-7pg2exHMNWJQE.qxd:6-7pg2exHMNWJQE.qxd 1/1/02 7:15 AM Page 1






శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, జెపి నడ్డాతో భేటీ అయిన సిఎం చంద్రబాబు

# ఆర్థికసాయం అందించండి

>> ప్రజావసరాలు తీర్చడానికి ప్రస్తుతం ఆర్థిక వనరులు లేని పరిస్థితి తలెత్తిం దన్నారు.కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా చేయూతను ఇవ్వకపోతే ఈ సవాళ్ళు నుంచి బయటపడటం కష్టమని ఆర్థిక మంత్రికి సీఎం చంద్రబాబు తెలిపారు.గాడి తప్పిన ఏపీ ఆర్థిక పరిస్థితి బాగుపడాలంటే కేంద్ర సహకారం తప్పని సరి అన్నారు.ఈ నెల్లో ప్రవేశపెట్టే కేంద్ర ఆర్థిక ప్రణాళికలో ఏపీకి నిధులు భారీగా కేటాయించాలని కోరారు.సీఎం చంద్రబాబుపై విజ్ఞప్తిపై కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ సానుకూలరీతిలో స్పందించారు. వీలైనంత వరకు కేంద్రం నుంచి రాష్ట్రానికి ఆర్థిక భరోసా అందిస్తామని ఆమె వాగ్దానం చేసారు. నిర్మలా సీతారామన్‌ను ఏపీ సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వం తరపున సముచితరీతిన సత్కరించి,వెంకటేశ్వరస్వామి ప్రతిమను అందించారు.సీతారామన్‌తో చంద్రబాబు నిర్వహించిన బేటీలో ఏపీకి చెందిన కేంద్రమంత్రులు కింజరపు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్,మంత్రి బిసి జనార్దన్‌రెడ్డి,పలువురు ఎన్డీఏ ఎంపీలు పాల్గొన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిన్న ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్‌షా,వాణిజ్య శాఖా మంత్రి పీయూష్ గోయల్, రహదారులు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, వ్యవసాయ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, పట్టణాభివృద్ధి, గృహనిర్మాణం, ఇంధనశాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, పెట్రోలియం శాఖా మంత్రి హార్దీప్‌సింగ్‌పురి,16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగడియాలతో వరుసగా సమావేశమయ్యారు.రాష్ట్రాన్ని ఆర్థిక సహకారంతో పాటు పలు రంగాల్లో కేంద్ర సహకారాన్ని అభ్యర్థించారు. రాష్ట్రానికి స్వల్ప కాలానికి రాష్ట్రానికి ఆర్థికంగా చేయూత నివ్వడం. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పునః ప్రారంభానికి సత్వర చర్యలు తీసుకోవడం,అమరావతి రాజధాని ప్రాంతంలో ముఖ్యమైన మౌలిక వసతులు, ప్రభుత్వ భవనాల సముదాయం పూర్తి సమగ్ర ఆర్థిక సాయం అందించడం, పారిశ్రామిక అభివృద్ధికి ప్రోత్సాహకాలు ఇవ్వడం. రాష్ట్రాలకు మూలధన వ్యయం అందించే ప్రత్యేక పథకం కింద ఆంధ్ర ప్రదేశ్‌కు అదనపు కేటాయింపులు జరపడం, రహదారులు,వంతెనలు, మంచినీరు.సాగునీరు ప్రాజెక్టులు పూర్తయ్యేలా చూడటం,బుందేల్‌ఖండ్ ప్యాకేజీ తరహాలో రాష్ట్రానికి వెనుకబడిన ప్రాంతాలీకు మద్దతు పలకడం. దుగ్గరాజపట్టణం పోర్టు పూర్తి చేసేలా రాష్ట్రానికి చేయూతను అందించడం వంటి అంశాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ,ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లకు అందించిన విజ్ఞాపన పత్రాల్లో కీలకంగా అభ్యర్థించారు.

## ఎపి పునర్నిర్మాణమే కీలక లక్ష్యం

>> తో అద్భుతాలు సాధించవచ్చునన్నారు. గోదావరి నుంచే మొత్తం దక్షిణాది రాష్ట్రాలకు నీరు ఇవ్వొచ్చునన్నారు. కేంద్రం నుంచి ఎటువంటి పదవులు ఆశించలేదన్నారు. వాజ్‌పాయ్ ప్రభుత్వంలోను పదవులు ఆశించలేదన్నారు. ఏడు మంత్రి పదవులు తీసుకోవాలని అప్పట్లో వాజ్‌పాయ్ కోరినా అంగీకరించలేదన్నారు. ఎన్డీయే ఉన్నందున అప్పుడు స్పీకరు పదవి తీసుకున్నామన్నారు.ఇప్పుడు కుడా ఎన్డీయే ఇచ్చిన రెండు మంత్రి పదవులతో సంతోషంగానే ఉన్నామన్నారు.జగన్ పాలనతో అమరావతిపై జనాకర్షణ తగ్గిందన్నారు. రాజధానికి పూర్వవైభవం తీసుకుని రావడమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. అక్కడ 135 ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు కానున్నాయన్నారు. రాజధానికి అసవరమైన మౌలిక వసతులన్ని కల్పిస్తున్నామన్నారు. అమరావతిలో ఐకానిక్ బిల్డింగ్‌సహా అన్ని పూర్తి చేస్తామన్నారు. తొలుత నిర్మాణంలో ఉన్నవాటికి ప్రాధాన్యతను ఇస్తామన్నారు. రాష్ట్రంలో కుల గణన స్థానంలో నైపుణ్య గణన చేస్తామన్నారు. నైపుణ్యగణనకు త్వరలోమార్గదర్శకాలు విడుదలచేస్తామ న్నారు. మానవ వనరులే పెట్టుబడిగా సంపద సృష్టిస్తామన్నారు. స్వల్ప,మధ్య, ధీర్ఘకాలిక లక్ష్యాలతో ఉపాధి కల్పిస్తామన్నారు.పీపీపీ నమూనా స్థానంలో పీ-4విధానం తెస్తామన్నారు.దావోస్ పెట్టుబడుల సదస్సుకు తప్ప కుండా హాజరవుతానన్నారు.మళ్ళీ జగన్ వస్తే ఎలాఅని పెట్టుబడుదారులు అడుగుతున్నారు. డెవిల్‌ను నియంత్రించాం.ఇకపై ఎవ్వరికి ఇబ్బంది ఉండదన్నారు. ప్రజలుకు ఇచ్చినవాగ్దానాల న్నింటిని అమలు చేస్తుందన్నారు. కేంద్ర సహకా రంతో రాష్ట్రాన్ని ప్రపంచస్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు.



శుక్రవారం లండన్‌లోని ప్యాలెస్‌లో కింగ్ చార్లెస్‌తో కరచాలనం చేస్తున్న లేబర్ పార్టీ అధినేత స్టార్మర్

# బ్రిటన్‌లో 'లేబర్'కు జై

>> స్థానాల్లో గెలిచారు. గతం కంటే 14 స్థానాల్లో అదనంగా ఇతరుల సంఖ్యపెరిగింది. లేబర్‌పార్టీ చీఫ్ కీర్‌స్టార్మర్ బ్రిటన్ రాజును కలిసి ఎన్నికల వివరాలను అందించనున్నారు. ఆ తర్వాతనే 10 డౌనింగ్ స్ట్రీట్‌నుంచి స్టార్మర్ దేశప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. అంతకుముందే ప్రస్తుత ప్రధాని రిషిసునక్ తన ఓటమిని అంగీకరిస్తూ ప్రధానిగా రాజీనామాచేసి లేబర్‌పార్టీ అధినేతను అభినందించారు. అలాగే తాను ఇకపై కన్సర్వేటివ్‌పార్టీ నాయకుడిగా కూడా వైదొలుగుతానని, అయితే తక్షణమే కాదని స్పష్టంచేసారు. మీ కోపం నేను తెలుసుకున్నానని ఆయన ప్రజలనుద్దేశించి ప్రత్యేక వ్యాఖ్యలుచేసారు.

14 ఏళ్లపాటు సాగిన కన్సర్వేటివ్‌ప్రభుత్వంపై ప్రజలకు ఆసక్తి తగ్గిపోయినట్లు ఈ ఎన్నికలు రుజువుచేసాయి. సార్వత్రిక ఎన్నికల్లో లేబర్ పార్టీ వెల్లువలాంటి విజయం సాధించింది. మాజీ ప్రధాని లిజ్‌ట్రస్ లాంటి కీలక నాయకులు కూడా ఓటమి చవిచూసారు. లిబరల్ డెమొక్రాట్లకు కొంతమేలు జరిగితే మరోచిన్న పార్టీ ఎస్ఎన్‌పి కొన్ని డజన్ల స్థానాలు నష్టపోయింది. ఎన్నికల్లో ఫలితాలు వెలువడినవెంటనే కీర్‌స్టార్మర్ తన సతీమణితో కలిసి బ్రిటన్‌రాజు కింగ్‌ఛార్లెస్‌ను కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు చర్చలు జరిపారు. బకింగ్‌హామ్ ప్యాలెస్‌నుంచి ప్రకటన రాగానే కీర్‌స్టార్మర్‌ప్రధానిగా బాధ్యతలు స్వీకరిస్తారు. ఈసందర్భంగా స్టార్మర్ మాట్లాడుతూ వెల్లువలాంటి విజయం గత చరిత్రలో ఎన్నడూలేనివిధంగా లేబర్‌పార్టీని వరించిందని, ఈ విజయంతోపాటు తనపై అతిపెద్ద బాధ్యతలను కూడా ఉంచిందని స్టార్మర్ తమ పార్టీ మద్దతు దారులనుద్దేశించి ప్రసంగిస్తూ చెప్పారు. కాగా బ్రిటన్ యూరోపియన్ యూనియన్‌నుంచి నిష్క్రమించిన తర్వాత ఏర్పడిన పరిణామాలు బ్రిటన్ ఆర్థికవృద్ధిని కట్టడిచేసాయనే చెప్పాలి.కన్సర్వేటివ్స్ పాలనలోనే బ్రిటన్ యూరోపియన్ యూనియన్‌నుంచి విడిపోవాలని ధృఢసంకల్పంతో వచ్చింది, డేవిడ్‌కామెరాన్ రిఫరెండమ్ నిర్వహించడంతో బ్రెగ్జిట్‌కే ఎక్కువ శాతం ఆమోదం తెలిపారు. కామెరాన్ తర్వాత సీనియర్ కన్సర్వేటివ్‌లు థెరాస్సమే పాలనలోకి వచ్చినా ఆమె కూడా స్వల్పకాలంలోనే వైదొలగాల్సి వచ్చింది. ఆతర్వాత బోరిస్ జాన్సన్ ప్రధానిగా పాలనపగ్గాలు చేపట్టి బ్రెగ్జిట్ అమలుచేస్తామని హామీలిచ్చారు. మొత్తంగా చూస్తే ఇపుడు లేబర్‌పార్టీ శకం ప్రారంభం అయింది.

ప్రజలు స్పష్టమైన తీర్పు ఇవ్వడంతోబ్రిటన్‌లో ఇక మరోపార్టీ తన పాలనపగ్గాలుచేపట్టేందుకు మార్గం ఏర్పడింది.

## ఎవరీ కీర్ స్టార్మర్ ?

యునైటెడ్ కింగ్‌డమ్(యుకె) ప్రధాన ప్రతిపక్షంగా కొనసాగిన లేబర్ పార్టీకి అధ్యక్షుడుగా కీర్ స్టామర్మర్ కొనసాగుతున్నారు. అంతకుముందు ఆయన మానవహక్కుల న్యాయవాదిగాను, పబ్లిక్‌ప్రాసిక్యూటర్‌గా కూడా పనిచేసారు. 50 ఏళ్లబ్రిటన్ చరిత్రలో 61 ఏళ్ల వృద్ధప్రధాని ఇపుడు పాలనపగ్గాలుచేపడుతున్నారు. పార్లమెంటుకు కూడా కీర్‌స్టార్మర్ కేవలం తొమ్మిదేళ్లక్రితమే ఎన్నికయ్యారు. సతీమణితోపాటు ఇద్దరు సంతానంతో ఉన్న కీర్‌స్టార్మర్ ఇతర రాజకీయనాయకులకు భిన్నంగా తనకంటూ ప్రత్యేక సిద్ధాంతాలతో పనిచేసారు.

లండన్‌కు సమీపంలోని చిన్న పట్టణంలో ఆర్థికసమస్యలతో సతమతం అవుతున్న నలుగురు సోదరుల కుటుంబంలో ఒకరిగా పెరిగాడు. 1963లో జన్మించిన స్టార్మర్ ఒక టూల్ మేకర్; నర్సు దంపతులకు జన్మించాడు. లేబర్‌పార్టీ మొట్టమొ దటినేత కీర్ హార్డీ పేరుతో ఆయనకు ఆపేరు కీర్‌స్టార్మర్‌గా నామకరణం చేసారు.

స్టార్మర్ సతీమణి నేషనల్ హెల్త్ సర్వీస్‌లో ఆక్యుపేషనల్ హెల్త్‌విభాగంలో పనిచేసారు. ఇంగ్లండ్‌వేల్స్‌కు డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్‌ప్రాసిక్యూషన్స్‌గా నియమి తులయ్యారు. లేబర్ ప్రధానమంత్రి గార్డన్ బ్రౌన్ హయాంలోనే ఆయన ప్రధాని అయ్యారు.

విపరీత ఖర్చులు చేసిన కుంభకోణంలో ఎంపిలపైనా స్టార్మర్‌ప్రాసిక్యూషన్ నిర్వహించారు. ఫోన్‌హ్యాకింగ్; ఇంగ్లండ్‌లో దాడులకు పాల్పడుతున్న యువతపైనా ప్రాసిక్యూషన్ నిర్వహించడం ద్వారా వెలుగులోకి వచ్చారు.

## విజయవాడ, కర్నూలు మధ్య త్వరలో విమానాలు

>> వాడలోని పారిశ్రామికవేత్తకు రాకపోకలు సాగించేందుకు అనువుగా ఉంటుందని, తద్వారా ఓర్వకల్లు పరిసర ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తారని భరత్ తెలిపారు. భరత్ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన మంత్రి విజయవాడ-కర్నూలు మధ్య విమానసర్వీసులు త్వరలోనే ప్రారంభిస్తామని, సంవత్సర కాలంలో కర్నూలో నైట్ ల్యాండింగ్ ఏర్పాట్లు చేయిస్తామని కేంద్రమంత్రి హామీ ఇవ్వటంతోపాటు ఈమేరకు పనులు ప్రారంభించాలని మంత్రి ఆధికారులను ఆదేశించినట్లు భరత్ తెలిపారు. కర్నూలుకు పరిశ్రమలు తీసుకువచ్చేందుకు కృషిచేస్తున్నట్లు మంత్రి భరత్ ఈసందర్భంగా తెలిపారు. **ముంబాయికి మరో విమానసర్వీసు :** రాష్ట్రరాజ ధాని అమరావతి నుండి దేశ ఆర్థికరాజధాని ముంబాయికి మరో విమానసర్వీసు అందుబాటు లోకి రానుంది. ఈమేరకు అగష్టు 16వతేదీ నుండి ఈరెండు పట్టణాల మధ్య నేరుగా విమానసర్వీసులు నడిపేందుకు ఇండిగో సంస్థ ముందుకు వచ్చింది. 180సీట్లుండే విమానం సాయంత్రం 6.30గంటలకు ముంబాయిలో బయలుదేరి రాత్రి 8.20గంటలకు గన్నవరం చేరుకుంటుంది. తిరిగి రాత్రి 9 గంటలకు ఇక్కడి నుండి బయలుదేరి రాత్రి11 గంటలకు ముం బాయి చేరుకుంటుందని ఇండిగో ప్రకటించింది.కాగా ఇప్పటికే ఎయిరిండియా సంస్థ ముంబాయి-విజయవాడ మధ్య ప్రతి రోజూ విమానసర్వీసు నడుపుతుంది.

## జగన్‌తో ముద్రగడ, మహేష్‌రెడ్డి భేటీ

>> ప్రచారంలోకి వచ్చాయి.ఈ క్రమంలో ఆయన జగన్ పిలుపు మేరకు కలుసు కున్నారు.వారి మధ్య సంభాషణ ఎమీ జరి గిందనే అధికారికంగా రాలేదు.మహేష్‌రెడ్డి ప్రభుత్వ అక్రమ కేసులకు పాల్పడుతుందని జగన్‌కు ఫిర్యాదు చేసారు.ఇక వీటికి స్వస్తి చెబుదాం, తీవ్రంగానే ప్రతిఘటిద్దామని జగన్ ఆయనతో వ్యాఖ్యానించినట్లు సమాచారం.

## కేంద్రమంత్రులు రాజ్‌నాథ్‌సింగ్,జెపి నడ్డాతో చంద్రబాబు భేటీ

**విజయవాడ,జూలై5,ప్రభాతవార్తప్రతినిధి:**కేంద్ర సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నిర్దిష్ట వ్యవధిలో అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఆయన శుక్రవారం ఢిల్లీలో కేంద్రమంత్రులు రాజ్‌నాథ్‌పింగ్,జెపీ నడ్డాలతో వేర్వేరుగా వారి కార్యాలయాల్లో బేటీ అయ్యారు.ఈ సందర్భంగా ఆయన వారితో రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు.తమకు అన్ని విధాలుగా కేంద్రం నుంచి సహకారం అవసరమన్నారు. ఇందుకు కేంద్రమంత్రులు సహకరించాలన్నారు.వైద్య ఆరోగ్య రంగాల్లో ప్రభుత్వానికి సహకారం అందించాలన్నారు.రాష్ట్రంలో నూతన వైద్యకళాశాలల ఏర్పాటుతో పాటు ఆధునీక వైద్యసదుపాయాలను అందించాలన్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి తగిన చేయూతను రాష్ట్రానికి అందించే విధంగా సహకరించాలని కోరారు. కేంద్రమంత్రి రామ్‌దాస్ అఠావలెతోను చంద్రబాబు బేటీ అయ్యారు.ఫిక్కీ చైర్మన్, ప్రతినిధులను సీఎం చంద్రబాబు కలువనున్నారు. భారత్‌లో జపాన్ రాయబారితో చర్చలను ఆయన జరిపారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 05/07/2024
M.R.P. ₹.10/-

DrawDate on:05/07/24

NAGARAJA SERIES Dr No:1
1st Prize Rs.5000/- NA 097924
2nd Prize Rs.1000000/- 117825
3rd Prize Rs.7000/- 10401
4th Prize Rs.3500/-
06251 12698 17870 31826 53971
62861 66061 68317 75123 77423
5th Prize Rs.200/-
0024 0173 0566 1434 1838
2943 5688 5790 5856 8908
6th Prize Rs.100/-
0925 3030 4552 4955 5009
5064 5204 5825 7943 9413
7th Prize Rs.50/-
039 148 205 397 463
501 677 782 899 992
8st Prize Rs.100000/- 097924
9st Prize Rs. 50000/- 97924
10st Prize Rs. 30000/- 7924
11st Prize Rs. 1000/- 924
12st Prize Rs. 100/- 24
13st Prize Rs. 10/- 4

SINGAM SERIES Dr No:1
1st Prize Rs.5000/- SC 883597
2nd Prize Rs.1000000/- 528659
3rd Prize Rs.7000/- 80603
4th Prize Rs.3500/-
03866 06686 17556 21125 44585
48920 62774 74239 77468 81992
5th Prize Rs.200/-
0049 0416 0668 1342 5202
5224 5686 6187 6889 7079
6th Prize Rs.100/-
2104 2402 3234 3329 4275
4992 5664 6330 7481 8647
7th Prize Rs.50/-
002 100 299 341 419
590 616 750 829 926
8st Prize Rs.100000/- 883597
9st Prize Rs. 50000/- 83597
10st Prize Rs. 30000/- 3597
11st Prize Rs. 1000/- 597
12st Prize Rs. 100/- 97
13st Prize Rs. 10/- 7

DrawDate on:05/07/24

KUIL SERIES Dr No:1
1st Prize Rs.5000/- KJ 518444
2nd Prize Rs.1000000/- 354454
3rd Prize Rs.7000/- 43632
4th Prize Rs.3500/-
16913 25191 30655 38757 41474
45756 87497 87538 91587 92763
5th Prize Rs.200/-
0916 1057 1317 1656 3271
3328 7144 8042 8931 9306
6th Prize Rs.100/-
0092 0586 1370 1922 4513
5732 6057 6699 7124 8550
7th Prize Rs.50/-
064 126 270 365 428
598 660 783 863 961
8st Prize Rs.100000/- 518444
9st Prize Rs. 50000/- 18444
10st Prize Rs. 30000/- 8444
11st Prize Rs. 1000/- 444
12st Prize Rs. 100/- 44
13st Prize Rs. 10/- 4

ROSA SERIES Dr No:1
1st Prize Rs.5000/- TC 681486
2nd Prize Rs.1000000/- 433555
3rd Prize Rs.7000/- 57893
4th Prize Rs.3500/-
06068 09891 13984 17783 27829
34012 34707 49820 53094 76226
5th Prize Rs.200/-
0164 0436 2628 3153 4736
5314 6394 6543 6545 9846
6th Prize Rs.100/-
0036 2141 2376 3946 4119
7377 8095 8169 9399 9707
7th Prize Rs.50/-
040 102 238 383 465
514 621 732 811 967
8st Prize Rs.100000/- 681486
9st Prize Rs. 50000/- 81486
10st Prize Rs. 30000/- 1486
11st Prize Rs. 1000/- 486
12st Prize Rs. 100/- 86
13st Prize Rs. 10/- 6

DrawDate on:05/07/24

DEAR SERIES Dr No:1
1st Prize Rs.5000/- DK 321150
2nd Prize Rs.1000000/- 936499
3rd Prize Rs.7000/- 52914
4th Prize Rs.3500/-
03523 04854 20208 27988 32563
48892 50221 71893 79152 83922
5th Prize Rs.200/-
1695 2945 3797 4183 5305
5488 6353 7877 8097 8599
6th Prize Rs.100/-
0428 0776 1416 1736 1920
5735 7266 7491 8671 8916
7th Prize Rs.50/-
052 118 224 371 457
549 696 731 898 934
8st Prize Rs.100000/- 321150
9st Prize Rs. 50000/- 21150
10st Prize Rs. 30000/- 1150
11st Prize Rs. 1000/- 150
12st Prize Rs. 100/- 50
13st Prize Rs. 10/- 0

ABBLE SERIES Dr No:1
1st Prize Rs.5000/- DE 361992
2nd Prize Rs.1000000/- 347732
3rd Prize Rs.7000/- 70916
4th Prize Rs.3500/-
08983 13736 26760 28891 43470
59402 63629 83113 96063 96925
5th Prize Rs.200/-
0147 0680 1139 3402 3805
4053 5154 6139 9053 9865
6th Prize Rs.100/-
0660 1160 1571 1623 3756
4581 4603 7246 8402 8883
7th Prize Rs.50/-
079 123 286 311 463
587 645 798 895 904
8st Prize Rs.100000/- 361992
9st Prize Rs. 50000/- 61992
10st Prize Rs. 30000/- 1992
11st Prize Rs. 1000/- 992
12st Prize Rs. 100/- 92
13st Prize Rs. 10/- 2

THE GOVERNMENT OF BODOLAND
Results of 05/07/2024
M.R.P. ₹.2/-
DrawDate on:05/07/24

THANGAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 921758
2nd Prize Rs.7000/- 55165
3rd Prize Rs.3500/-
07882 11049 11409 26499 32169
37589 41368 42640 81238 96232
4th Prize Rs.200/-
0656 3488 3530 4195 5188
5615 6002 8272 8796 9684
5th Prize Rs.100/-
0120 1184 2756 2759 3675
6040 6792 7164 8460 8973
6th Prize Rs.50/-
058 111 295 342 492
517 650 763 861 995

NALLANERAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 252864
2nd Prize Rs.7000/- 27153
3rd Prize Rs.3500/-
15459 22016 27545 45105 46831
66148 70847 72954 82174 82423
4th Prize Rs.200/-
2856 3029 3708 5220 5757
6084 6450 6568 6807 8622
5th Prize Rs.100/-
0020 0792 1242 1857 1952
2121 3531 5712 7499 8333
6th Prize Rs.50/-
086 184 218 394 454
509 609 702 840 995

DrawDate on:05/07/24

KUMARAN SERIES Dr No:1
1st Prize Rs.100000/- 178417
2nd Prize Rs.7000/- 59151
3rd Prize Rs.3500/-
04378 11748 15647 45252 65122
70541 73755 74810 89981 90969
4th Prize Rs.200/-
1841 1891 1935 2633 4264
4444 4766 7677 8472 8510
5th Prize Rs.100/-
0996 1383 2819 3650 3694
4820 5065 6292 6542 7422
6th Prize Rs.50/-
053 114 284 318 407
515 697 741 811 942

VISHNU SERIES Dr No:1
1st Prize Rs.100000/- 236315
2nd Prize Rs.7000/- 46542
3rd Prize Rs.3500/-
04712 08247 14771 16915 37496
41100 43270 60081 62231 65585
4th Prize Rs.200/-
1033 1692 3558 4285 5366
5920 6288 9026 9212 9514
5th Prize Rs.100/-
0142 0957 1013 1196 2680
3564 4641 8104 9345 9638
6th Prize Rs.50/-
007 154 250 397 444
548 643 748 865 953

DrawDate on:05/07/24

SWARNALAXMI SERIES Dr No:1
1st Prize Rs.100000/- 126908
2nd Prize Rs.7000/- 61210
3rd Prize Rs.3500/-
15278 26107 37325 37573 48381
59573 61594 72599 83226 94968
4th Prize Rs.200/-
1311 1486 1507 1902 2057
4555 5372 6333 6386 7538
5th Prize Rs.100/-
2696 4518 4549 4777 5940
7220 9037 9246 9922 9976
6th Prize Rs.50/-
013 171 259 379 418
548 660 703 820 928

LION SERIES Dr No:1
1st Prize Rs.100000/- 836813
2nd Prize Rs.7000/- 82163
3rd Prize Rs.3500/-
14498 25658 36273 47820 58544
58983 69798 71275 82809 93413
4th Prize Rs.200/-
0560 1141 1385 2546 3674
4305 5643 5838 8995 9352
5th Prize Rs.100/-
0123 1911 2470 3434 5154
5673 5747 5927 7124 9725
6th Prize Rs.50/-
054 102 233 325 422
597 677 751 814 925


## ఎమ్మెల్యే,ఎమ్మెల్సీల క్వార్టర్లు 9నెలల్లో పూర్తి

>>ఎమ్మెల్సీల క్వార్టర్ల భవనాలను ఎట్టిపరిస్థితుల్లో 9నెలల్లోగాపూర్తిచేసి ఇవ్వాలని సిఆర్డీఏ అధికారులను కోరారు.గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా అమరావతి రాజధాని ప్రాంతంలో ఎమ్మెల్యే,ఎమ్మెల్సీల నివాస భవన సముదాయాలతో పాటు ఇతర భవనాలు,పనులు ఎక్కడివి అక్కడే నిలిచి పోవడంతో వాటికి సంబంధించిన మెటీరియల్ అంతా తుప్పు పట్టిపోయే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. అంతేగాక వాటిని పూర్తిచేసేందుకు అయ్యే అంచనా వ్యయం కూడా పెరిగి పోయిందని స్పీకర్ అయన్నపాత్రుడు పేర్కొన్నారు.ముఖ్యంగా అసెంబ్లీకి సంబంధించిన ప్రత్యేక గ్రంధాలయాన్ని అక్కడ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఆదిశగా తగిన చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ సెక్రటరీ జనరల్ పిపికే రామాచార్యులను స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదేశించారు.అంతేగాక వివిధ అసెంబ్లీ కమీటీల చైర్మన్‌లకు కూడా ఈ భవనంలో రూమ్‌లను ఏర్పాటు చేయడంతో పాటు అసెంబ్లీకి వచ్చేవారికి సౌకర్యవంతగా ఉండే విధంగా చిన్న క్యాంటిన్‌ను కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని స్పీకర్ అయ్యన్న పాత్రుడు అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో సిఆర్డీఏ కమీషనర్ కాటమనేని భాస్కర్ మాట్లాడుతూ 2019నాటికి ఎమ్మెల్యే,ఎమ్మెల్సీల క్వార్టర్లకు సంబంధించి 77శాతం పనులుపూర్తయ్యాయని వివరించారు.మిగతా పనులుపూర్తిచేసి ఆ భవనాలను పూర్తి స్థాయిలో అందుబాటులోనికి తెచే ందుకు యుద్ధప్రాతిపదికన పనులు చేపడతామని అన్నారు.చాలా వరకు ఫినిషింగ్ పనులే పెండింగ్‌లో ఉన్నందుకు త్వరితగతిన పనులు నిర్వహిస్తామని తెలిపారు.9మాసాల్లో పనులు పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.అదేవిధంగా శాశ్వత అసెంబ్లీ భవనం అందుబాటులోనికి వచ్చేలోగా ప్రస్తుతం ఉన్న అసెంబ్లీ భవనం నిర్వహణను పూర్తిస్థాయిలో మెరుగు పర్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని వివరించారు.అలాగే అనెక్సా భవనంలో కూడా సౌకర్యాలను మెరుగుపరే ందుకు చర్యలు తీసుకుంటామని కమీషనర్ కె.భాస్కర్ చెప్పారు.అనంతరం స్పీకర్ అయ్యన్న పాత్రుడు అధికారులతో కలసి అనెక్సా భవనాన్ని పరిశీలించారు.ఈ సమావేశంలో అసెంబ్లీ సెక్రటరీ జనరల్ పిపికే రామాచార్యులు,ఎమ్మెల్యేలు టి.శ్రావణ్‌కుమార్, విష్ణుకుమార్‌రాజు, అసెంబ్లీ అధికారులు విజయరాజు, పివి సుబ్బారెడ్డి, వనితారాణి ,సిఆర్డీఏ సిఇ ఎన్ ఆర్కె ప్రసాద్, ఈఈ వినోద్, డిఈఈ త్రినాథ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఆస్పత్రుల ఏర్పాటుపై 'ఎం-42' ఆసక్తి: మంత్రి సత్యకుమార్

**విజయవాడ,జూలై5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పుష్కల వనరులు, అపార అవకాశాలు ఉన్నాయని..ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని అబుదాబికి చెందిన ఎం-42 సంస్థ ప్రతినిధులకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ఆహ్వానం పలికారు. మంగళగిరిలోని వైద్య ఆరోగ్య శాఖ ప్రధాన కార్యాలయంలో ఆ సంస్థ హెడ్ ఆఫ్ గ్లోబల్ పార్టనర్‌షిప్ లారెన్స్ నేతృత్వంలోని బృందంతో మంత్రి సమావేశమయ్యారు. రాష్ట్రం లో బల్క్ డ్రగ్ పార్క్ మొదటి స్థానంలో ఉం దని, సుమారు 170 ఎకరాల్లో విస్తరించి ఉన్న మెడ్‌టెక్ జోన్, మూడు ఎకనామిక్ జోన్లలో పెట్టుబడులు పెట్టేందుకు అనువైన వాతావరణం ఉందని



వివరించారు.సింగిల్ విండో విధానం ద్వారా సహకారం అందిస్తామని,ప్రభుత్వ పరంగా రాయి తీలు ఉంటాయని వారికి తెలిపారు. ముబదల హెల్త్‌గ్రూపు ఎం-42 పేరుతో 20 దేశాల్లో కార్యకలాపాలు సాగిస్తోంది. ఈ సందర్భంగా మంత్రి విలేకరు లతో మాట్లాడారు. అమరావతి ప్రాంతంలోని హెల్త్ సిటీలో గానీ, ఎంపిక చేసిన తొమ్మిది మున్సిపాలిటీల్లోని హెల్త్ హబ్‌ల్లో గానీ ఎం-42 పెట్టుబడులు పెట్టే అవకాశం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆస్పత్రుల ఏర్పాటుపై ఆ సంస్థ ప్రతినిధులు ఆసక్తి కనబరిచారని వెల్లడించారు.

## ఎర్రచందనం అక్రమ రవాణాను అణచివేయాలి: డిప్యూటీ సీఎం పవన్

**విజయవాడ.జూలై5,ప్రభాతవార్తప్రతినిధి:** ఎర్రచందనం అక్రమ రవాణాను నిర్దాక్షిణ్యంగా అణచివేయాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కొణిదెల స్పష్టం చేసారు. తగిన నిఘా పెడితే ఈ స్మగ్లింగ్ వ్యవహారంలో కీలక పాత్రదారులను గుర్తించడం సుళువవుతుందన్నారు.ఈ కేసుల్లో కింగ్ పిన్‌లుగా వ్యవహరించే వారిని పట్టుకోవడం పట్ల శ్రద్ధ చూపించాలన్నారు.శుక్రవారం ఏర్రచందనం అక్రమ రవాణా అంశంపై అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా ఇటీవల కడప జిల్లాలో జగనన్న కాలనీలో పట్టుబడిన రూ.1.06 కోట్ల విలువ చేసే ఎర్రచందనం డంప్ వివరాలను అధికారులు ఆయనకు తెలిపారు.ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ కలప స్మగ్లింగ్‌ను నియంత్రించాలన్నారు. మన రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాలకు తరలింపబడుతూ పట్టుబడిన ఎర్రచందనం వెనక్కు తెచ్చుకోవాలన్నారు.దీంతో పాటు నేపాల్‌లో ఉన్న ఎర్రచందనం దుంగలను వెనక్కు తేవాలన్నారు.అటవి సంపదను పరిరక్షించే దిశలో దృష్టి పెట్టాలన్నారు.అడవుల పరిరక్షణపై పూర్తి స్థాయి శ్రద్ధ పెట్టాలన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 06-07-2024, శనివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
శు.పాడ్యమి తె.4.26
పునర్వసు తె.4.47
వర్జ్యం సా.4.26-6.05
దు.ఉ.5.46-7.27
శుభసమయం : ఉ.7.30-8.20,
సా.6.30-7.15
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** కుటుంబ సభ్యులలో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. ఉద్యోగులకు పదోన్నతులు పొందుతారు.

**వృషభం :** బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. విందు, వినోదాలు. యత్నకార్యసిద్ధి.

**మిథునం:** సంఘంలో ఆదరణ పొందుతారు. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**కర్కాటకం :** ౠణాలు కొంత వరకు తీరుస్తారు. గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు.

**సింహం:** పరిచయాలు పెరుగుతాయి. ప్రముఖుల నుండి ఆహ్వానాలు అందుకొంటారు.

**కన్య :** నూతనోత్సాహంతో ముందుకు సాగుతారు. ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది.

**తుల :** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా సాగుతాయి.

**వృశ్చికం:** మిత్రుల నుండి ఒత్తిడులు పెరిగిన అధిగమిస్తారు. దూర ప్రయాణాలు లాభిస్తాయి.

**ధనుస్సు:** సన్నిహితుల నుండి శుభవార్తలు వింటారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**మకరం:** పనుల్లో ఆటంకాలు ఏర్పడిన అధిగమిస్తారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**కుంభం :** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఆర్థిక పరిస్థితి అభివృద్ధి సాధిస్తారు.

**మీనం :** వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైన మిత్రుల సాయం అందు తుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ప్రధానమంత్రి అవార్డుల ఎంపికపై కలెక్టర్ సమీక్ష



మాట్లాడుతున్న ఏలూరు కలెక్టర్

**ప్రభాతవార్త: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా:** ప్రధానమంత్రి అవార్డులు -2023 కోసం జిల్లాలోని వివిధ శాఖల అధికారులు కేంద్ర పరిశీలన బృందానికి అందించిన సమాచారాన్ని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి శుక్రవారం అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థానిక కలెక్టరేట్‌లో శుక్రవారం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో శ్రేష్ఠత కోసం ప్రధాన మంత్రి అవార్డులు-2023 ఎంపికలో భాగంగా జిల్లాలో గత నెలలో పర్యటించిన కేంద్రంబృందం పరిశీలించిన అంశాలు సంబంధిత శాఖల అధికారులు కేంద్ర బృందానికి సమర్పించిన నివేధికలపై అధికారులతో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రధానమంత్రి అవార్డులు-2023 కోసం కేంద్రబృందం క్షేత్రస్థాయిలో పర్యటించి కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పధకాల అమలు తీరును సంబంధిత వ్యక్తిగత లబ్ధిదారుల ద్వారా సమాచారం సేకరించిందన్నారు. కేంద్రబృందం జిల్లాలోని ప్రధానమంత్రి ఆవాస్ మోజన,హర్ గర్ జల్ యోజన,మిషన్ ఇంధ్రధనుష్, ప్రధానమంత్రి జన్‌ఆరోగ్యయోజన,పిఎం ముద్రయోజన,ప్రధానమంత్రి పోషణ యోజన తదితర పధకాలు అమలు చేస్తున్న సంబంధిత శాఖల అధికారులు కేంద్రబృందం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించిన అంశాలను,ఆయా పధకాల అమలుపై కేంద్ర బృందానికి తాము అందించిన సమగ్ర సమాచారాన్ని కలెక్టర్‌కు తెలియజేసారు. సమావేశంలో హౌసింగ్ పీడి కె.రవికుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎన్.వి.వి.నత్యనారాయణ, డిఎంహెచ్ డా.శర్మిష్ట,డీఇఒ అబ్రహాం,డీఎస్ఓఆర్ ఎస్.ఎస్.రాజు,ఐసిడిఎస్ పీడీ పద్మావతి,జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం ఆదిశేషు,ఎల్‌డిఎం నీలాద్రి తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సిఎం పవన్ ఓఎస్డీగా కడప ఆర్డీవో మధుసూదన్

**విజయవాడ,జూలై5, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు పర్సనల్ సెక్రెటరీ (ఓఎస్డీ)గా కడప ఆర్డీవో మధుసూదన్‌ను నియమించారు. కడపతో పాటు ధర్మవరం ఆర్డీవోగా కూడా పనిచేశారు మధుసూదన్ ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చిన ఆర్డీవో మధుసూదన్ తనను నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇక పవన్ కల్యాణ్ ఓఎస్డీగా బాధ్యతలు తీసుకున్నారు మధుసూదన్. కాగా, సార్వత్రిక ఎన్నికల్లో కూటమి విజయం సాధించిన తర్వాత డిప్యూటీ సీఎంతో పాటు కీలక శాఖలు తీసుకున్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ వరుసగా తన శాఖలపై సమీక్షా సమావేశాలు నిర్వహిస్తోన్న ఆయన గత ప్రభుత్వ హయాంలో జరిగిన పనులు, ఉన్న నిధులు..చేయాల్సిన పనులపై చర్చిస్తున్నారు.

# మచిలీపట్నంలో రూ.60వేల కోట్లతో బిపిసిఎల్ రిఫైనరీ ఏర్పాటు

**విజయవాడ,జూలై5,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లా మచిలీపట్నంలో భారత్ పెట్రోలియం రిఫైనరీ రూ.60 వేల కోట్లతో ఏర్పాటుకానుంది. ఢిల్లీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్ర బాబు కంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్ పురితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మచిలీపట్నంలో బీపీసీఎల్ రిఫైనరీ ఏర్పాటు చేయాలని సూత్రప్రాయంగా నిర్ణ యించారు. ఇది నాలుగేళ్లలో పూర్తవుతుంది. ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే రానుంది. రిఫైనరీ ఏర్పాటుకు సుమారు 2-3 వేల ఎకరాల భూమి అవసరమని కేంద్ర మంత్రి సూచించగా మచిలీపట్నంలో అందుబాటులో ఉందని, ఇంకా కావాలన్నా ఇస్తామని మచిలీపట్నం జనసేన ఎంపీ వల్లభనేని బాలశౌరి వివరించారు. దీనిపై కేంద్ర మంత్రి పురి, చంద్రబాబు సానుకూలంగా స్పందించారు.

మచిలీపట్నం అయితే అన్ని విధాలా అనుకూలంగా ఉంటుందని...రాజధాని దగ్గరగా ఉండటంతో పాటు పోర్టు కూడా అందు బాటులో ఉంటుందని చెప్పారు. మచిలీపట్నంలో బీపీసీఎల్ రిఫైనరీ ఏర్పాటు ద్వారా ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని..భారీ ఎత్తున ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉంటుందని బాలశౌరి వివరించారు.



# విద్యుత్ తీగలు తెగిపడి గేదెలు మృతి

**రాజవొమ్మంగి, జూలై 5, ప్రభాతవార్త** అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి మడేరు ఆనకట్ట ఒడ్డున వ్యవసాయ పంపు సెట్‌కు విధ్యుత్‌ను సరఫరా చేసే విద్యుత్ లైను వైరు తెగిపడటంతోనాలుగు పాడి గేదెలు మాడి మసైపోయాయి. వివరాల్లోకి వెళ్ళితే జెడ్డంగి చైతన్యనగర్‌కు చెందిన గిరిజన రైతు కాకూరి వెంకటేశ్వర్లుకు చెందిన మూడు పాడిగేదెలు,మరో వ్యక్తి ఎ.బాబ్జికి చెందిన ఒక పాడిగేదె గత నాలుగు రోజులుగా ఇంటికి రాకపోవడంతో అన్ని గ్రామాల్లో వెతకడం ప్రారంబించారు. శనివారం స్థానికులు సమాచారం మేరకు మడేరు వాడు ఒడ్డున గల ఓపొలంలో విద్యుత్‌షాక్‌కు గురై చనిపోయినట్లు గుర్తించారు. ప్రమద ప్రాంతాన్ని రాజవొమ్మంగి ఏఇ చిన్నబాబు, సిబ్బందితో కలిసి చూసారు. విద్యుత్‌షాక్ వల్లే గేదెలు చనిపోయినట్లు ప్రభాతవార్త ఫోన్‌లో వివరణ కోరగా వెల్లడించారు. విద్యుత్ షాక్ వల్లే నాలుగు పాడిగేదెలు చనిపోయినట్లు మరణ ధ్రువీకరణ చేయడం జరిగిందని రాజవొమ్మంగి పశువైద్యాధికారి డా.తరుణ్‌కుమార్‌ప్రభాతవార్తకు వివరణ ఇచ్చారు. పోస్ట్‌మార్టమ్ చేయడానికి కూడా అవకాశం లేదని డా.తరుణ్‌కుమార్ అన్నారు. పాడిగేదెలు చనిపోవడంతో జీవనాధారం పోయిందని రైతులు వెంకటేశ్వర్లు, బాబ్జి విలపిస్తున్నారు. ఒక్కో గేదె విలువ రూ 80 వేలు ఉంటుందని రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు.



చంద్రబాబునాయుడికి అమరావతి నిర్మాణానికి విరాళం అందిస్తున్న ఎంపీ అప్పలనాయుడు

# అమరావతి నిర్మాణానికి టిడిపి ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు విరాళం

**విజయవాడ,జూలై 5,ప్రభాతవార్తప్రతినిధి:** విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అమరావతి నిర్మాణానికి తన వంతు విరాళాన్ని సీఎం చంద్రబాబునాయుడికి అందజేశారు. ఎంపీగా అందుకున్న తొలి జీతం రూ.1.57 లక్షల చెక్కును ఏపీ సీఎం చంద్రబాబుకు అందించారు. ఢిల్లీలో తెలుగుదేశం ఎంపీల సమావేశాన్ని చంద్రబాబు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీలందరి సమక్షంలో ఈ చెక్కును అప్పల నాయుడు చంద్రబాబు అందజేసారు. అందజేశారు. దీంతో ఎంపీ అప్పల నాయుడిని చంద్రబాబు అభి నందించారు. సమయస్ఫూర్తితో వ్యవహరిస్తున్నా రని కితాబిచ్చారు.

# విద్యుదాఘాతంతో భార్యాభర్తలు మృతి!

**మెంటాడ (ఉమ్మడి విజయనగరం జిల్లా) జూలై 5 ప్రభాతవార్త:** ఉమ్మడి విజయనగరం జిల్లా మెం టాడ మండలంలో విషాదం చోటు చేసుకుంది. విద్యుదాఘాతంతో భార్యాభర్తలు మృతి చెం దారు. మండలంలోని మీసాలపేట గ్రామంలో శుక్రవారం ఉదయం ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. కె.ఈశ్వరరావు అనే వ్యక్తి శుక్రవారం ఉదయం పొలంలోకి నీరు కట్టడానికి వెళ్ళి విద్యుత్ తీగలు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలియని ఈశ్వరరావు భార్య ఆదిలక్ష్మి భర్త ఇంకా ఎందుకు రాలేదోనని పొలానికి వెళ్ళింది. పొలంలో భర్త పడి ఉండ డాన్ని గమనించి లేపుదామని తాకగా విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఆమె కూడా అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన దంపతులకు ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు.

## శ్రీవారి ఆభరణాలపై భక్తుల్లో అనుమానాలు

# తిరుమలను వైఎస్సార్సీ అధర్మక్షేత్రంగా మార్చింది - బిజెపి భానుప్రకాష్‌రెడ్డి మండిపాటు



**తిరుమల,జులై 5ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆభరణాలు భద్రతపై భక్తుల్లోఅనుమానాలు వున్నాయని, హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని బిజెపి రాష్ట్రఅధికార ప్రతినిధి జి.భానుప్రకాష్‌రెడ్డి డిమాండ్ చేశారు. ప్రపంచ హిందూ ధార్మికసంస్థ తిరుమలను గతవైసిపి ప్రభుత్వం, వైసిపి నేతలు అధర్మక్షేత్రంగామార్చేశారని ధ్వజమెత్తారు. దర్శన టిక్కెట్ల నుండి ఇంజనీరింగ్ పనుల వరకు అన్నింటిలోనూ వైసిపి నేతలు అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. వందలకోట్ల రూపాయలు కమీషన్‌ల రూపంలోదండుకున్నారని, గతంలో టిటిడి చైర్మన్‌గా పనిచేసిన భూమన కరుణాకర్‌రెడ్డిపై తనకు నమ్మకం లేదని, కావున సిట్టింగ్ జడ్జితో విచారణ చేయాలన్నారు. ఇదే విషయంగా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం స్వామివారి దర్శనానంతరంఆలయం వెలుపల మీడియాతో మాట్లాడారు.

# న్యాయ సంహితతో సమయానుకూల న్యాయం

## కొత్త చట్టాల పై అవగాహన అవసరం

**శ్రీకాళహస్తి జూలై 5 ప్రభాతవార్త:** భారత దేశంలో కొత్తగా వచ్చిన చట్టాలతో సమయాన కూల న్యాయంతో పాటు మహిళలు, పిల్లలపై జరిగే పైశాచికత్వానికి సంబంధించి వెంటనే న్యాయం జరుగుతుందని భారత దేశపు అదనపు సొలిసిటర్ జనరల్ నరసింహాశర్మ అన్నారు. భారత దేశంలో కొత్తగా అమలులోకి వచ్చిన మూడు చట్టాలకు సంబంధించి ఆయన ఏర్పేడులోని తిరుపతి ఐఐటిలో విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఇక్కడి విద్యార్థులకు చదువుతో పాటు జీవితంలో ఉపయోగపడే అంశాలనై డైరెక్టర్ సత్యనారాయణ కార్యక్రమాలు నిర్వ హిస్తు న్నారు. ఈ నేప ధ్యంలో శుక్రవారం క్యాంపస్‌లో కొత్తగా రూపొందించబడి ఈ నెల 1 నుంచి అమలు లోకి వచ్చిన మూడు క్రిమినల్ చట్టాలకు సంబంధించి ప్రత్యేక అవగాహన సదస్సును ఏర్పాటు చేసారు. మనకు పాత చట్టాలతో పాటు భారత ప్రభుత్వం మూడు కొత్త చట్టాలను స్వతహాగా రూపొందించి అమలు చేసిందని వాటిపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని సొలిసిటర్ జనరల్ నరసింహాశర్మ అన్నారు. శుక్రవారం సొలిసిటర్ జనరల్ నరసింహాశర్మ తిరుపతి ఐఐటిని సందర్శించి క్రిమినల్ చట్టాల పై ప్రసంగించారు. భారతీయ న్యాయ సంహిత 2023,భారతీయ సాక్ష్యా అధినయం, భారతీయ సురక్ష సంహిత మూడు కొత్త చట్టాలపై లక్షణాలను వివరించారు. వీటిపై విద్యార్థి దశ నుంచే అవగాహన కల్గి ఉండాలని పిలుపు నిచ్చారు.



ఐఐఐటి క్యాంపస్‌లో మాట్లాడుతున్న సొలిసిటర్ నరసింహాశర్మ

ఇది భారతీయ శిక్షాస్మృతి, 1860 క్రిమినల్ ప్రొసిజర్ కోడ్,1970 స్థానంలో ఉందని, ఇండిన్ ఎవిడెన్స్ యాక్ట్ 1872ను కొత్త చట్టాల ద్వారా తీసు కోచ్చని మార్పుల గురించి తెలియజెప్పారు. కొత్త చటాలకు సంబంధించి విద్యార్థులకు వివరిస్తూ పాత చట్టాల స్థానంలో కొత్త చట్టాలు రూపొం దించ బడ్డాయి. కొత్త చట్టాలతో ఒక్కొక్క అంశా నికి సంబంధించి వివరిస్తూ సమయా ను కూలంగా న్యాయం అందించటం జరుగు తుం దన్నారు. అంతేకాక పిల్లలు,మహిళలపై జరిగే నేరాలకు సంబంధించి ఆందోళన పెరిగింది.

# పరనిందలోమునిగి పరమాత్ముని ఆంతర్యాన్ని విస్మరిస్తున్నాం :హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్

**శ్రీకాళహస్తి,జూలై 5 ప్రభాతవార్త** మనిషి పరమాత్ముని ఆంతర్యాన్ని విస్మరించి పరనిందలో మునిగి మానసిక ప్రశాంతాన్ని కొల్పోతున్నామని హాపీజే ఖుర్ ఆన్ రేహాన్ సాహెబ్ అన్నారు. శుక్రవారం జామియా మస్‌జిద్‌లో జరిగిన ప్రత్యేక ప్రార్థనల సందర్భ ంగా ఆయన ఇస్లాం మతం వ్యాప్తికి మహమ్మ ద్ ప్రవక్త చేసిన కృషిని ఆయన ఆచరించిన విధి విధనాలను వివరించారు. మనిషికి సర్వాంత ర్యామి అయిన అల్లాహ్ తన ఆరాధన కోసం సృష్టించాడని అయితే ఇహలోకంలో మనిషి జీవించుటకు సకల సౌఖ్యాలను అందించాడన్నా రు.అయితే మనిషి సృష్టిలో తానే సర్వ శక్తుడని విర్రవీగి పోతున్నాడన్నారు. అయితే ఈ సృష్టిని నడు పుతున్నది సర్వాంతర్యామి అనే భావాన్ని విస్మరించి వ్యవహారిస్తున్నారన్నారు. అల్లాహ్ మీద నమ్మకం,ఆతనే సృష్టిని నడుపుతున్నా డనే భావాన్ని విస్మరించటం వల్ల కష్టాలు, కన్నీళ్లు అనుభవిస్తున్నారన్నారు. అల్లాహ్ మీద నమ్మకం ఉండాలన్నారు.ఈ సృష్టిని పరిపాలిం చగల శక్తి ఒక్క అల్లాహ్ ఉందని ఆతనే సమా జాన్ని నడిపిస్తుడనే తాము నిమిత్తమాత్రులనే వాస్తవాన్ని గ్రహించాల న్నారు. ఇక మనిషి నిత్యం పరనిందలో సతమతమౌతున్నాడని ఈ విధానాన్ని విడనాడాలన్నారు.ఎవరైనా నేను అందరిక కన్నా తక్కువ అని భావిస్తాడో మనం ఎంత తెలుసుకున్నా ఎదుటి వారితో తక్కువే అనే భావం కల్గి ఉన్నపుడు జీవిత రహాస్యాన్ని తెలుసుకోగల్గుతాడన్నారు.

# పరిశ్రమదారుల్లో నమ్మకాన్ని పెంపొందించేలా చర్యలు

## -ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖ అధికారులకు మంత్రి లోకేష్ ఆదేశం

**అమరావతి, జూలై 5, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ఐటి, ఎలక్ట్రానిక్స్ కంపెనీలతోపాటు కొత్తగా రావటానికి ఆసక్తి చూపే పరిశ్రమదా రుల్లో నమ్మకాన్ని పెంపొందించటానికి అధికారులు చర్యలు చేపట్టాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఉండవల్లి లోని నివాసంలో ఐటి అండ్ ఎలక్ట్రాని క్స్ శాఖల ప్రస్తుత స్థితి, కొత్త పరిశ్రమ ల ఏర్పాటుకు గల అవకాశాలపై శుక్రవారం సాయంత్రం మంత్రి సమీక్ష చేశారు. రాష్ట్రంలో కొత్తగా ఐటి, ఎలక్ట్రానిక్స్, పరిశ్రమలను ఆకర్షించటా నికి మెరుగైన విధానాలతో నూతన ఐటి పాలసీని తీసుకురానున్నామని, ఇందు కోసం ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగంలో పెట్టుబడుల పర్య వేక్షణకు గతంలో (2019కు ముందు) ఉన్న పోర్టల్‌ను మరింత మెరుగ్గా తీర్చిదిద్ది అందుబాటులోకి తీసుకురావా లని అన్నారు. విశాఖపటననంలో ఐటి పరిశ్రమల ఏర్పాటుకు అందుబాటులో ఉన్న ప్లగ్ అండ్ ప్లే ఇన్ ఫ్రాస్ట్రక్చర్‌పై నివేదిక ఇవ్వాలనిఅధికారులను కోరారు. అదేవిధంగా విశాఖ, పరిసరాల్లో కొత్తగా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపే పరశ్రమదారులకు ఏ మేరకు భూమి అందుబాటులో ఉందో పూర్తి వివారలతో నివేదిక ఇవ్వాలని అధికారు లను ఆదేశించారు. ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగ పరిశ్రమదారులతో సమావేశమై వారి సమస్యలు, అవసరాలను తెలుసుకుని పరిష్కరించాలని, పారిశ్రామికవేత్తలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు. ఈ సమావేశంలో ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల కార్యదర్శి కోన శశిధర్, జెడి (ప్రమోషన్స్) సూర్జిత్ సింగ్, ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీ సిఇఒ అనిల్‌కుమార్, ఎపిటా జనరల్ మేనేజర్ విజయకాంత్ తదితరులు పాల్గొన్నారు.



శుక్రవారం ఉండవల్లిలో సమీక్షా సమావేశంలో మంత్రి లోకేష్

# తిరుమల సమాచారం

## ఏడుకొండలస్వామికి ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో రుచికర అన్నప్రసాదాలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** నిత్యకల్యాణ చక్రవర్తి...కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి భోజనప్రియుడుగా కూడా ఖ్యాతిచెందాడు. భక్తులు ప్రియంగా సమర్పించే ఆహారపదార్థాలను స్వామివారు ఇష్టంగా ఆరగిస్తారని విశ్వాసం ఉంది. అదే విశ్వాసంతో స్వామికి ఆలయంలో పరిచారకులు, అర్చకులు నిత్యం రుచిగా శుచిగా తయారుచేస్తున్న అన్నప్రసాదాలను స్వామివారు ఆరగించిన తరువాత భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేస్తుంటారు. ఇందుకోసం తిరుమల తిరుపతి దేవస్థానమ్ ఆలయంలో నైవేద్యప్రసాదాల తయారీకి సేంద్రీయ పద్ధతిలో ప్రకృతి వ్యవసాయంతో పండించి ఉత్పత్తిచేసిన ఆహారపదార్థాను వినియోగిస్తున్నారు. గత రెండేళ్ళుగా తిరుమల ఆలయంలో ఇదే విధానం అమలవుతోంది.నిత్యనైవేద్యం, ఇతర ప్రసాదాలు తయారీకి అవసరమైన 12 రకాల ఆహారపదార్థాల ఉత్పత్తులు బియ్యం, శనగలు, బెల్లం, కందిపప్పు, పెసలు, పసుపు, వేరుశనగ, మిరియాలు, ధనియాలు, ఆవాలు, చింతపండు, ఉద్దిపప్పు మార్కెటింగ్ చేసు కుంటున్నారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతుల ద్వారా రాష్ట్రరైతు సాధికారసంస్థ కొనుగోలుచేస్తే, ఆ సంస్థ నుంచి మార్క్‌ఫెడ్ కోనుగోలుచేసి తగిన విధంగా టిటిడికి సరఫరా చేస్తోంది. శ్రీవేంకటేశ్వర స్వామికి వైఖానస ఆగమోక్తంగా ఆనంద నిలయంలో మూడుపూటలా నివేదించే పలు రకాల నైవేద్య ప్రసాదాలను గోఆధారిత వ్యవ సాయంతో పండించిన పంటల ఆహారపదా ర్థాలతోనే తయారుచేసి నివేదిస్తు న్నారు. ఆలయంలోపల కట్టెలపొయ్యిమీదే నైవేద్యప్రసాదాలు అర్చకులు తయారుచేస్తారు. తయారుచేసిన పలురకాల అన్నప్రసాదాలు, ప్రసాదాలు 50రకాలకుపైగా నైవేద్యాలు అర్చకులు భక్తితో సమర్పి స్తుంటారు. ఈ నైవేద్యప్రసాదాలనే ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో వెంకన్నను దర్శించుకున్న భక్తులకు పాలు, వెన్న, చక్కెర, అలాగే బెల్లంపొంగలి, చక్కెరపొంగలి, కదంబం, పులిహోర, నెయ్యిపొంగలి, దద్దోజనం, మిరియాల పొంగలి, చిన్న లడ్డులను అందిస్తుంటారు. వివిధ ఆర్జితసేవల్లో కూడా స్వామివారికి నైవేద్యంగా వడ,దోస, జిలేబీ, పెద్దలడ్డూలు, మురుకు, పెద్దవడ, అప్పం, పోలీలు, మేవా(పంచామృతం) ,శుద్ధ న్నం, పాయసం ,నువ్వుల వంటి నైవేద్యప్రసా దాలు సమర్పణ భక్తితో జరుగుతుంది. ఇదేగాక స్వామివారికి ప్రకృతిసిద్ధంగా దేశీయ గోవుల నుంచి సేకరించిన పాలు, వెన్న, నెయ్యిని స్వామివారి అభిషేకం, సుప్రభాత సేవలో వినియోగిస్తున్నారు. ఇందుకు తిరుమల, తిరుపతిలోని టిటిడి గోశాలల్లో దేశీయ గోవులను సంరక్షిస్తున్నారు. ఈ గోవుల నుంచి రోజువారీగా సేకరించిన 4వేల లీటర్ల పాలు, దానినుంచి సేకరించిన వెన్న, నెయ్యిని నైవేద్యంగా వినియోగిస్తున్నారు. రోజుకు తిరుమల ఆలయంతోబాటు ఉప ఆలయాల్లో, నైవేద్యాల తయారీకి 60కిలోల స్వచ్ఛమైన దేశీయ గోవు నెయ్యిని కూడా దేశీయగోవుల నుంచి సేకరిస్తున్నారు.



ఏటా టిటిడికి శ్రీవారి లడ్డూప్రసాదాల తయారీ కోసం 7వేల టన్నుల శనగలు, 896టన్నుల రెడ్‌గ్రామ్‌దాల్, 215 టన్నుల బ్లాక్‌గ్రామ్‌దాల్, 474టన్నుల బెల్లం, 54టన్నుల ధనియాలు, 25టన్నుల పసుపు, 237 టన్నుల సోనామసూరి బియ్యం ,22టన్నుల జీలకర్ర, 83టన్నుల ఎండు మిర్చి, 284టన్నుల పెసరపప్పు, 25టన్నుల శనగకాయలు అవసరం. టిటిడి ఇఒ జె. శ్యామలరావు స్వామివారికి ముప్పూటలా దిట్టం ప్రకారమే నైవేద్యం సమర్పించేందుకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకున్నారు.

## భక్తులకు మెరుగైన సౌకర్యాలకు సేవలు :టిసిఎస్ చైర్మన్ చంద్రశేఖరన్

**తిరుమల,జులై 5ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి దర్శనార్థమ్ దేశవిదేశాలనుండి వస్తున్న భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన సేవలందిస్తామని టాటా గ్రూప్ సంస్థల చైర్మన్ ఎన్,చంద్రశేఖరన్ తెలిపారు. ఇప్పటికే తమసంస్థ టిటిడిలో ఇతోధిక సేవలందిస్తున్నామన్నారు. శుక్రవారం వేకువజామున శ్రీవారి అబిషేకసేవలోపాల్గొన్న టిసిఎస్ చైర్మన్ స్వామివారి ఆశీస్సులందుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయనతోబాటు టిసిఎస్ అధ్యక్షుడు రాజన్న ఉన్నారు.


**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-2**
1st Floor, Treveni Complex, Palace Heights Hotel Building, Abids, Hyderabad- 500 001
**O.A.No.: 803 of 2019**
Between:
State Bank of India, RACPC, Banjarahills, Hyderabad. ......Applicant
AND
Shanti Srujan Irinjila .......Defendant
To
**Sri. Shanti Srujan Irinjila, S/o Sri Vasudeva Rao, Asst Manager of A.P. Grameena Vikas Bank,** R/o Flat No.: 102, Sai Sree Keshav Vihar, Near Trimpany School, CBM Compound, Visakhapatnam - 530 003.
Take notice that the Applicant-Bank has filed a case for recovery of **Rs.53,78, 775/-** from you with further interest and costs. The notices sent to you were returned un- served. The Hon'ble Tribunal ordered the present paper publication under substitute of service on notice.
Take notice that the above case is posted on **27-08-2024 at 10.30 a.m.** for your appearance in person or through Advocate, failing which the case will be determined in your absence.
Notice issued as per the orders of the Hon'ble Tribunal, dated **25-06-2024**
HYDERABAD Sd/- Registrar,
Date: 26-06-2024 Debts Recovery Tribunal - 2



**MUNICIPAL CORPORATION :: TIRUPATI**

The Commissioner, Municipal Corporation, Tirupati invites Tender on e-Procurement platform from the "eligible contractors" for the following Works.

| IFBNo. | Name of the work | No of Works | ECV amount in Rupees in Crores |
|---|---|---|---|
| IFB No: 01 to 15/MP lads & GEN/24-25/To, Date:-07-2024 | Construction of Community Hall, Providing Street lighting, Repairs and Rennovation, Laying of 160 mm dia HDPE water pipeline, Providing Cement Concrete Ramp and Purchase of A4 Paper Bundles. | 15 Works | 107.61 |
| Total | | 15 Works | 107.61 |

" For particulars please contact Municipal Engineer during office working hours(or) see e- Procurement market place: https://tender.apeprocurement.gov.in

Sd/-xxxx
Commissioner
Municipal Corporation, Tirupati.



**జాతీయ విద్యుత్ శిక్షణా సంస్థ**
భారత ప్రభుత్వ విద్యుత్ మంత్రిత్వ శాఖ
NPTI కాంప్లెక్స్, సెక్టార్-33, ఫరీదాబాద్-121003, హర్యానా, ఇండియా

**ప్రవేశాలు ప్రారంభం**
**పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా కోర్సు**

పవర్ ప్లాంట్ ఇంజనీరింగ్ (01 సంవత్సరం)
ఫరీదాబాద్ | నాగపూర్ | నైవేలి | దుర్గాపూర్ | అలప్పుఝా | శివ్‌పురి
*దరఖాస్తుకు చివరి తేది: 28వ జులై, 2024

హైడ్రో పవర్ ప్లాంట్ ఇంజనీరింగ్ (09 నెలలు)
నంగల్
*దరఖాస్తుకు చివరి తేది: 28వ జులై, 2024

రిన్యూయబుల్ ఎనర్జీ & గ్రిడ్ ఇంటర్‌ఫేస్ టెక్నాలజీస్ (01 సంవత్సరం)
న్యూఢిల్లీ | శివ్‌పురి | నైవేలి | అలప్పుఝా
*దరఖాస్తుకు చివరి తేది: 28వ జులై, 2024

దరఖాస్తు ఫీజు - రూ.500 (GST కలుపుకొని)
గత బ్యాచ్‌లలో 100% ప్లేస్‌మెంట్ రికార్డ్
మహిళా దరఖాస్తుదారిణిలకు ఫీజులో 10% మినహాయింపు
ఇప్పుడే దరఖాస్తు చేయండి
దరఖాస్తు లింక్: https ://bit.ly/NPTIPGDCPPE24
మా 100+ ప్లేస్‌మెంట్ భాగస్వాములలో కొందరు
దరఖాస్తు చేయడానికి స్కాన్ చేయండి
CBC-34107/12/0009/2425
పరిశ్రమ కొరకు ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్‌ను తయారు చేయడం!
8218228896, 9999670968, 8826048899 nptipgdcadmissions@gmail.com www.npti.gov.in

6-7pg5.qxd OK:6-7pg5.qxd 1/1/02 6:59 AM Page 1



# కాశ్మీర్‌పై వివాదాస్పద వైఖరితో కీర్ స్టార్మర్

## భారత్ వ్యతిరేకతను అధిగమించేందుకు ప్రత్యేక వ్యూహం

**లండన్,జులై 5:** బ్రిటన్‌లో ఘనవిజయం సాధించిన లేబర్‌పార్టీ అధినేతగా కీర్‌స్టార్మర్ ప్రధా నిగా బాధ్యతలుచేపట్టనున్నారు. లేబర్‌పార్టీ విజయంతో ఇపుడు భారత్‌తో బ్రిటన్ సంబంధాలపై చర్చలు జోరుగా నడుస్తున్నాయి. గడచిన కన్సర్వేటివ్స్ పాలనలో భారత్‌తో బ్రిటన్ సంబంధాలు స్నేహపూర్వకంగా కొనసాగాయి. అయితే లేబర్ పార్టీపరంగా కాశ్మీర్‌పై పార్టీ అధినేత కీర్‌స్టార్మం చేసిన వ్యాఖ్యలు ఇపుడు చర్చకు తావిస్తున్నాయి. కాశ్మీర్ భారత్ పాకిస్తాన్‌లమధ్య ద్వైపాక్షిక అంశమని లేబర్‌పార్టీ భావించింది. ఆనాడు 2019లో జెరెమీ కోర్బిన్ ఆధ్వర్యంలో ఒక అత్యవసర తీర్మానం కూడా చేస్తూ కాశ్మీర్‌లోకి





అంతర్జాతీయ పరిశీలకులను పంపించాలని, అక్కడి ప్రజల మనోగతాన్ని తీసుకోవాలని భావించింది. ఇందుకు సంబంధించి కోర్బిన్ భారత్ పాకిస్థాన్ హైకమిషనర్లను కూడా కలిసి అణు వివాదంతోపాటు జమ్ముకాశ్మీర్‌ప్రాంతంలో శాంతి సామరస్యవాతావరణం పునరుద్ధరించేందుకు కూడా చర్యలు చేపట్టాలని భావించారు. అయితే ఆనాడు చేసిన తీర్మానాన్ని భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఓటుబ్యాంకు రాజకీయాల కోసమే ఈ తీర్మానం చేసారని విమర్శించింది. అయితే ఆ భావననుంచి భారత్‌ను బయటికి తెచ్చేందుకుగాను స్టార్మర్ తన ఎన్నికల ప్రచారంలో కాశ్మీర్ భారత్ అంతర్గత వ్యవహారమని భారత్ పాకిస్థాన్‌లే పరిష్కరించుకుంటాయని చెపుతూ వచ్చారు. అంతేకాకుండా హిందూ ఓటర్లను ఆకర్షించేందుకు స్వామినారాయణ్ దేవాలయం సందర్శన, దీపావళి, హోలీ వంటి పండుగల్లో పాలుపంచుకోవడం ద్వారా వారి దృష్టిని ఆకర్షించారు. ఇపుడు భారత్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం, దౌత్యబంధంతోపాటు భద్రత, రక్షణ, విద్య, టెక్నాలజీ, వాతావరణ మార్పుల్లో పరస్పర సహకారం వంటివి పెంపొందించుకునే దిశగా ఇపుడు కీర్ స్టార్మర్ అడుగులు వేయాలి. ఇప్పటికే ప్రధాని మోడీ కీర్‌స్టార్మర్ అనూహ్య విజయంపై స్పందిస్తూ లేబర్ పార్టీ అధినేతకు అభినందనలు తెలిపారు.

# క్షమించండి..ఓటమికి బాధ్యత వహిస్తున్నా

## బ్రిటన్ ప్రధాని పదవికి రిషి సునాక్ రాజీనామా

**లండన్, జులై 5:** బ్రిటన్ పార్లమెంట్ ఎన్నికల్లో కన్జర్వేటివ్ పార్టీ ఓటమి పాలైంది. దీంతో ఆ పార్టీ నేత, భారత సంతతికి చెందిన ప్రధాని రిషి సునాక్ ఓటమిని అంగీకరించారు. ఈ పరాజయానికి బాధ్యత వహిస్తున్నట్లు చెప్పారు. ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. 'ఈ సార్వత్రిక ఎన్నికల్లో లేబర్ పార్టీని విజయం వరించింది. ఈ సందర్భంగా ఆ పార్టీ నేత కీర్ స్టార్మర్‌కు అభినందనలు తెలియజేస్తున్నాను. అధికారం శాంతియుతంగా చేతులు మారుతుంది. అది మన దేశ భవిష్యత్తు, స్థిరత్వంపై అందరికీ విశ్వాసం కలిగిస్తుంది' అని సునాక్ తెలిపారు. ఫలితాల అనంతరం తన సొంత నియోజకవర్గం రిచ్‌మండ్ అండ్ నార్తర్న్ అలర్టన్‌లోని పార్టీ మద్దతుదారుల్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వారిని క్షమించమని కోరుతూ.. ఓటమికి బాధ్యత వహిస్తున్నట్లు ప్రకటించారు. కాగా, సునాక్ మరో దఫా ఎంపిగా విజయం సాధించారు. ఇంగ్లాండ్, స్కాట్లాండ్, వేల్స్, నార్తర్న్ ఐర్లాండ్ వ్యాప్తంగా 650 స్థానాల్లో ఎన్నికలు జరిగాయి. అధికారం కోసం 326 సీట్లలో గెలుపొందాల్సి




ఉంటుంది. గత 14 యేళ్లుగా బ్రిటన్‌లో కన్జర్వేటివ్ పార్టీ అధికారంలో ఉంది. రెండేళ్ల క్రితం ప్రధానిగా రిషి సునాక్ ఎన్నికై.. ఈ పదవి చేపట్టిన తొలి భారత సంతతి వ్యక్తిగా చరిత్ర సృష్టించారు. అయితే, ఇటీవల కాలంలో ఆయన పాపులారిటీ తగ్గుతూ వచ్చింది. వలసల కట్టడి, ఇతర అంశాల్లో ఆయన తీసుకున్న నిర్ణయాలపై సొంత పార్టీ నేతల నుంచి విమర్శలు వచ్చాయి. ఇటీవల ఎన్నికల ప్రచారం సమయంలోనూ సునాక్ పలుమార్లు వివాదాల్లో చిక్కుకున్నారు. ప్రజాభిప్రాయ సేకరణల్లో సునాక్, ఆయన కన్జర్వేటివ్ పార్టీ రేటింగ్‌లు పడిపోతూ వచ్చాయి.

# భోలే బాబాకు 100 కోట్ల ఆస్తులు, 24 ఆశ్రమాలు,లగ్జరీ కార్లు..

**లక్నో (హాథ్రస్), జులై 5:** భోలే బాబా నిర్వహించిన సత్సంగ్‌కు హాజరై అనంతరం తొక్కిసలాటలో మరణించిన ఘటనలో ఆసక్తికర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని హాత్రాస్ జిల్లాలో జరిగిన తొక్కిసలాటకు కేంద్ర బిందువుగా మారిన భోలేబాబా ఆచూకీ ఇప్పటి వరకూ లభించలేదు. 121 మంది మృతికి కారణమైన ఈ ఘటనలో ఇప్పటి వరకు ఆరుగురిని అరెస్టు చేశారు. ఈ దుర్ఘటనపై జ్యుడిషియల్ విచారణ జరుపుతామని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ హామీ ఇచ్చారు. ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న సూరజ్‌పాల్ అలియాస్ నారాయణ్ సాకార్ హరి అలియాస్ భోలే బాబా దొరికితే ప్రశ్నిస్తామని అలీగఢ్ ఐజీ శలభ్ మాథుర్ తెలిపారు. కేసులో ఆయన్ని నిందితుడిగా చేర్చలేదని వెల్లడించారు. ఈ క్రమంలో భోలే బాబాకు సంబంధించి ఆసక్తికర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఆయన ఆస్తులు, విలాసవంతమైన ఓ జాతీయ మీడియా ఛానెల్ విస్తుపోయే నిజాలు వెల్లడించింది. ఆయన ఆశ్రమంలోని విశ్వసీయ వర్గాల ద్వారా సమాచారం సేకరించినట్లు వెల్లడించింది. భోలే బాబాకు దేశవ్యాప్తంగా 24 ఆశ్రమాలు ఉన్నాయిని సమాచారం. వీటిలో అత్యధికంగా యూపీలోనే ఉన్నాయి. ఆయన ఆస్తుల విలువ దాదాపు రూ. 100 కోట్లవరకు ఉంటుందని ఆశ్రమంలో విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. శ్రీ నారాయణ్ హరి సాకార్ ఛారిటబుల్ ట్రస్ట్ పేరిట వీటిని నిర్వహిస్తున్నారు. ఆయనకు అత్యంత సన్నిహితంగా ఉండేవాళ్లే వీటి నిర్వహణ కార్యకలాపాలు చూస్తుంటారు. నిత్యం తెలుపు రంగు దుస్తులు, టై, కళ్లద్దాల్లో కనిపించే ఆయన అనుచరులకు దర్శనమిచ్చే సమయంలో భారీ పరేడ్‌తో వస్తారు. దాదాపు 16 మంది వ్యక్తిగత కమాండోలు ఆయన కారుకు ముందు 350 మంది సీసీ బైక్‌లపై ప్రయాణిస్తూ దారిని క్లియర్



చేస్తారు. వెనుక 15-30 కార్లతో ఆయన కాన్వాయ్ ఉంటుంది. దీంట్లో తెల్లటి టయోటా ఫార్చునర్ కారులో ఆయన ప్రయాణిస్తారు. కారు సీట్లతో సహా ఇంటీరియల్ సైతం పూర్తిగా తెలుపు రంగుతో ఉంటుందని ఆయన అనుచరుల్లో కొంతమంది తెలిపారు. సూరజ్‌పాల్ మెయిన్‌పురిలోని ఆశ్రమంలో నివాసముంటారు. హరి నగర్‌గా పిలిచే ఈ ఆశ్రమం 13 ఎకరాల్లో విస్తరించి ఉంది. భోలే బాబా, ఆయన భార్య కోసం అందులో దాదాపు ఆరు విలాసవంతమైన గదులు ఉంటాయని సమాచారం. ఆశ్రమంలోకి ప్రవేశిస్తుండగానే దానికి విరాళిచ్చిన 200 మంది పేర్లు కనిపిస్తాయని తెలుస్తోంది. వాటిపై రూ. 10 వేల నుంచి రూ.2.5 లక్షల వరకు ఇచ్చిన దాతల వివరాలు ఉంటాయని సమాచారం. ఇటావాలో మరో కొత్త ఆశ్రమం నిర్మాణంలో ఉంది. ఈ దుర్ఘటనలో బాధిత కుటుంబాలను కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ శుక్రవారం పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. దీన్ని రాజకీయం చేయడం తన ఉద్దేశం కాదని.. బాధితులకు భరోసా ఇవ్వడం కోసమే వచ్చినట్లు తెలిపారు.అయితే, సత్సంగ్ నిర్వహణలో అధికార యంత్రాంగంవైపు లోపాలు ఉన్నట్లు తెలుస్తోందన్నారు.



# నిద్ర సరిపోవడం లేదు..రాత్రి 8 తర్వాత ప్రచారానికి రాలేను: జోబైడెన్

**వాషింగ్టన్, జులై 5:** అమెరికా అధ్యక్ష ఎన్నికల తేదీ దగ్గరపడుతున్న కొద్దీ అభ్యర్థులు నిర్విరామంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. 81 యేళ్ల వయసున్న అధ్యక్షుడు జో బైడెన్ ఈ ప్రచారపర్వంతో అలసిపోతున్నారట. ఆ విషయాన్ని ఆయనే స్వయంగా అంగీకరించారు. తాను నిద్రపోవడానికి మరింత సమయం కావాలని, రాత్రి ఎనిమిది తర్వాత ఎలాంటి ప్రచారంలో పాల్గొనలేనని, అర్థరాత్రి కార్యక్రమాలు వద్దని చెప్పారు. డెమోక్రాటిక్ పార్టీకి చెందిన గవర్నర్లతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. ఈ విధంగా వెల్లడించినట్లు అంతర్జాతీయ మీడియా కథనం వెల్లడించింది. గత రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన సంవాదంలో బైడెన్ తడబడిన సంగతి తెలిసిందే. దాంతో ఆయన ఇంకా రేసులో ఉండటంపై పలువురు గవర్నర్లు అసంతృప్తిగా ఉన్నప్పటికీ.. ఎవరూ ఆ విషయాన్ని నేరుగా మాత్రం ప్రస్తావించలేదని తెలుస్తోంది. మరోవైపు రాబోయే అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేది తానేనని బైడెన్ స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. 'అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి డెమోక్రాటిక్ పార్టీ నామినీని నేనే. నన్నెవరూ తప్పుకోమనడం లేదు. నేను పోటీ నుంచి వైదొలగడం లేదు. తుదివరకు పోరాడతా.. మనమే గెలవబోతున్నాం. దానికి మీ మద్దతు కావాలి' అని తన మద్దతుదారులకు రాసిన లేఖలో ఆయన విజ్ఞప్తి చేసిన సంగతి తెలిసిందే. సంవాదంలో తడబాటుకు గల కారణాన్ని బైడెన్ ఇదివరకే వెల్లడించారు. తన సిబ్బంది ఎంత వారించినా చర్చకు ముందు తాను పలు విదేశీ పర్యటనలకు వెళ్లానని తెలిపారు. దాని వల్ల వచ్చిన అలసట కారణంగానే వేదికపై దాదాపు నిద్రపోయినంత పనైందని పేర్కొన్నారు. అందుకే సంవాదంలో సరిగా వాదించలేకపోయినట్లు చెప్పారు.



# ఆప్ పార్లమెంటరీ చైర్‌పర్సన్‌గా సంజయ్‌సింగ్

**న్యూఢిల్లీ, జులై 5:** ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు సంజయ్‌సింగ్‌ను ఆప్ పార్లమెంటరీ చైర్‌పర్సన్‌గా ఆ పార్టీ నియమించింది. సంజయ్‌సింగ్ 2018లో తొలిసారిగా రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో ఆయనను ఆప్ రెండో దఫా ఎంపిగా పంపింది. పార్టీ పార్లమెంటరీ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన వారు పార్టీ ఎంపిలకు నాయకత్వం వహించాల్సి ఉంటుంది. ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో సంజయ్‌సింగ్ పాల్గొన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి కృతజ్ఞతలు తెలిపిన ఆయన ఎన్డీయే ప్రభుత్వం తమపై ప్రతీకార రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు. తమను వంద ముక్కలు చేసినా కేంద్రం ముందు తలవంచబోమని పేర్కొన్నారు. మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో సంజయ్‌సింగ్ ప్రస్తుతం బెయిల్‌పై బయట ఉన్నారు. సుప్రీంకోర్టు ఏప్రిల్‌లో ఆయన కు బెయిల్ మంజూరు చేసింది. ఇదే కేసులో ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా, మాజీ ఆరోగ్యశాఖ మంత్రి సత్యేందర్‌జైన్ జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. ఆప్ అధినేత కేజ్రీవాల్ జైల్లో ఉన్నందున పార్టీ కార్యకలాపాలను సంజయ్ సింగ్ పర్యవేక్షిస్తున్నారు.

# హత్రాస్ తొక్కిసలాట బాధితులను పరామర్శించిన రాహుల్ గాంధీ

**లక్నో (హత్రాస్),జులై 5 :** యూపీలో హాథ్రస్‌లో చోటు చేసుకున్న తొక్కిసలాట ఘటన బాధితులను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పరామర్శించారు. బాధితుల ఇళ్లకు వెళ్లి ధైర్యం చెప్పారు. ఉత్తరప్రదేశ్‌లోని హాథ్రస్‌లో భోలే బాబా సత్సంగ్ కార్యక్రమంలో జరిగిన తొక్కిసలాట యావత్‌దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ దుర్ఘటనలో బాధిత కుటుంబాలను కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ శుక్రవారం పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ ఉదయం ఢిల్లీ నుంచి మార్గంలో బయల్దేరిన రాహుల్ గాంధీ తొలుత అలీగఢ్ చేరుకున్నారు. అక్కడ బాధితుల ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అండగా ఉంటామని వారికి ధైర్యం చెప్పారు. అనంతరం హాథ్రస్ చేరుకుని తొక్కిసలాట బాధితులను పరామర్శించారు. ఆయన వెంటన యూపీ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్‌రాయ్, పార్టీ అధికార ప్రతినిధి సుప్రియా శ్రీనేత్ తదితరులున్నారు.



జులై 2న హాథ్రస్‌లోని ఫుల్‌రయిలో జరిగిన భోలే బాబా సత్సంగ్ కార్యక్రమంలో ఈ పెనువిషాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. బాబా దర్శనానికి భక్తులు పోటెత్తడంతో తొక్కిసలాట జరిగి 121 మంది మృతి చెందారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆరుగురిని అరెస్టు చేశారు. వీరిలో ఇద్దరు మహిళలు ఉన్నారు. వీరు భోలే బాబా సత్సంగ్‌లో సేవకులుగా వ్యవహరించారు. తొక్కిసలాట జరిగిన సమయంలో వేదికలోపల వీరే జనాన్ని నియంత్రించే బాధ్యతలను చేపట్టారు. వారు విఫలం కావడంతో తోపులాట జరిగింది. కాగా ఘటన తర్వాత నుంచి భోలే బాబా పరారీలో ఉన్నాడు.

# ఎయిర్‌పోర్టులో గ్యాస్ లీక్, 39 మందికి అస్వస్థత


**కౌలాలంపూర్, జులై 5 :** విమానాశ్రయంలో గ్యాస్ లీక్ కావడంతో సుమారు 39 మంది ప్రయాణికులు అస్వస్థతకు గురైన ఘటన మలేషియాలోని కౌలాలంపూర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో చోటు చేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఎయిర్‌పోర్ట్‌లోని సదరన్ సపోర్ట్ జోన్ సెపాంగ్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజనీరింగ్ ఫెసిలిటీ వద్ద గ్యాస్‌లీకైంది. సమాచారం అందుకున్న సెలంగోర్ అగ్నిమాపక విభాగం లీకేజీని నివారించింది. ఈ ఘటనలో దాదాపు 39 మంది ప్రయాణికుల అస్వస్థతకు గురయ్యారు. 14మందిని చికిత్స కోసం ఎయిర్ డిజాస్టర్ యూనిట్ పంపామని, ఒకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని అధికారులు తెలిపారు. ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదని పేర్కొన్నారు.

విడుదలైన గ్యాస్‌ను మిథైల్ మెర్ కాప్టాన్‌గా గుర్తించామన్నారు. విమాన రాకపోకల సమయాల్లో ఎటువంటి మార్పులు ఉండవని అధికారులు స్పష్టం చేశారు.

## గంగోత్రికి దగ్గరలో కుప్పకూలిన తాత్కాలిక వంతెన

# నిలిచిపోయిన యాత్రికులు

**డెహ్రాడూన్, జులై 5:** ఉత్తరాఖండ్‌ను ఎడతెరిపి లేని వానలు, పొంగిపొర్లుతున్న నదులు వణికిస్తున్నాయి. గోముఖ్ ఫుట్‌పాత్‌పై గంగోత్రికి 8 నుంచి 9 కిలోమీటర్ల దూరంలో శుక్రవారం విషాదఘటన చోటుచేసుకుంది. ఇక్కడ ఏర్పాటు చేసిన తాత్కాలిక వంతెన కుప్పకూల దంతో 30 నుంచి 40మంది యాత్రికులు చిక్కుకుపోయారు. ఇద్దరు యాత్రికులు దేవగఢ్‌లోని నదీ ప్రవాహం ఉధృతికి కొట్టుకుపోయారు. సమాచారం తెలిసిన వెంటనే ఎస్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని యాత్రికులు సురక్షితంగా నది దాటించే ప్రయత్నాలు చేస్తు న్నారు. ఇంతవరకు 16మంది యాత్రికులను కాపాడామని, సహాయక చర్యలు కొనసాగుతు న్నాయని ఎస్‌డిఆర్‌ఎఫ్ అధికారులు తెలిపారు. దీనికి ముందు డెహ్రాడూన్‌లోని రాబర్స్ కేవ్ సమీపం




లోని ఐలాండ్‌లో చిక్కుకుపోయిన 10 మంది యువకులను ఎస్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది రక్షించారు. హరిద్వార్‌లో గత వారంలో భారీ వర్షాలు కురవడంతో గంగానదిలో ప్రవాహం పెరిగింది. వరద నీటిఉధృతికి పలు వాహనాలు కొట్టుకుపోగా, రోడ్డు జలదిగ్బంధంలో చిక్కుకుంది. ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో స్థానికులు, పర్యాటకులు ఎవరూ కూడా నదీస్నానానికి వెళ్ల వద్దని స్థానిక యంత్రాంగం హెచ్చరించింది.

# నీట్ పరీక్షను రద్దు చేయడం హేతుబద్ధం కాదు..

## 'సుప్రీం'లో కేంద్రం అఫిడవిట్

**న్యూఢిల్లీ, జులై 5:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ యుజి పేపర్ లీకేజీ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. నీట్ పరీక్షను రద్దు చేయడం హేతుబద్ధం కాదని, ఈ చర్య నిజాయతీ కలిగిన అభ్యర్థుల ప్రయోజనాలను దెబ్బతీస్తుందని స్పష్టం చేసింది. పారదర్శకంగానే పోటీ పరీక్షల నిర్వహణకు కట్టుబడి ఉన్నట్లు తెలిపింది. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ కేసులో ఇప్పటికే పలువురు నిందితులను అరెస్టు చేసినట్లు పేర్కొంది. నీట్ అక్రమాలపై సిబిఐతో సమగ్ర దర్యాప్తునకు ఆదేశించామన్న కేంద్రం భారీ స్థాయిలో అక్రమాలు జరిగినట్లు ఆధారాల్లేవని తెలిపింది. అలాంటప్పుడు మొత్తం పరీక్షను, ఇప్పటికే ఫలితాలు విడుదలైన ఫలితాలను రద్దు చేయడం సహేతుకం కాదని అఫిడవిట్‌లో పేర్కొంది. నీట్‌ను రద్దు చేస్తే నిజాయతీగా పరీక్ష రాసిన లక్షల మంది నష్టపోతారని తెలిపింది. దేశంలోని వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాలకు మే 5న నిర్వహించిన నీట్ యుజి 2024 పరీక్షలో అవకతవకలు, లీకేజీ ఆరోపణల నేపథ్యంలో ఆ పరీక్షను రద్దుచేసి మళ్లీ కొత్తగా నిర్వహించాలనే డిమాండ్లు వస్తున్న విషయం తెలిసిందే. నీట్ అభ్యర్థుల్లో 1563 మందికి గ్రేస్ మార్కులు



కలపడం, ఓఎంఆర్ షీట్లు అందకపోవడం, న్యాయస్థానం పర్యవేక్షణలో దర్యాప్తు సహా నీట్‌ను రద్దు చేయాలన్న డిమాండ్లతో సుప్రీంకోర్టులో దాదాపు 26 పిటిషన్లు దాఖలయ్యాయి. వీటన్నింటిని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలో జస్టిస్ జెబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం జులై 8న విచారించనుంది. పలు కోచింగ్ సెంటర్లు, నీట్ అభ్యర్థులు, వారి తల్లిదండ్రులు దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు సమాధానం కోరుతూ ఇటీవల ఇచ్చిన ఆదేశాల మేరకు శుక్రవారం కేంద్రం అఫిడవిట్ దాఖలు చేసింది. మరోవైపు నీట్ పరీక్ష రద్దు చేయవద్దని కోరుతూ 56మంది నీట్ ర్యాంకర్లు సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్లపై జులై 8 సిజెఐ ధర్మాసనం విచారణ జరపనుంది.

# వరదలతో అసోం అస్తవ్యస్తం..

## 52కు పెరిగిన మృతులు..21 లక్షల మందిపై ప్రభావం



**గౌహాటీ, జులై5:** అసోంలో వరద భీభత్సం కొనసాగు తోంది. గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న వరద నీరు పోటెత్తుతోంది. కుండపోతతో గ్రామాలకు గ్రామాలే నీట మునిగాయి. ఇక మరిగావ్ జిల్లాలో బ్రహ్మపుత్ర నది ఉధృతంగా ప్రవహిస్తుండటంతో పరీవాహక ప్రాంతాల్లో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. అస్సాం డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ ప్రకారం గత 24 గంటల్లో వరదల కారణంగా ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఈ ఏడాది వరదలు,కొండ చరియలు విరిగి పడటం, తుఫానుల కారణంగా రాష్ట్రంలో మృతి చెందిన వారి సంఖ్య 52కు పెరిగింది. అదే విధంగా, ఈ వరదలకు 3,208 గ్రామాలు వరదలకు తీవ్ర ప్రభావితమయ్యాయి. 29 జిల్లాలలోని 21లక్షల మంది ప్రజలు ప్రభావితమయ్యారు.

# 12వంతెనలు కూలిపోవడంపై బీహార్‌లో 16 మంది ఇంజినీర్ల సస్పెన్షన్



**పాట్నా,జులై 5:** రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో పక్షంరోజుల్లోనే పది వంతెనలు కూలిపోవడంతో నిర్మాణపనుల్లో నాణ్యతను శంకించేపరిస్థితి ఏర్పడింది. ఈసందర్భంగా అధికారులు చర్యలు షురూచేసారు. గ్రామీణ జలనవరుల శాఖకు సంబంధించి 16 మంది ఇంజనీర్లను సస్పెండ్ చేసారు. బీహార్ డెవలప్‌మెంట్ కార్యదర్శిచైతన్య ప్రసాద్‌మాట్లాడుతూ ప్రభుత్వం ఈ వంతెనుల కూలిపోతున్న సంఘటనలు తీవ్రంగా పరిగణిస్తోందని వంతెనల నిర్మాణంలో లోపాలకు కాంట్రాక్టర్లదే బాధ్యత అని ఆయన అన్నారు. వారిని అందరినీ గుర్తించి ఈ నాణ్యతకు వారే బాధ్యులుగా నమోదు చేస్తామన్నారు. సారన జిల్లాలో ముందురోజే మరో బ్రిడ్జి కూలిపోయింది. కేవలం 24 గంటల వ్యవధిలోనే సారన్‌జిల్లాలో మూడు వంతెనలు కూలిపోవడంపై బీహార్‌ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. సివాన్, సారన్, మధుబని, ఆరారియా, తూర్పు చంపారన్; కషన్‌గంజ్ జిల్లాలో ఈ మొత్తం వంతెనలు కూలిపోయాయి. ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఈ సంఘటనలపై అధికారులతో సమీక్ష నిర్వహించి రాష్ట్రంలో ఉన్న మొత్తం పాత వంతెనలను సర్వేచేసి తక్షణ మరమ్మతులు నిర్వహించాలని ఆదేశించారు. పక్షంరోజుల్లోనే పది వంతెనలు కూలిపోవడంతో ఇక వంతెనలపై నుంచి వెళ్లాలంటేనే ప్రాణాలు అరచేత పట్టుకుని వెళ్లాల్సివస్తోందని బిజెపి నాయకులు ఆందోళన వ్యక్తంచేసారు. గతనెల 18వ తేదీనుంచి నేటివరకూ మొత్తం 12 వంతెనలు కూలిపోయాయి. అటుప్రధాని నరేంద్రమోడీ, ఇటు ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ఇద్దరూ కూడా మౌనంగానే ఉన్నారని సుపరిపాలన సందేశం ఏమయింది? అవినీతి రహిత ప్రభుత్వం ఇదేనా? అంటూ ఆర్జేడి అధినేత తేజస్వియాదవ్ సోషల్‌మీడియా ఎక్స్‌లో పోస్టుచేసారు. ఈ వంతెనలు కూలిపోతున్న సంఘటనలు చూస్తుంటే బీహార్‌లో అవినీతి ఏస్థాయిలో కొనసాగుతున్నదో తెలిసిపోతున్నదన్నారు. బీహార్ రోడ్ల నిర్మాణ శాఖ వంతెనల నిర్వహణ ప్రణాళికను రూపొందించింది. అంతేకాకుండా గ్రామీణ పనులశాఖ ఈ ప్రణాళికను ఖరారుచేస్తే ఇక వంతెనల మరమ్మతులు ప్రారంభిస్తామని చెపుతోంది. గ్రామీణ పనులశాఖ మంత్రి అశోక్‌చౌదరి తేజస్విపై ప్రతి విమర్శలు చేస్తూ 15 నెలలపాటు ఈ పోర్టుఫోలియో నిర్వహించినసమయంలో ఏంచేసారని విమర్శించారు. ఆర్జేడి నేత తేజస్వి 15నెలలపాటు ఈ మంత్రిత్వశాఖ నిర్వహించినట్లు మరిచిపో కూడదని,మహాఘటబంధన్ ప్రభుత్వంలో ఆయనే ఈశాఖకు మంత్రి అని అప్పుడు ఏంచేసారని, ఆర్జేడి ఆధ్వర్యంలోని బీహార్ ప్రభుత్వం ఈ నిర్మాణ లోపాలకు బాధ్యత వహించాలని చౌదరి తేజస్వి విమర్శలను తిప్పికొట్టారు.

# యుకె ఎన్నికల్లో తెలుగువారి ఓటమి

**లండన్, జులై 5:** బ్రిటన్ పార్లమెంట్ ఎన్నికల్లో లేబర్ పార్టీ అఖండ విజయం సాధించింది. ప్రస్తుత ప్రధాని రిషి సునాక్ నేతృత్వంలోని కన్జర్వేటివ్ పార్టీని గద్దెదించి 14 ఏళ్ల తర్వాత అధికారం చేజిక్కించుకుంది. అయితే ఈ ఎన్నికల బరిలో నిలిచిన పలువురు భారత సంతతి అభ్యర్థులకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. ముఖ్యంగా తెలుగు వ్యక్తులిద్దరూ ఓటమిపాలవడం గమనార్హం. అంతర్జాతీయ వక్తగా, రచయితగా పేరొందిన ఉదయ్ నాగరాజు ఈ ఎన్నికల్లో లేబర్ పార్టీ తరఫున నార్త్ బెడ్‌ఫోర్డ్‌షైర్ స్థానం పోటీ చేశారు. తాజాగా వెలువడిన ఫలితాల్లో ఆయన ఓడిపోయారు. ఈ స్థానంలో కన్జర్వేటివ్ పార్టీకి చెందిన రిచర్డ్ ఫుల్లర్ 19,981 ఓట్లతో విజయం సాధించగా, నాగరాజు 14,567 ఓట్లతో రెండవ స్థానానికి పరిమితమయ్యారు. ఈయన స్వస్థలం తెలంగాణలోని సిద్ధిపేట జిల్లా కోహెడ మండలంలోని శనిగరం. యుకెలోని ప్రఖ్యాత యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ లండన్‌లో పాలనా శాస్త్రంలో పిజి పూర్తి చేశారు. భారత మాజీ ప్రధాని పివి



నరసింహారావుకు ఈయన బంధువు. తెలుగు సంతతి చెందిన మరో వ్యక్తి చంద్ర కన్నెగంటి కూడా ఓటమిపాలయ్యారు. ఈయన కన్జర్వేటివ్ పార్టీ తరఫున స్టోక్ ఆన్ ట్రెంట్ సెంట్రల్ స్థానం నుంచి పోటీ చేశారు. ఫలితాల్లో చంద్ర 6,221 ఓట్లతో మూడో స్థానానికి పరిమితమయ్యారు. ఇక్కడ లేబర్ పార్టీకి చెందిన గారెత్ స్నెల్ విజయం సాధించారు. నిజామాబాద్ జిల్లా కోటగిరికి చెందిన చంద్ర చదువు పూర్తయిన తర్వాత లండన్ వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. జనరల్ ప్రాక్టీషనర్‌గా సేవలందిస్తూనే రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. స్టోక్ ఆన్ ట్రెంట్ నగరంలో రెండుసార్లు కౌన్సిలర్‌గా, ఒకసారి మేయర్ గానూ పనిచేశారు.

# సరోగసీ తల్లులకు 180 రోజుల ప్రసూతి సెలవు ఇవ్వాల్సిందే: ఒడిశా హైకోర్టు

**భువనేశ్వర్,జులై 5:** కృత్రిమపద్ధతుల్లో బిడ్డలకు జన్మనిచ్చిన తల్లులు కూడా ప్రసూతి శెలవులకు అర్హులేనని ప్రసూతి శెలవులతోపాటు ఇతర అందరు మహిళలకు ఇస్తున్న ప్రయోజనాలు వీరికి కూడా వర్తిస్తాయని ఒడిశా హైకోర్టు తీర్పు చెప్పింది. జస్టిస్ ఎస్‌కె పాణిగ్రాహి ఆధ్వర్యంలోని సింగిల్‌బెంచ్ గతనెల 25వ తేదీ ఈతీర్పు చెప్పింది. సుప్రియా జెనా అనే ఒడిశా ఆర్థికసేవల అధికారి 2020లో ఈ పిటిషన్ దాఖలు చేసారు. కృత్రిమ గర్భంతో జెనా తల్లి అయ్యారు. అయితే ఆమెకు 180 రోజులప్రసూతి శెలవును ప్రభుత్వం తిరస్కరించింది.దీనితో ఆమె ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ఒడిశా హైకోర్టులో పిటిషన్ దాఖలుచేసారు. ప్రసవించిన బిడ్డ ఒక ఏడాది వయసు వచ్చేంతవరకూ ప్రసూతిశెలవుతోపాటే ఇతర మహిళలకు ఇచ్చే సదుపాయాలు కృత్రిమగర్భంతో పిల్లలకు జన్మనిచ్చిన తల్లులకు కూడా వర్తిస్తాయని చెప్పింది.సహజ గర్భధారణతో మాతృమూర్తులయిన మహిళలతోపాటే వీరికి సైతం అవే సమాన సదుపాయాలు వర్తింపచేయాలని ఆదేశించారు. అయితే దత్తత తీసుకున్న పసికందు ఏడాది వయసు వచ్చే వరకూ కూడా తల్లులకు 180 రోజుల ప్రసూ తిశెలవు సదుపాయం ఉంది. కృత్రిమగర్భ ధారణలోనే ఈ సదుపాయం లేకపోవడంతో జెనా ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. దత్తత తీసుకున్న తల్లులకు ప్రసూతి శెలవులు ఇవ్వగా లేనిది భర్త సెమనుతోనే కృత్రిమ పిండం తయారుచేసి ఆ పిండాన్నే తల్లి గర్భంలోకి ప్రవే శపెట్టే విధానంతో తల్లి అయిన వారికి ఈశెలవు ఎందుకు ఇవ్వకూడదని హైకోర్టు అభిప్రాయ పడింది. అందువల్లనే సరోగసీ ద్వారా పిల్లల్ని కన్న తల్లులకు సైతం 180 రోజులప్రసూతి శెలవులు ఇవ్వాలని ఆదేశించింది. అంతేకాకుండా పిటిషనర్ సుప్రియా జెనాకు 180 రోజుల ప్రసూతి శెలవును ఉత్తర్వులు వెలువడిన మూడు




నెలల్లోపు శెలవు మంజూరు చేయాలని ఆదేశించింది. అంతేకాకుండా సంబంధిత శాఖ ఇకపై సరోగసి తల్లులకు కూడా ప్రసూతి శెలవులు మంజూరయ్యేవిధంగా తమ నియమనిబంధనలను మార్చాలని సూచించింది. అలాగే శెలవుతో పాటు అన్ని ప్రయోజనాలను సరోగసీ తల్లులకు వర్తింపచేయాలని ఒడిశా హైకోర్టు ఆదేశించింది.

## ఘనంగా వంగవీటి రంగా జయంతి..



నక్కపల్లి, జులై 05,, ప్రభాతవార్త

పేదల పెన్నిధి కాపు ఉద్యమ నేత వంగవీటి మోహన్ రంగ 77వ జన్మదిన వేడుకలు గురువారం నక్కపల్లి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన సేవలను సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీసం రామకృష్ణ, కొప్పిశెట్టి వెంకటేష్, కోసూరి శ్రీనివాసరావు, మీగడ సత్యనారాయణమూర్తి, ముద్ద త్రినాథ్ ,ముద్ద శ్రీనివాసరావు, కెవి సత్యనారాయణ, అడ్డూరు భూషణం, అడ్డూరు లోవరాజు, చిన్న, అల్లాడ రాము తోపాటు పలువురు కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## 75 స్వయం సహాయక సంఘాలకు రూ.మూడు కోట్ల ఆర్థిక సాయం

### - జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్



పాడేరు, జులై 05, ప్రభాతవార్త

: శుక్రవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన మీకోసం (ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ) కార్యక్రమంలో భాగంగా యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో పాడేరు మండలంలోని 75 స్వయం సహాయక సంఘాల ప్రతినిధులకు మూడు కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ చెక్కు రూపంలో అందించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల ప్రతినిధులతో మాట్లాడిన కలెక్టర్ వారు ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొనే తీరును ఆరా తీసారు. ప్రతినిధులు స్పందిస్తూ కూరగాయల, చిల్లర సరుకుల, బట్టల వ్యాపారాలు చేసుకుంటామని వివరించారు. మరికొందరు వారపు సంతలలో అవసరమైన నిత్యావసర సరుకులు అమ్ముతామని చెప్పారు. గిరిప్రజలకు ఆర్థిక, ఆరోగ్య అక్షరాస్యతపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ వారపు సంతలలో దళారులు నాణ్యత లేని సరుకులు, కల్తీ సరుకులు అధిక ధరలకు అమ్ముతు గిరిజన వినియోగదారులను మోషం చేస్తున్నట్లు గుర్తించామని, స్వయం సహాయక సంఘాల ద్వారా మంచి నాణ్యతతో కూడిన కల్తీ లేని సరుకులు అమ్మితే స్వయం సంఘాలు బలోపేతం అవుతాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కల్తీ వ్యాపారాలపై ఉక్కు పాదం మోపాల్సిన ఆవసరం ఉందన్నారు. పౌరసరఫరాల శాఖ విజిలెన్సు అధికారులు, ఆహార కల్తీ నియంత్రణ అధికారులు పంచాయతి కార్యదర్శులతో బృందాలు ఏర్పాటు చేసి అటువంటి షాపులపై దాడులు నిర్వహింపజేసి తగు చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డిని ఆదేశించారు. అదేవిధంగా ఆయా సంతలలో స్వయం సహాయక సంఘాలకు కొన్ని షాపులు కేటాయించి వారిని ప్రోత్సహించాలని ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్ ను ఆదేశించారు. పంచాయతీ తరుపున వ్యాపారుల నుండి అధిక మొత్తాలు సేకరించి పంచాయతీలకు చెల్లించకుండా దళారులు తీసుకుంటూ పంచాయతి ఆదాయానికి గండి కొడుతున్నట్లు కూడా తన దృష్టికి వచ్చిందని, ఇటువంటి సంఘటనలు జరగకుండా పక్కా నిఘా ఏర్పాటు చేయాలని, స్వయ0 సహాయక సంఘాలకు అండగా నిలవాలని కలెక్టర్ సూచించారు. స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు ఏర్పాటు చేసిన షాపుల వద్ద ధరల పట్టికతో పాటు కల్తీ లేని నాణ్యమైన వస్తువులు అమ్ముతున్నట్లు తెలియజేసే బోర్డులు ఏర్పాటు చేయాలని, క్రమంగా గిరి ప్రజలను ఆర్థిక, ఆరోగ్య అక్షరాస్యత వైపు మళ్ళించాలని కలెక్టర్ వివరించారు.

**టెంకలబంద గ్రామస్తులను అభినంది0చిన కలెక్టర్**

అనంతగిరి మండలం కివర్ల పంచాయతి ఫరిదిలోగల టెంకలబందకు చెందిన గోవింద్ ఆధ్వర్యంలో కొంతమంది గ్రామస్తులు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ను కలసి వారి గ్రామంలో చిన్నారులు సరైన తరగతి గది లేక ఇబ్బందులు పడుతున్నారని, వారి సౌకర్యార్ధం శ్రమ దానం చేసి ఒక షెడ్ నిర్మించామని కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. గ్రామస్తుల చర్యను కలెక్టర్ అభినందించారు. ఈ నేపథ్యమలో ఆ పాటశాల ప్రారంభానికి కలెక్టర్, పిఒ లను గ్రామస్తులు ఆహ్వానించగా కలెక్టర్ తన సమ్మతిని తెలిపారు.

## కియా కంపెనీలో ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానం

### జిల్లా నైపుణాభివృద్ధి అధికారి జి. ప్రశాంత్ కుమార్:

పాడేరు, జులై 05, ప్రభాతవార్త

ఆంధ్ర ప్రదేశ్ నైపుణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కియా కార్ల కంపెనీలో ఉద్యోగాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని జిల్లా నైపుణాభివృద్ధి అధికారి జి. ప్రశాంత్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. అభ్యర్థులు 18 నుండి 25 సంత్సరాల వయస్సు కలిగి ఉండాలన్నారు. అభ్యర్థులు డిప్లమో, బిటెక్ విద్యార్హత కలిగి ఉండాలని చెప్పారు. పురుషులు మాత్రమే దరఖాస్తు చేయాలని పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు రూ.17500 నెలకు జీతం చెల్లిస్తారని చెప్పారు. అనంతపురం జిల్లా పెనుగొండలో శిక్షణ అందిస్తారని అనంతరం ఉద్యోగాలలో నియమిస్తారని అన్నారు. పూర్తి వివరాలకు 63046 34447, లేదా 93963 38105 ఫోన్నంబర్లలో సంప్రదించాలని సూచించారు. డిప్లమో, బి.టెక్ అన్ని బ్రాంచీల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. నిరుద్యోగ యువత ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ప్రకృతి వ్యవసాయఉద్యోగుల వేతన బకాయిలు తక్షణం చెల్లించండి



పాడేరు, జులై 05, ప్రభాతవార్త

ప్రకృతి వ్యవసాయ ఉద్యోగుల సంఘం (సిఐటియు) డిమాండ్ ఈ మేరకు శుక్రవారం ఉద్యోగులు న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని పాడేరు పీఎంఆర్సి కార్యాలయం నుండి ఐటీడీఏ వరకు ర్యాలీ నిర్వహించి ఐ టి డి ఏ ముందు ధర్నా నిర్వహించారు అనంతరం జాయింట్ కలెక్టర్ గారికి డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ ఉద్యోగుల గ్రామల్లో క్షేత్రస్థాయిలో రైతులకు అనేక సేవలు అందిస్తున్నారని కానీ ప్రభుత్వం అధికారులు సకాలంలో వేతనాలు ఇవ్వకుండా 17 నెలలు బకాయిలు పెట్టడం ఎంతవరకు సమంజస్యమని అన్నారు తక్షణం బకాయిలు చెల్లించి సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు రోజురోజుకు ధరల పెరుగుతున్న వేతనాలు అంతంత మాత్రమే చెల్లిస్తున్నారని చట్ట ప్రకారం కనీస వేతనం 26000 చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలని వేతనాల్లో కోతల విధించరాదని తెలిపారు సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కొంపల్ల సన్యాసిరావు తెలిపారు సోమవారం జాయింట్ కలెక్టర్ తో సంబంధిత అధికారులతో చర్చించి సమస్య పరిష్కరిస్తామని జాయింట్ కలెక్టర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్ అప్పారావు, వి సరస్వతి, అంబీరి చిట్టిబాబు, కూడా వెంకట్రావు, దీసరి సత్య రావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ గల క్రీడాకారులకు పద్మఅవార్డులకు ధరఖాస్తుల ఆహ్వానం

పాడేరు, జులై 05, ప్రభాతవార్త

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం కేంద్రప్రభుత్వం ద్వారా అందించే పద్మ అవార్డులు 2025వ సంవత్స రానికి కేంద్రప్రభుత్వం పద్మా పురస్కా రాలను అంతర్జాతీయ క్రీడలలో ప్రత్యే కంగా ప్రతిభ కనబరిచిన పాటవాలను ప్రదర్శించిన అల్లూరి సీతారామరాజు జిల్లా లోని అర్హత గల క్రీడాకారులందరూ దరఖాస్తు చేసుకోవాలని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పి. జగన్మో హన రావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఏడాది ఆగస్టు నెలలో నిర్వ హించనున్న స్వా తంత్ర్య దిన వేడుకల లో భారత ప్రభుత్వం క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి పద్మ భూషణ్, పద్మ విభూషణ్, పద్మ శ్రీ పురస్కా రాలను అందించనున్నట్లు దని ఆయన తెలిపారు. కావున అర్హులైన క్రీడా కారులు ధరఖాస్తులు చేసుకోవాలని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి జగన్ మోహన్ రావు తెలిపారు. అంతర్జాతీయ క్రీడాపోటీలలో పతకాలు సాధించిన వారు వెబ్ సైట్ www.padmaawards.gov.in ద్వా రా ధరఖాస్తులను పొందవచ్చన్నారు. క్రీడాకారులు వ్య క్తిగతం ధరఖాస్తు చేసుకొని వాటి వివరాలను విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ మెయిల్ అడ్రస్ sportsinap@gmail.com ఆగస్టు 1వ తేదీ సాయంత్రం or incentives.schmes@mail.com 5 గంటల లోపు పంపించవలసిందని ఆయన సూచించారు. మరిన్ని పూర్తి వివరాలకు 90002 74225 సంప్రదించవచ్చని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి జిల్లాక్రీడా ప్రాధికార సంస్థ అధికారి జగన్ మోహన్ రావు కోరారు.

## మహోన్నత శక్తి అల్లూరి సీతారామరాజు



గాజువాక జులై 05, ప్రభాతవార్త

మహోన్నత శక్తి, బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన స్వాతంత్ర పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు అని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహించిన అల్లూరి జయంతి సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా మాట్లాడుతూ– కేవలం 27 ఏళ్ల వయస్సులోనే నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులు అయిన గిరిజనులతో, పరిమిత వనరులతో బ్రిటిష్ వారిని ఎదిరించిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అని ఆమె అన్నారు. జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి డి. అనసూయ దేవి, విద్యార్థినులు మాట్లాడారు. అనంతరం అల్లూరి సీతారామరాజు పై క్విజ్ పోటీని నిర్వహించారు, వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## వరద సహాయక చర్యల్లో అధికారులు ఆదర్శంగా నిలవాలి

### జడ్.పి.టి.సి వాళ్ల రంగారెడ్డి సూచన



వి.ఆర్.పురం, జులై 05, ప్రభాతవార్త

గోదావరి వరద ముంపు గ్రామాల్లో వరద సహాయక చర్యల్లో పాల్గొనే అధికారులు ప్రభుత్వానికి ఎక్కడా చెడ్డపేరు రానియకుండా, ప్రజలకు సేవచేసే ఇతరులకు ఆదర్శంగా నిలవాలని, జడ్.పి.టి.సి వాళ్ళ రంగారెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలోని తమ్మిలేరు గ్రామ పంచాయతీ పరిధిలోని పోచవరం గ్రామంలో,సర్పంచ్ అందెల సీతారామ రెడ్డి అధ్యక్షతన తహశీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. వరదల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని గ్రామస్తులకు సూచించారు. సహాయక చర్యల విషయంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్తుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకున్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ ఫణీంద్ర, ఆరోఐ మడకం రామకృష్ణ, వి.ఆర్.ఒ జి.రామిరెడ్డి,తదితర సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధిలో కలెక్టర్ రవి పట్టన్ శెట్టి కృషి మరువలేనిది



అనకాపల్లి, జులై 05, ప్రభాతవార్త

నూతన జిల్లాగా ఏర్పడిన తరువాత మొదటి జిల్లా కలెక్టరుగా బాధ్యతలు స్వీకరించిన రవి పట్టన్ శెట్టి జిల్లాకు అందించిన సేవలు మరువలేనివని జిల్లాకు మొదటి మహిళా కలెక్టరుగా నేడు బాధ్యతలు స్వీకరించిన విజయ కృష్ణన్ అన్నారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టరు కార్యాలయంలో కలెక్టరు ఛాంబర్ లో కలెక్టరుగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం, జిల్లా అధికారులు రవి పట్టన్ శెట్టికి ఏర్పాటు చేసిన వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయ కృష్ణన్ మాట్లాడుతూ 2013 సంవత్సరంలో ఐ.ఎ.ఎస్. అకాడమీలో తన సోదర సమానుడైన రవి పట్టన్ శెట్టి తో కలసి ట్రైనింగ్ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. అనకాపల్లి జిల్లా అభివృద్ధిలో, పరిపాలనా నిర్ణయాలలో తన యొక్క మార్క్ ను రవి పట్టన్ శెట్టి చూపించారని కొనియాడారు. గతంలో తాను బాపట్ల జిల్లా కలెక్టరుగా పని చేసానని తెలిపారు. జిల్లా అధికారుల సూచనలు సలహాలతో జిల్లా అభివృద్ధికి మరింత కృషి చేస్తానని తెలిపారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె.మురళీకృష్ణ మాట్లాడుతూ తాను అనకాపల్లి జిల్లాలో బాధ్యతలు నిర్వహిస్తున్న సమయంలో అనేక సూచనలు సలహాలు జిల్లా కలెక్టరుగా అందించే వారని, వారి సూచనలు సలహాల మేరకు జిల్లాలో శాంతిభద్రతలు, ఎన్నికల నిర్వహణ సజావుగా నిర్వహించగలిగామని తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టరు యం. జాహ్నవి మాట్లాడుతూ తన విధి నిర్వహణలో ఎన్నో చక్కని సలహాలు సూచనలు అందిస్తూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ల్యాండ్ రీసర్వే, డాటెడ్ ల్యాండ్స్, 22ఎ తదితర భూ సమస్యల పరిష్కారానికై వెన్నంటి నడిపించారని కొనియాడారు. పలువురు జిల్లా అధికారులు రవి పట్టన్ శెట్టి, ఐ.ఎ.ఎస్. వారి సేవలను, వారితో కలసి నిర్వహించిన విధులు గురించి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. రవి పట్టన్ శెట్టి మాట్లాడుతూ ప్రభుత్వ విధి నిర్వహణలో బదిలీలు సర్వ సాధారణమని, అనకాపల్లి జిల్లా కొత్తగా ఏర్పడిన సమయంలో కనీస వసతుల కల్పనకై కృషి చేశానన్నారు. జిల్లా ను అభివృద్ధి పథంలో నడిపేందుకు, అదే విధంగా జిల్లాను ఉన్నత స్థానంలోకి తీసుకు వెళ్లేందుకు సహకరించిన జిల్లా అధికారులందరకీ కృతజ్ఞతలు తెలిపారు. అనకాపల్లి జిల్లాను తన జీవితంలో మరిచిపోలేనని, ఇక్కడ పని చేయడం ఎంతో సంతృప్తినిచ్చిందని అన్నారు. చివరగా జిల్లా అధికారులు రవి పట్టన్ శెట్టిని ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.

## రైడ్ అండ్ రైజ్ స్కూల్ ఆదర్శనీయం : కొప్పిశెట్టి వెంకటేష్



నక్కపల్లి, జులై 05,, ప్రభాతవార్త

నక్కపల్లి: మండలం లోని రేబాక గ్రామంలో గల కేరళ యాజమాన్యం వారు నడుపుతున్న రైడ్ అండ్ రైజ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ను మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ సందర్శించి,స్కూల్లో పిల్లల విద్యాబోధన, కనీస సౌకర్యాలు టీచర్లు పనితీరును వారు స్వయంగా చూసి ఆనందపడ్డారు.ఇంకా ఆ స్కూల్ లో తల్లితండ్రులు లేని పిల్లలకు ఉచిత విద్యను అందిస్తున్న కరస్పాండెంట్ వి.బి.అవినాష్ ను ప్రిన్సిపాల్ హనీ అవినాష్ లను అభినందించి ఇరువురిని సన్మానించారు .మారుమూల ప్రాంతాల్లో స్కూల్ నిర్వహించాలనే ఆలోచన రావడం మీ గొప్ప మనస్తత్వాన్ని తెలియజేస్తు%శీ%దని వారు కొనియాడారు.విద్యాదానం అన్ని%శీ%టిలో గొప్పదని భవిష్యత్లో మీరు ఇలాంటి కార్యక్రమాలు బాగా చేయాలని అది మీ స్కూల్ అభివృద్ధికి తోడ్పాటు అవుతుందని. మారుమూల ప్రాంతాల్లో మీ స్కూల్ అన్ని స్కూల్స్ కి ఆదర్శనీయం కావాలని ఆకాంక్షించారు.ఆయన వెంట మారుమూల గ్రామాల కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు,ఐటీడీపీ ఇంచార్జిలు పాల్గొన్నారు.

## పైనాపిల్ కు గిరాకీ



దుంబ్రిగుడ రూరల్ జులై 05, ప్రభాతవార్త

మండలంలోని కోల్లాపూట్టు పంచాయతీ గిరిజన రైతులు పండించిన పైనాపిల్కు శుక్రవారం వారపు సంతలో గిరాకీ ఏర్పడింది. మైదాన ప్రాంతం నుంచి, ఒడిస్సా ప్రాంతం నుంచి ఫైన్ ఆపిల్ కొనుగోలు ఎందుకు వ్యాపారులు అధిక సంఖ్యలో వచ్చి పైనాపిల్ కొనుగోలు చేయడంతో గిరాకీ ఏర్పడి ఫోటో పుట్టిన కొనుగోలు చేశారు. ఒక్కొక్క ఫైన్ ఆపిల్ సైజును బట్టి రూ, 20 నుంచి రూ, 30 వరకు కొనుగోలు చేశారు. దీంతో తమకు మంచి ఆదాయం వచ్చిందని గిరిజన రైతులు సంతోషం వ్యక్తం చేస్తారు.

## నేడు పెంపుడు కుక్కలకు ఉచిత వ్యాక్సినేషన్



దుంబ్రిగుడ రూరల్ జులై 05, ప్రభాతవార్త

ప్రపంచ జునోసిస్ దినోత్సవ సందర్భంగా పెంపుడు కుక్కలకు ఉచిత టీకల కార్యక్రమం నేడు దుంబ్రగూడ మండల కేంద్రంలో పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో పీకల కార్యక్రమం నిర్వహిస్తున్నమని పశువు సవర్ధక శాఖ వైద్యాధికారి రాజశ్రీ శుక్రవారం ప్రకటనలు తెలిపారు. ఈ సందర్భంగా మీ మాట్లాడుతూ కుక్కలు ఉన్న యాజమాన్యం గమనించి ఉచిత టీకలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు.

## రక్తనాళాల ఉచిత వైద్యనికి 24 మంది తరలింపు



చింతూరు, జులై 05, ప్రభాతవార్త

రక్తనాళాలకు సంబంధించిన వ్యాధులతో బాధపడే 24 మందిని గురువారం హైదరాబాద్ తరలించినట్లు ఐటిడిఏ అధికారులు ఒక ప్రకటన తెలిపారు. చింతూరు ఐటీడీఏ, హైదరాబాదుకు చెందిన ఏషియన్ వాస్కులర్ ఆసుపత్రి వారు ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో మొత్తం 40 మందికి ఆపరేషన్అవసరం అవుతాయని గుర్తించారు. ఏపీ ఆరోగ్య శ్రీ ద్వారా,ఉచిత ఆపరేషన్లు ఉచిత ట్రాన్స్పోర్ట్, భోజన సౌకర్యాలు కల్పించి బాధితులకు ఆపరేషన్ చేయుచుటకు చర్యలు తీసుకున్నారు. చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పుల్లయ్య ప్రత్యేక చొరవ తీసుకుని బాధితులకు ఆపరేషన్లు చేయించనున్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత : కేఎన్ఆర్



గాజువాక, జులై 05, ప్రభాతవార్త

గంగవరం వార్డు అధ్యక్షులు పేర్ల అప్పారావు ఆధ్వర్యంలో అమ్మ పేరుతో మొక్క నాటే కార్యక్రమం శుక్రవారం పెదగంట్యాడ గొడ్డువానిపాలెం ప్రాథమిక పాఠశాల ఆవరణలో జరిగింది. ముఖ్య అతిథిగా వార్డు కార్పొరేటర్ దల్లి గోవింద్, బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. ప్రధాని మోదీ పిలుపు మేరకు ఉద్యమంలా మొక్కలు నాటే కార్యక్రమం దేశవ్యాప్తంగా జరుగుతుందని నరసింగరావు అన్నారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని దల్లి గోవిందు గుర్తు చేసారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు పి నాగేశ్వరరావు , రంగనాయకులు , స్కూలు హెచ్.ఎమ్ తాతబాబు ,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జీకేవీధిలో కూటమి నాయకుల సమావేశం

### ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పని చేయాలి : తెదేపా మండల అధ్యక్షుడు రమేష్



గూడెం కొత్తవీధి, జులై 05, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారంగా ప్రతి ఒక్క ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పనిచేయాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ముక్కలి రమేష్ అన్నారు. శుక్రవారం స్థానిక కళ్యాణ మండపంలో ఎన్డీఏ కూటమి నాయకుల సమావేశం ఆయన అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి తరపున మండలంలో నూతన కమిటీని ఏర్పాటు చేసి మండలంలో సమస్యలపై దృష్టి సారించేందుకు తాము సిద్ధమవుతున్నట్లు పది రోజులలో నూతన కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు బోండ్ల చిరంజీవి, జనసేన ఉపాధ్యక్షులు బత్తుల సిద్ధార్థ మార్క్, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పొత్తూరు కొండలరావు, మాజీ జెడ్పిటిసి గంట నలిని కృష్ణ, ముర్ల కోటేశ్వరరావు టిడిపి జనసేన బిజెపి క్లస్టర్ ఇన్చార్జీలు, బూత్ కన్వీనర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎఎన్ఎం ఉద్యోగుల సమస్యని పరిష్కరించిన శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు



పాడేరు, జులై 05, ప్రభాతవార్త

ఎఎన్ఎం ఉద్యోగాలు చేస్తూ 2022 నుండీ 2024 రెండు సంవత్సరాలు విజయనగరంలో జిఎన్ఎం ట్రైనింగ్ తీసుకొని రెండు సంవత్సరాలు ట్రైనింగ్ పూర్తి అయినప్పటికీ 21 మంది ఎదవిధిగా వారు ఉద్యోగ స్థలాలకు జారీ చెయ్యలేదని శాసన సభ్యులకు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం ఇచ్చారు, తక్షణమే ఎమ్మెల్యే ఫోన్ సమాచారం ద్వారా రీజనల్ జాయింట్ డైరెక్టర్ (ఆర్జెడి) ఫోన్ చేసి ట్రైనింగ్ పూర్తి చేసుకుని విడుదలైన 21 మందిని తక్షణమే యధావిధిగా వారియొక్క స్థలాలకు కేటాయించాలని కోరారు, ఆర్జెడి స్పందించి వారిని యధావిధిగా స్థలాలని విధుల్లోకి తీసుకుంటానని అన్నారు, ఎఎన్ఎం ఉద్యోగులు శాసనసభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు,

## అమరావతి నిర్మాణానికి ఒక్క అడుగు... - హోంమంత్రి అనిత



నక్కపల్లి, జులై 05,, ప్రభాతవార్త

రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితమ్మ ు కలుసుకోవటానికి వచ్చే నాయకులు, కార్యకర్తలు, అధికారులు శ్రేయోభిలాషులకు మనవి ఒక పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన ఆశయం అమరావతి రాజధాని అందుకోసం అందరం చేయి చేయి కలిపి మన రాజధాని నిర్మించుకుందామని మనకున్న ధనాన్ని వృధా చేసుకోవద్దని ఆమె పిలుపునిస్తూ తనను కలిసే సమయంలో పూల బొకేలు, శాలువాలకు మీ ధనం వృధా చేయవద్దు వాటిని తీసుకురావద్దని చెబుతూ మన అమరావతి అభివృద్ధికి మీవంతు సాయం చేయండి సూచించారు. 'నా ఇటుక–నా అమరావతి' అదే నాకు మీరు ఇచ్చే గొప్ప అభినందన – గౌరవం అందరూ ముందడుగు వేయాలని కోరారు.

## పర్యాటక ప్రాంతాల్లో ప్లాస్టిక్ నియంత్రణకు చర్యలు

### పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి సారించండి ..అందరూ ఆస్తి పన్ను కట్టాల్సిందే - జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్



పాడేరు, జులై 05, ప్రభాతవార్త

పర్యాటక ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా చేపట్టడంతో పాటు ప్లాస్టిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పంచాయతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో పర్యాటక, పంచాయతి శాఖల అధికారులు, అరకు, అనంతగిరి మండలాల పర్యాటక ప్రాంతాల పంచాయతీల సర్పంచ్ లతో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ, పారిశుధ్య కార్మికులకు డ్రెస్, గ్లౌస్, బూట్లు, హెల్మెట్ లాంటి అవసరమైన వస్తువులు సరఫరా చేయాలని సూచించారు. అరకులో ఒక్క జేసిబి మాత్రమె ఉన్నందున, స్కిల్డ్ లేబర్ దొరకనందున ఇబ్బందులున్నాయని డివిజినల్ పంచాయతి అధికారి వి.ఎస్.కుమార్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా మరో జేసిబి కొనుగోలుకు ప్రతిపాదనలు పంపిస్తే ఎంపి ల్యాడ్ నుండి ప్రతిపాదించటానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు పర్యాటక అభివృద్ధి గురించి కొన్ని ప్రతిపాదనలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వాటిలో మాడగడ వ్యూ పాయింట్ వద్ద రూ. 25కోట్లతో టిటిడి అధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణం ఉందని, రైతులు కూడా 25ఎకరాల డి.పట్టా భూములు దానంగా ఇవ్వటానికి అంగీకరించారని, కొన్ని కారాణాల వల్ల ఆగిపోయినందున దానిపై ద్రుష్టి పెట్టాలని కోరారు. గాలికొండ వ్యూ పాయింట్ దగ్గర ఎత్తైన కొండపైకి రహదారి నిర్మాణానికి రూ.14 కోట్లతో శాంక్షన్ ఐనప్పటికీ ఆగిపోయిందని, చొంపి లో రామానాయుడు స్టూడియోకి ప్రతిపాదించి ఆగిపోయినందున అక్కడ వంద అడుగుల ఆంజనేయ విగ్రహం ఏర్పాటు చేసి సంజీవని పార్కు ఏర్పాటు చేస్తే బాగుంటుందని, పద్మాపురం గార్డెన్స్ వద్ద గల చెరువులో బోటింగ్ ఏర్పాటు చేయాలని, పెదలబుడు పంచాయతిని ప్రస్తుత ముఖ్యమంత్రి అప్పట్లో దత్తత తీసుకున్నారని, కొన్ని ప్రతిపాదనలు పెండింగ్ లో ఉన్నాయని, అరకు నుండి పెదలబుడు గిరిగ్రామ దర్శినికి మినీ బస్సులు ఏర్పాటు చేస్తే పర్యాటకులు పెరుగుతారని కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. పద్మాపురం గార్డెన్స్ దగ్గరలో గల రణజిల్లెడ వాటర్ ఫాల్ కు చెక్ డ్యాం నిర్మిస్తే కొన్ని పంచాయతీలకు త్రాగు నీటితో పాటు సాగు నీరు లభ్యం అవుతుందని, కటిక జలపాతానికి రహదారి నిర్మించాలని, పర్యాటక ప్రాంతాల వద్ద డస్ట్ బిన్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో పర్యాటక శాఖ ప్రాంతీయ సంచాలకులు శ్రీనివాస ఫణి, పర్యాటక అధికారి దాసు, జిల్లా పంచాయతి అధికారి కొండల రావు, డివిజినల్ పంచాయతి అధికారి వి.ఎస్. కుమార్, పెదలబుడు, పద్మాపురం, మాడగడ, సుంకరమెట్ట పంచాయతీల సర్పంచులు పి. దాసుబాబు, పి. సుష్మిత, ఎం.జ్యోతి, చినబాబు పాల్గొన్నారు.

## ఈనెల 8న ఇసుక విక్రయాలు ప్రారంభం: అందుబాటులో 1లక్ష 66 వేల టన్నుల ఇసుక

### కొత్త ఇసుక పాలసీ అమలు జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్:



పాడేరు, జులై 05, ప్రభాతవార్త

ఈనెల 8వ తేదీన ఇసుక విక్రయాలు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ నుండి ఐటిడ ఏ ప్రాజెక్టు అధికారులు, రవాణా శాఖ అధికారులు, గనులు భూర్భ శాఖ అధికారులతో జిల్లా స్థాయి సమావేశాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతూరు డివిజన్ గుండాల –1 రీచ్ వద్ద 87,800 టన్నులు, గుండాల –2 రీచ్ లో 79,026 టన్నుల ఇసుక అందుబాటులో ఉందన్నారు. సీనరేజ్ టన్నుకు రూ.88 మాత్రమేనని మిగిలినవి లోడింగ్, పరిపాలనా చార్జీలు, జి.ఎస్.టి చార్జీలు నిబంధనల మేరకు చెల్లించ వలసి ఉంటుందన్నారు. అన్ని చార్జీలతో కలసి గుండాల – 1 రీచ్ లో ఉన్న ఇసుకకు టన్నుకు రూ.292 లు, గుండాల – 2 రీచ్కు రూ.237 లు చెల్లించాలని స్పష్టం చేసారు. ఇసుక విక్రయాలకు గిరిజన అభ్యర్థుల తో కూడిని ఏజెన్సీని గుర్తించాలని సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ భావనా వశిష్ట, పాడేరు ఐటిడి ఏ పి. ఓ, వి. అభిషేక్, రంపచోడవంర పి. ఓ, సూరజ్ గనోరే, చింతూరు పి. ఓ. కావూరి చైతన్య, గనులు భూ గర్భ శాఖ అసిస్టెంట్ జియాలజిస్ట్ బి.రవికుమార్, రాయల్టీ ఇన్స్పెక్టర్ ఎస్.రాంబాబు, జిల్లా పంచాయతీ అధికారి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## స్క్రీనింగ్ పరీక్షకు 416 మంది విద్యార్థులు హాజరు: ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్



పాడేరు, జులై 05, ప్రభాతవార్త

సూపర్ 50 స్క్రీనింగ్ పరీక్షకు 416 మంది గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు హాజరయ్యారని ఐటిడి ఏ పి. ఓ వి. అభిషేక్ చెప్పారు. గత పది విద్యార్థులకు నిర్వహించిన సూపర్ 50 బోధన విజయవంతమై ఉత్తమ మార్కులు సాధించి ప్రతిష్టాత్మకమైన కళాశాలల్లో ప్రవేశం సాధించిన సపధ్యంలో ఈ ఏడాది సూపర్ 50 శిక్షణా తరగతులు నిర్వహించడానికి చర్యలు చేపట్టామని చెప్పారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల –1, శ్రీకృష్ణాపురం బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన స్క్రీనింగ్ పరీక్షలను ఆయన తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలల నుండి బాలికలు 209 మంది, బాలురు 207 మంది పరీక్షకు హాజరయ్యారని చెప్పారు. స్క్రీనింగ్ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి బాలికలకు గుత్తుల పుట్టు ఆశ్రమ పాఠశాలలోను, బాలురకు దిగుమోదాపుట్టు ఆశ్రమ పాఠశాలలోను ప్రత్యేక బోధన అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ. కొండలరావు, ఏటిడబ్ల్యూ ఓ ఎల్. రజని, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పలు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన హోంమంత్రి అనిత ..





నక్కపల్లి, జులై 05,, ప్రభాతవార్త

పాయకరావుపేట, ఎస్ .రాయవరం మండలాల్లో ఉన్న కస్తూరిబా గాంధీ పాఠశాల తో పాటు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల , మంగవరం రోడ్డు లో ఉన్న బాలికల పాఠశాలల ను రాష్ట్ర హోం శాఖామంత్రి అనిత వంగలపూడి ఆకస్మిక శుక్రవారం తనిఖీలు చేశారు. విద్యార్థుల వసతి సౌకర్యాలను పరిశీలించారు. అసౌకర్యాలపై ఆరా తీశారు. మధ్యాహ్న భోజన పథకం పనితీరుపై పర్యవేక్షించారు. అప్పటికే భోజన సమయం అయిపోవడంతో ఉన్న వంట పదార్థాలను రుచి చూసి అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు. పాఠశాల బోధన గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. ఇది ఇలా ఉండగా ఎస్. రాయవరం మండలం తిమ్మాపురం వద్ద ఉన్న కస్తూరిబా గాంధీ పాఠశాలను శుక్రవారం రాత్రి పరిశీలించిన విద్యార్థులకు సిద్ధం చేసిన భోజనాన్ని రుచి చూసి నాణ్యత ప్రమాణం పెంచాలని నిర్లక్ష్యంగా ఉంటే క్షమించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పెది రెడ్డి చిట్టిబాబు, పట్టణ పార్టీ అధ్యక్షులు పెద్దిరెడ్డి శ్రీను, మండల పార్టీ మాజీ అధ్యక్షులు చింతకాయల రాంబాబు, జిల్లా రూరల్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెల రాజబాబు, మాజీ పట్టణ పార్టీ అధ్యక్షులు మజ్జూరి నారాయణరావు, శ్రీ పాండురంగ దేవస్థానం మాజీ చైర్మన్ యాళ్ల వరహాలు బాబు, బొందు కాశీ విశ్వనాథం, కురందాసు శివ, పెది రెడ్డి పండు, వేములపూడి అప్పారావు, మల్లిపెద్ది వెంకటరమణ, జూరెడ్డి ప్రసాద్, గొల్లపల్లి నాగు, సిహెచ్ పేర్రాజు, దువ్వి శ్రీను, మలిపెద్ది సతీష్, అది, దుర్గాప్రసాద్, సుంకర సూరిబాబు, పడాల కోటి, ముంజులూరి దుర్గాప్రసాద్, చక్రవర్తి, లక్ష్మీనారాయణ, పేట ఎస్ హెచ్ ఓ సీఐ అప్పలరాజు ఎమ్మార్వో సూర్యనారాయణ, ఎండిఓ స్వప్న, ఈ ఓ పి ఆర్ డి చంద్రశేఖర్, ఎంఈఓ గాంధీ , వినోద్ రాజు ,అమలకంటి అబద్ధం, గుర్రం రామకృష్ణ ,వంగలపూడి గోవిందు, ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



పాడేరు, జులై 05, ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలనీ కోరుతూ ఆస్పత్రి సూపరింటెండెంట్ వినతి పత్రం అందజేశారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సుందరరావు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో పాడేరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి లో గత 20 సంవత్సరాలు పై బడి పనిచేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 16 వేల రూపాయల జీతాలు చెల్లిస్తామని చెప్పి గత ప్రభుత్వం జీవో జారీ చేసినప్పటికీ పారిశుద్ధ్య కార్మికులకు గరిష్టముగా 11,200 మాత్రమే చెల్లిస్తున్నారు. పీఎఫ్, ఈఎస్ఐలు కార్మిక నుండి వసూలు చేసినప్పటికీ కాంట్రాక్టర్ పీఎఫ్, ఈఎస్ఐ సొమ్ము సక్రమంగా జమ చెయ్యడం లేదన్నారు. తక్షణమే కాంట్రాక్టు విధానం రద్దు చేసి డైరెక్టర్ అఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఅ)ద్వారా జీతాలు చెల్లించాలి, పాడేరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో 420 పడకాలకు సుమారు 40 మంది తోనే పనిచేస్తున్నారు. సమస్యలు పరిష్కరించనిచో పోరాటం ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి పారిశుద్ధ్య యూనియన్ కార్యదర్శి ఆర్. ముత్యాలమ్మ, గాటి, పుణ్యావతి, జ్ఞానమ్మ, నగేష్, చిట్టిబాబు, సత్యనారాయణ, మరియు కార్మికులు పాల్గొన్నారు.

## సెంటు జాగాలో బహుళ అంతస్తులా..?



ఎలమంచిలి,జులై 05, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలో పట్టణంలో తులసి నగర్ లో గల జగనన్న లేఔట్ సెంటు జాగాలో గల భవనాలు చూసి ఆశ్చర్యం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్. ఇదే విషయమై గురువారం ఎలమంచిలి పట్టణంలో మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశంలో సెంటు జాగాలో బహుళ అంతస్తుల భవనాలు నిర్మాణాలు ఏమిటి అంటూ ప్రశ్నించారు ప్రభుత్వం పేదరికంలో ఉన్న బడుగు బలహీన వర్గాల వారి కోసం సెంటు జాగా ప్రతిపాదన తెచ్చిందని వారు నివసించేందుకు వీలుగా ఇంటి నిర్మాణం చేసుకోవడానికి ఈ సెంటు జాగాను వినియోగించుకోవాలని గత ప్రభుత్వంలో ఈ సెంటు జాగా విషయంలో ఎన్నో అవకతవకులు జరిగినట్లు తనకు అనుమానం వ్యక్తం చేస్తున్నానని దీనిపై పూర్తిస్థాయి నివేదికను కోరానని తెలిపారు. పట్టణంలో గల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ను కొద్ది రోజుల కిందట ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సందర్శించారు వెంటనే టౌన్ ప్లానింగ్ అధికారిని దీనిపై పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వంలో పట్టణంలో తులసి నగర్ వీధిలో గల జగనన్న లేఔట్ లోని సెంట్ జాగా పేదలకు కాకుండా వైసిపి కార్యకర్తలకు నాయకులకు ఇచ్చినట్లు పలువురు బహిరంగంగానే విమర్శించారు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పూర్తిస్థాయిలో దృష్టి కేంద్రీకరించి అర్హులకు ఇళ్లు చేరేలా చూడాలంటూ పరువు కోరుతున్నారు ఇదే విధంగా మర్రిబంద సమీపంలో మున్సిపాలిటీకి సంబంధించి జగనన్న లేఔట్ ను అక్కడ కూడా వేశారు అక్కడ కూడా ఇదే పరిస్థితి నెలకొంది సెంటు జాగాలు అమ్ముకుని వేరే వారు అక్కడ నిర్మాణాలు కూడా కొనసాగించారు అక్కడ కూడా బహుళ అంతస్తులు భవనాలను నిర్మించుకుంటున్నారు. ఎలమంచిలి మండల పరిధిలో మున్సిపాలిటీ పరిధిలో పూర్తిస్థాయిలో జగనన్న లేఔట్ లపై విచారణ జరిపించాలని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమారును పలువురు కోరుతున్నారు

# సూరంపాలెంలో ఫ్యామిలీ డాక్టరు



రాజవొమ్మంగి, జూలై 5, ప్రభాతవార్త

సూరంపాలెం గ్రామంలో శుక్రవారం రాజవొమ్మంగి పిహెచ్‌సి వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. 45 మందికి యం.యల్. హెచ్. పి రామారావు వైద్యపరీక్షలను చేసి మందులు ఇచ్చారు. శనివారం జెడ్డంగి పిహెచ్‌సి పరిధిలో గల లోదొడ్డి గ్రామంలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం జరుగుతుందని డా. యామినిప్రియ తెలిపారు. రామారావు, హెచ్.వి.లక్ష్మమ్మ, సిహెచ్ఓ పద్మావతి, ఎఎన్ఎమ్ రత్నకుమారి, 104 డిఇఒ శ్రీనివాస్, హైల్త్ శివ కనకరాజు, హెల్త్‌అసిస్టెంట్ చింతల నానిబాబు, ఆశవర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

# కళాశాలలో ఆర్ఓ ప్లాంట్‌కు వితరణ

## అధ్యాపకులను అభినందించిన ప్రిన్సిపల్

విశాఖపట్నం, జూలై 5, ప్రభాతవార్త



డాక్టర్ వియస కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆర్వోవాటర్ ప్లాంట్‌ను కళాశాల ప్రాధ్యాపకులు డా.ఎ విజయబాబు ప్రారంభించారు. కళాశాలలో భౌతిక శాస్త్ర విభాగాధిపతిగా పనిచేస్తున్న డా.డి శ్రావణ్‌కుమార్ ధన సహాయంతో విద్యార్థుల సౌకర్యం సురక్షిత శీతల ఆర్వో జలాన్ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా కళాశాలలోని పొలిటికల్ సైన్స్ విభాగంలో పనిచేస్తున్న డా.బి.పద్మ ధనసహాయంతో రెండవ అంతస్తులు సురక్షిత శీతల ఆర్వోజలాన్ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా కళాశాలలోని పొలిటికల్ సైన్స్ విభాగంలో పనిచేస్తున్న డా.బి పద్మ ధన సమాయంతో రెండవ అంతస్తులు సురక్షిత శీతల ఆరోజలాన్ని విద్యార్థులకు అందుబాటులోకి తెస్తూ ప్రిన్సిపాల్ ధన సహాయం చేసిన ఇద్దరు అధ్యాపకులను సత్కరించి అభినందించారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డా. జి రాజ్‌కుమార్, డా. ఎం శ్రీనివాస్ ప్రసాద్, డా.జి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ ఫౌండేషన్‌కు ఎల్ఐసీ ఆఫ్ ఇండియా ఆధునిక రెటీనా పరికరాలు బహూకరణ

## ఎల్కే శ్యాంసుందర్ జెఎం ఎల్ఐసి, ఏసిటి ఫండస్ కెమేరాను ప్రారంభం

మధురవాడ, జూలై 5, ప్రభాతవార్త



ఎల్ఐసి ఆఫ్ ఇండియా వారి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ వారు కింద విశాఖపట్నం వేప గుంటలోని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి ఆధునిక రెటీనా పరికరాలను అందించింది ఎల్ఐసి ఆఫ్ ఇండియా సౌత్ సెంట్రల్ జోన్, హైదరాబాద్ జోనల్ మేనేజర్ ఎల్కె శ్యాం సుందర్ పరికరాలను ఆసుపత్రి ఆవరణలో జరిగిన ఒక కార్యక్రమంలో పునీత్ కుమార్ జెఎం ఎల్ఐసి సౌత్ సెంట్రల్ జోన్ కె.రాధాకృష్ణన్ జిఎం శంకర్‌ఫౌండేషన్ ఇతర ఎల్ఐసి శంకర్ ఫౌండేషన్ అధికారుల సమక్షంలో ప్రారంభించారు. ఆసుపత్రిలో వైద్య రెటీనా సేవలను విస్తరించేందుకు దాదాపు రూ.46లక్షల వ్యయంతో ఓక్యులర్ కోహెరెన్స్ టోమోగ్రఫీ, ఫండస్ కెమెరా అనే కొత్త పరికరాలను ఎల్ఐసి స్పాన్సర్ చేసింది. కొత్త పరికరాలు ఖచ్చితమైన రోగ నిర్ధారణ నిర్వహణతో రెటీనాలో ఏర్పినా ఆసాధారణను గుర్తించడానికి వైద్యులను చాలా ఉపయోగపడుతుందని రెటీనా స్పెషలిస్ట్ దయాబెటిక్ మక్యులర్ ఎడెమా కోరియోడల్ నియో వాస్కులర్ మెంబ్రేన్ మొదలైన వివిధ రెటీనా రుగ్మతలను కంటి వైద్యులు ఖచ్చితముంగా నిర్ధారిస్తారు. ఈసందర్భంగా శ్యాంసుందర్ మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు చేస్తున్న సేవలను కొనియాడుతూ అంధత్వాన్ని నివారించడంలో కీలకపాత్ర పోషిస్తున్న శంకర్‌ఫౌండేషన్ ఆసుపత్రితో అనుబంధం పెంపొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పునీత్ కుమార్ జోనల్ మేనేజ్ సౌత్ జోన్ మాట్లాడుతూ అంధత్వాన్నినివారించి శంకర్‌ఫౌండేషన్ సమాజానికి చేస్తున్న సేవలను ప్రశంసించారు. ఆత్మకూరు కృష్ణకుమార్ ట్రస్ట్ అతిథులను ఆహ్వానిస్తూ శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి చేస్తున్న సేవలను వివరించారు. కె.రాధాకృష్ణన్ జిఎం రమేష్ కుమార్ డిజిఎం శంకర్‌ఫౌండేషన్ ఆసుపత్రికి పరికరాలను స్పాన్సర్ చేసినందుకు ఎల్ఐసికి కృతజ్ఞతలు తెలిపారు. ఆరోగ్య సంరక్షణ సేవలను రోగుల సంరక్షణకు మెరుగుపరడంలో ఈ పరికరాలు దోహదపడతాయని అన్నారు. ఆసుపత్రి స్థాపించిన నాటి నుంచి నేటివరకు శంకర్ ఫౌండేషన్ 4, 48,869 కంటి శాస్త్ర చికిత్సలు నిర్వహించి 26,14,402 మంది అవుట్ పేషెంట్స కు కంటి వైద్య సేవలు అంది ంచి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఎల్ఐసి అధికారులు ఉతుప్ జోసెఫ్ రీజినల్ మేనేజర్ శారద ప్రతాప్ దాస్, సీనియర్ డివిషనల్ మేనేజర్ పి.రాజశేఖర్ మార్కెటింగ్ మేనేజర్ రవికిరణ్ మేనేజర్ వెంకటకుమార్, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ డా. రవీంద్ర కృష్ణ శిరీష సువర్ణ కృష్ణతేజ్ అధికారులు కె బంగార్రాజు, వేణుగోపాల్ డీజీఎంలు ఎస్‌కెఎల్ రావు, ఏజీఎం పాల్గొన్నారు.

# ఐటీ దాఖలు మరింత సులభం

ఆరిలోవ, జూలై 5, ప్రభాతవార్త

భారతీయుల తమ ఆదాయపు పన్ను రిటర్న్‌లపే దాఖలు చేయడాన్ని స్కోరిడోవ్ సరికొత్త మొబైల్ యాప్‌ను ద్వారా సులభతరం చేసిందని మీడియా ప్రతినిధి తెలిపారు. ఈ వినూత్న యాప్ భారత దేశంలోనే మొట్టమొదటిదని వినియోగదారులు ఎలాంటి భౌతిక పత్రాలను అప్‌లోడ్ చేయనవసరం లేకుండా వారి స్మార్ట్ ఫోన్‌ల నుండి నేరుగా పన్నులను ఫైల్ చేయడానికి వీలు కల్పిస్తుందన్నారు. మునుపటి కంటే వేగంగా, మరింత సమర్థవంతంగా చేస్తుందని పన్ను ఫైలింగ్‌లో గేమ్-ఛేంజర్ మై ఐటీ రిటర్న్ యాప్ పన్ను రిటర్న్ ఫైలింగ్‌ను నిర్వహించే విధానాన్ని మారుస్తోందన్నారు. స్కోరిడోవ్ వ్యవస్థాపకుడు సాకర్ యాదవ్ మాట్లాడుతూ ఈ సంచలనాత్మక యాప్‌ను భారతదేశానికి పరిచయం చేయడం మాకు చాలా ఆనందంగా ఉందని, ఈ యాప్ వినియోగదారు డేటా భద్రతనున నిర్ధారిస్తూ, వారికి సాధ్యమయ్యే గరిష్ట వాపసును అందిస్తూ మొత్తం ప్రక్రియను సులభతరం చేసే విశిష్ట పరిష్కారాన్ని ఇది అందిస్తుందని, రాబోయే రోజుల్లో భారతీయులు తమ పన్ను దాఖలు చేసే విధానాన్ని ఈ యాప్ పూర్తిగా మారుస్తుందని తెలిపారు.

# అదనపు నిధులు కాజేందుకు సర్పంచ్ కుట్రచేస్తున్నారంటూ ఫిర్యాదు

మాకవరపాలెం, జూలై 5 ప్రభాతవార్త



జి.వెంకటాపురం గ్రామపంచాయితీలో జంగిల్- క్లీరెన్స్ (తుప్పలు- తొలగించేందు)కు అవరానికి మించి ఖర్చు చూపించి అధనంగా నిధులు కాజేయాలని చూస్తున్నారని నిమ్మల వెంకటరమణ స్థానిక ఎంపిటిసి ఎస్.అప్పలనాయుడు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇఓపిఆర్‌డి (పంచాయితీ-విస్తరణాధికారి) సీతామహలక్ష్మికి ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జి.వెంకటాపురం పంచాయితీలో గోపాలకృష్ణ రాజుగారి తోటనుంచి బాలరాజు గుడి వరకూ రాజాసాగి రాంబాబు దాసరి సత్యన్నారాయణ యర్రంశెట్టి వెంకటరమణ ఒమ్మి వెరుకులు భూములు మీదగా తుప్పల తూతూ మంత్రంగా తొలగించినట్లు రికార్డు సృష్టించి సర్పంచ్ అధనంగా నిధులు కాజేయాలని ప్రయత్నం చేస్తున్నట్లు వారు ఫిర్యాధులో పేర్కొ న్నారు. తుప్పలు తొలగించేందుకు అయ్యేఖర్చు రూ,70వేలు కూడా ఉండదని దానికి సర్పంచ్ అధికా రులతో కుమ్మకై అధిక మొత్తంలో కాజేసేందు ప్రయత్నం చేస్తున్నట్లు అరోపించారు. జి.వెంకటాపురంలో ఉన్న రెండు క్షుద్రభూములు (స్మశానవాకలు) ఇరువైపుల తుప్పలు తొలగించేందుకు రూ.30వేలు కూడా ఖర్చుకాదని దీన్ని ఎం,బుక్‌లో అధికంగా నమోదుచేసినట్లు తెలిసిందన్నారు. మండల ఇంజనీరు ఇతర అధికారులు క్షేత్రపర్యటన చేసి వాస్తవ పరిస్థితులు పరిశీలించి నిధులు దుర్వినియోగం కాకుండా చూడా లని ఎంపిటిసి సభ్యులు సబ్బవరపు అప్పలనాయుడు నిమ్మల వెంకటరమణ ఇఓపిఆర్‌డికి ఫిర్యాదు చేశారు.

# గెలాక్సీ జెడ్ సిరీస్ కోసం శాంసంగ్ రిజర్వేషన్

ఆరిలోవ, జూలై 5, ప్రభాతవార్త

వినియోగదారులు ఇప్పుడు తమ తదుపరి గెలాక్సీ జెడ్ సిరీస్ ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లను ముందస్తుగా రిజర్వ్ చేసుకోవడం ద్వారా ముందస్తు యాక్సెస్ ప్రత్యేక ఆఫర్‌లను పొందేందుకు అర్హత పొందవచ్చని భారతదేశపు అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్ తెలిపింది. సాంసంగ్ డాట్ కామ్, శాంసంగ్ ఎక్స్‌క్లూజివ్ స్టోర్స్, అమెజాన్ డాట్ ఇన్, ఫ్లిప్కార్ట్ డాట్ కామ్ భారతదేశం అంతటా ఉన్న ప్రముఖ రిటైల్ అవుట్‌లెట్‌లో రూ 2 వేల మొత్తాన్ని చెల్లించడం ద్వారా కస్టమర్‌లు తమ తదుపరి గెలాక్సీ జెడ్ సిరీస్ ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లను ముందస్తు రిజర్వ్ చేసుకోవచ్చునని, గెలాక్సీ జెడ సిరీస్ స్మార్ట్‌ఫోన్‌లను ముందస్తుగా రిజర్వ్ చేసుకున్న వినియోగదారులు ఈ ఉత్పత్తులను కొనుగోలు చేస్తే రూ. 7వేల వరకు విలువైన ప్రయోజనాలను పొందుతారని తెలిపారు. జూలై 10న జరిగే గ్లోబల్ ఈవెంట్‌లో తదుపరి తరం గెలాక్సీ జెడ్ సిరీస్ స్మార్ట్ ఫోన్‌లను మరియు దాని సంబంధిత ఉపకరాలను విడుదల చేయనున్నట్లు శాంసంగ్ ఇటీవల ప్రకటించింది. గెలాక్సీ అన్‌ప్యాక్డ్ ఈవెంట్ పారిస్‌లో జరుగనుంది. తమ తాజా అత్యాధునిక ఆవిష్కరణలను చేయటానికి ఐకానిక్ సాంస్కృతిక అనుబంధం మరియు ట్రెండ్ కేంద్రంగా నిలిచిన పారిస్ దీనికి సరైన నేపథ్యంగా మారుతుందని శాంసంగ్ ఒక ప్రకటనలో తెలిపింది.

# ప్లాన్ ఆఫ్ డిమాలిషన్... మొదలయ్యిందా???

**స్థానిక పెట్రోల్‌బంకు దరి తాటిపూడి పైపులైను ఆక్రమణదారులపై పిడుగు పడనుందా? ఆక్రమణల తొలగింపులకు సంబంధించిన మాస్టర్ ప్లాన్ మొదలయ్యిందా? ఏళ్ళ తరబడి తీవ్ర ఒత్తిడికి లోనవుతున్న మంచినీటి పైపులైనుకు ఉపశమనం దొరకనుందా? ప్రజల రాకపోకలకు, పార్కింగ్ కష్టాలకు తెరపడనుందా? రాజకీయ పరిణామాలు ఆక్రమణదారులకు శాపాలుగా మారనున్నాయా? ఇవే ఇప్పుడు గోపాలపట్నం పరిసర ప్రాంతాలలో చర్చనీయాంశమవుతున్న అంశాలు... వివరాలలోకి వెళ్తే...**

**"పశ్చిమ" రెడ్‌బుక్‌లో తాటిపూడి ఆక్రమణదారులు! -వంద మంది నష్టపోయినా వేల మందికి వెసులుబాటు! -సర్వీసు రోడ్డు, పార్కింగ్ యోచనలో స్థానిక ఎమ్మెల్యే! -ట్రాఫిక్ ఆంక్షల నేపథ్యంలో అనుమానాలు?**

గోపాలపట్నం, జూలై 5, ప్రభాతవార్త

విశాఖ నగరానికి త్రాగునీరు అందించే తాటిపూడి పైపులైను స్థానిక పెట్రోల్‌బంకు కూడలి ప్రధాన రహదారిని ఆనుకుని ఏర్పాటయ్యింది. ఈ పైపు ద్వారానే తాటిపూడి రిజర్వాయర్ నుంచి టిఎస్ఆర్ కాంప్లెక్స్‌లోని ట్యాంకర్లకు నీటిని సరఫరా చేస్తూ నిత్యం లక్షలాది మంది విశాఖ ప్రజానీకానికి త్రాగునీరు అందిస్తున్నారు. ఇంతటి ప్రాధాన్యత వున్న పైపులైను మీద ఇక్కడి పెట్రోల్‌బంకు కూడలి వద్ద ఏళ్ళ క్రితమే ఆక్రమణలు వెలిసాయి. పక్కా భవనాల నిర్మాణాల వల్ల ఒత్తిడి పెరిగిపోయి తాటిపూడి పైపులైను పేలిపోయి లక్షల కొద్ధీ గ్యాలన్ల త్రాగునీరు వృధాగా పారిన సంఘటనలు కోకొల్లలు. వీటిని మరమ్మత్తు చేసేందుకు లక్షలాది రూపాయల ప్రజాధనం కూడా దుర్వినియోగమవుతున్న విషయం గమనార్హం. పైపులైను మీద ఆక్రమణలకు పాల్పడ్డ కొందరు ఆక్రమణదారులు మరుగుదొడ్లు, సెప్టిక్ ట్యాంకుల నిర్మాణాలు కూడా చేపట్టడం తీవ్ర గర్హనీయం. అలాగే మోటారు బోర్లు కూడా వేసుకుని వ్యాపార కార్యకలాపాలు కొనసాగిస్తుండడం మరింత విడ్డూరం. ఇంత దారుణంగా త్రాగునీరు సరఫరా చేసే పైపులైను ఆక్రమణకు గురికావడంతో పాటు ఒత్తిడికి లోనవుతున్నప్పటికి అధికారులు స్పందించకపోవడం, ప్రజాప్రతినిధులు వీరికికొమ్ముకాస్తుండడంపై ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

### రెడ్‌బుక్‌లో ఆక్రమణదారులు...

కాగా ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలో చోటుచేసుకున్న పరిణామాలు ఇప్పుడు ఆక్రమణదారుల మెడకు చుట్టుకున్నాయన్న వాదనలు వినవస్తున్నాయి.. స్థానికంగా నివాసముంటున్న తేదేపా, జనసేన, బాజాపా కూటమి అభ్యర్థి పి.గణబాబుకు వ్యతిరేకంగా తాటిపూడి పైపులైను ఆక్రమణదారులు వైకాపా అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌కు మద్ధతు పలుకుతూ ప్రతి షాపు మీద వైకాపా జెండాలు ఎగురవేసారు. అప్పట్లో ఇది పెద్ధ దుమారమె రేగింది. ఆక్రమణదారులలో కొందరు గణబాబు సానుభూతిపరులు వున్నప్పటికి వారి అభ్యంతరాలను కాదని కొందరు వైకాపా నాయకులు బలవంతంగా వైకాపా జెండాలు ఎగుర వేయించారన్న వాదనలు వినవచ్చాయి. ఇదే ఇప్పుడు ఆక్రమణదారులందరి పాలిట శాపంగా పరిణమించిందన్న వాఖ్యానాలు వినవస్తున్నాయి. ఎన్నికలలో పశ్చిమ నియోజకవర్గం నుంచి గణబాబు భారీ మెజారిటీతో గెలిచిన విషయం తెలిసిందే. దీంతో వైకాపా వర్గానికి గొంతులో పచ్చివెలక్కాయ పడినట్టయ్యింది. ఏకపక్షంగా, బాహాటంగా వైకాపాకు మద్ధతునిచ్చిన ఆక్రమణదారుల విషయంలో గణబాబు గుర్రుగా వున్నట్టు తెలుస్తోంది. తన రెడ్‌బుక్‌లో తాటిపూడి పైపులైను ఆక్రమణల విషయాన్ని ప్రధానంగా నమోదు చేసుకున్నారని, త్వరలోనే తగిన చర్యలు మొదలుపెడతారని ఆయన అనుయాయులే బహిరంగంగా చెబుతున్నట్టుగా వినికిడి. త్రాగునీరందించే పైపులైనుపై మరుగుదొడ్లు, సెప్టిక్ ట్యాంక్‌ల నిర్మాణంతో పాటు మాంసం విక్రయాలకు సంబంధించిన చెడు నీరు ఇంకుతుండడం వంటి కారణాలు కూడా ఆక్రమణలపై చర్యలు చేపట్టేందుకు దోహదం చేస్తున్న అంశాలు.




### గతంలో గణబాబు హయాంలో కూల్చివేతలు..

కాగా గతంలో గణబాబు శాసనసభ్యునిగా పనిచేస్తున్న సమయంలోనే తాటిపూడి ఆక్రమణలను పూర్తిగా తొలగించారు. ఆక్రమణదారులందరికి పద్మనాభనగర్‌లోని బంతాకాలనీలో స్థలాలను కూడా కేటాయించారు. వాటిని తీసుకున్న లబ్ధిదారులు తిరిగి రాజకీయ అండదండలతో పైపులైను స్థలాన్ని ఆక్రమించేసారు. ఇప్పుడు తిరిగి గణబాబు శాసనసభ్యునిగా ఎన్నికవడం, ఆయన పార్టీనే రాష్ట్రంలో అధికారంలో వుండడం, ఇటీవల జరిగిన ఎన్నికలలో గణబాబుకు వ్యతిరేకంగా బాహాటంగా పనిచేయడం వంటి కారణాలు ఆక్రమణదారులకు చుక్కలు చూపించనున్నాయన్న వాదనలు వినవస్తున్నాయి.

### ట్రాఫిక్ ఆంక్షలతో షురూ..

గతంలో ఎన్నడూ లేని విధంగా పెట్రోల్‌బంకు కూడలి నుంచి గోపాలపట్నం ఉన్నత పాఠశాలకు వ్యతిరేక దిశలో వెళ్ళే వాహనాలపై ఆంక్షలు విధిస్తున్నారు. ప్రత్యేకంగా పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసి గత మూడు రోజులుగా నియంత్రణ చేపడుతున్నారు. దీంతో వాహనదారులు వుడాకాలనీ, బాపూజీనగర్, శ్రీనుబాబునగర్, రజకకాలనీల చుట్టూ తిరుగుతూ రైలు ట్రాకు ఆవలి గ్రామాలకు చేరుకోవాల్సి వస్తుంది. నిత్యం వేలాది మంది ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో తాటిపూడి ఆక్రమణలను తొలగించాలన్న డిమాండ్ ఊపందుకుంటోంది. ఈ విధంగా ఖాళీ చేయించిన స్థలంలో సర్వీసు రోడ్డును ఏర్పాటు చేయాలని, వాహనాల నిలుపుదలకు పార్కింగ్ సదుపాయాన్ని కల్పించాలన్న వాదనలు వినవస్తున్నాయి. ఈ తరహా డిమాండ్లను ఆధారంగా తీసుకుని యాక్షన్ ప్లాన్ మొదలుపెట్టే విధంగా పావులు కదుపుతున్నారన్న ఊహాగానాలు తెరకెక్కుతున్నాయి. మొత్తం మీద మరో రాజకీయ చదరంగానికి తాటిపూడి పైపులైను వేదిక కానుందన్నది సమాచారం.

# 7న ఇస్కాన్ రథయాత్ర

## వుడా పార్కు నుంచి గురజాడ వరకు ఊరేగింపు -హోంమంత్రి అనితతో పాటు కేంద్ర మంత్రి రామ్మోహన్‌కు ప్రత్యేక ఆహ్వానం -భక్తులకు స్వామీజీ సాంబదాసు పిలుపు



విశాఖపట్నం, జూలై 5, ప్రభాతవార్త

పూరీ తరహాలోనే ఈనెల 7న విశాఖలో ఇస్కాన్ సాగర్‌నగర్ ఆధ్వర్యంలో రథయాత్ర నిర్వహించనున్నట్లు ఆసంస్థ నగరాధ్యక్షులు సాంబదాసు తెలియజేశారు. నగరంలోని ఓ హోటల్ లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 16ఏళ్లగా దిగ్విజయంగా యాత్రను నిర్వహిస్తున్నామని ఈసారి యాత్రకు ఏపీ హోంమంత్రి అనిత, కేంద్ర మంత్రి రామ్మోహన్ రాయుడితో పాటు వివిధ ప్రజా ప్రతినిధులు హాజరుకానన్నుట్లు తెలిపారు. ఆదివారం సాయంత్రం 4గంటలకు తీరంలోని వుడా పార్కు నుంచి వైఎంసీఏ రామకృష్ణ మిషన్ కాళీమాత ఆలయం మీదుగా గురజాడ కళాక్షేత్రం వరకు రథయాత్ర ఉంటుందని స్వామి వారికి నూటెనిమిది రకాల వంటకాలతో ప్రసాదం సమర్పిస్తామని తెలిపారు. మాతాజీ నితాయిసేవిని మాట్లాడుతూ 1967లో పూరీలోప్రారభంమైన జగన్నాధస్వామి రథయాత్రకు ఇప్పుడు ఇస్కాన్ ఆధ్వర్యంలో 250దేశాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వామివారికి హారతి అనంతరంభక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేస్తామన్నారు. రథయాత్ర రోజున విద్యార్థుల విచిత్ర వేషధారణ ప్రత్యేకమన్నారు. గురజాడ వద్ద స్వామి వారి విశేషాల్ని భక్తులకు వివరిస్తామన్నారు. స్వామివారికి విశేష అలంకరణ ఉంటుందన్నారు ప్రముఖ్ ఆధ్యాత్మిక వేత్త ఎంవీ రాజశేఖర్ మాట్లాడుతూ రథయాత్ర రోజున కనీసం 4వేల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నామన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరిస్తాయన్నారు. అందరికీ అన్న ప్రసాదాలుంటాయని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు కార్యక్రమంలో ఇస్కాన్ అర్చకులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన రాజకీయాలకు రోశయ్య స్ఫూర్తి

## -జయంతి వేడుకల్లో ప్రజాప్రతినిధులు

విశాఖపట్నం, జూలై 5, ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, తమిళనాడు గవర్నర్‌గా పనిచేసిన కొణిజేటి రోశయ్య రాజకీయ భీష్మచార్యులుగా ఎదిగారని వక్తలు కొనియాడారు. విలవతో కూడి రాజకీయాలు చేయడంలో ఆయన్ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. సిరిపురం వీఎంఆర్డీఏ చిల్డ్రన్స్ థియేటర్‌లో గురువారం రాత్రి రోశయ్య 91వ జయంతిని ఘనంగా నిర్వహించారు. పైడా విద్యాసంస్థల అధినేత పైడా కృష్ణ ప్రసాద్ అధ్యక్షతన మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ మాజీ రాజ్యసభ సభ్యులు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ గణబాబు, పంచకర్ల రమేష్‌బాబు, తదితరులు రోశయ్య చిత్రపటానికి పూలమాలల వేసి నివాళు అర్పించారు. టీజీ వెంకటేష్ మాట్లాడుతూ రాజకీయాలను కేవలం నేర్చుకున్నారన్నారు. యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ ఆయన సుదీర్ఘ కాలంపాటు కీర్తిస్తూ పుస్తకం రాయాలనుకున్నప్పటికీ సగంలోనే వదిలేశామని తెలిపారు. కొణతాల మాట్లాడుతూ రోశయ్యతో కలిసి పనిచేయడం ఎప్పుడూ మరిచి పోలేద న్నారు. పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజకీయాల్లో రోశయ్య వంట వారు అరుదుగా ఉంటారన్నారు. కార్యక్రమంలో కంకటాల మల్లిక్ వైభవ్ జ్యూవెలర్స్ మల్లిక మట్టపల్లి హనుమంతరావు సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ పాల్గొన్నారు.

## పోలీసు సిబ్బంది సమస్యలు పరిష్కరించేందుకు

# పోలీస్ గ్రీవెన్స్ డే నిర్వహించిన జిల్లా ఎస్పీ మురళీకృష్ణ



అనకాపల్లి, జూలై 5, ప్రభాతవార్త

జిల్లా పోలీసు సిబ్బంది సమస్యలు పరిష్కరించేందుకు జిల్లా ఎస్పీ కెవి మురళీకృష్ణ, జిల్లాపోలీసు కార్యాలయంలో వినతులు స్వీకరించేందుకు ఈ గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో 7గురు పోలీసు సిబ్బంది, జిల్లా పోలీసు కార్యాలయం నందు హాజరు అయి, వారి అనారోగ్యఉద్యోగ వ్యక్తిగత సమస్యలను జిల్లా ఎస్పీకి విన్నవించుకోగా ఎస్పీ వారి విన్నపములను పరిశీలించి సానుకూలంగా స్పందించి అర్హమైన సమస్య లను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్ పాల్గొన్నారు.

# వీఎంఆర్డీఏ ఇన్‌చార్జి ఎంసీగా జాయింట్ కమిషనర్

విశాఖపట్నం,జూలై 5 ప్రభాతవార్త

వీఎంఆర్డిఏ ఇన్‌చార్జి మెట్రోపాలిటన్ కమిషనర్‌గా ప్రస్తుతం వీఎంఆర్డీఏలోనే జయింట్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న వి.వీంద్రను పూర్తి అదనపు బాధ్యతలపై ప్రభుత్వం నియమించింది. విఎంఆర్‌డిఏకు గత కొంతకాలంగా పూర్తిస్థాయి మెట్రో పాలిటన్ కమిషనర్ లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. మెట్రో పాలిటన్ కమిషనర్‌గా విధులు నిర్వహించిన కె.వెంకట రమణారెడ్డి బదిలీ తరువాత 2022 ఏప్రిల్ 4 నుంచి పూర్వ కలెక్టర్ ఏ.మల్లికార్జున ఇన్చార్చి మెట్రోపాలిటన్ కమిషనర్‌గా విధులు నిర్వహించారు. ఆయన బదిలీ తరువాత ఇన్చార్జిగా కొన్ని రోజులు వ్యవహరించిన జాయింట్ కలెక్టర్ మయూర్‌అశోక్ విఎమ్ ఆర్‌డిఏ మెట్రోపాలిటన్ కమిషనర్ బాధ్యతలు స్వీరించేందుకు నిరాకరించారు. దీనిపై వీఎమ్ ఆర్‌డిఏని కార్యదర్శి డి.కీర్తి ప్రభుత్వానికి లేఖ రాశారు. దీంతో జాయింట్ కమిషనర్‌కి అదనపు బాద్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తుర్వులు జారీ చేసింది.

పంజాబ్ నేషనల్ బ్యాంక్
punjab national bank
(భారత ప్రభుత్వరంగ సంస్థ)
సర్కిల్ శాస్త్రా సెంటర్, డి నెం.9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎమ్‌విఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003. ఫోన్: 81144 35036, 98850 84217. ఇ-మెయిల్: cs8333@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు బ్యాంక్/సెక్యూర్డ్ క్రెడిటార్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతికంగా/లాంఛనాత్మక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన దిగువ తెలిపిన పట్టికలోని తేదిలో విక్రయించబడునని ప్రజానీకానికి, ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. రిజర్వు ధర, జమ చేయవలిసిన ధరావత్తు సొమ్ము వివరములు దిగువ పట్టికలోని సంబంధిత ఆస్తుల వద్ద తెలియజేయడమైనది.

| | |
|---|---|
| బ్రాంచ్ పేరు | పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఆశీలమెట్ట బ్రాంచ్, విశాఖపట్నం (105610). |
| ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) పేరు & చిరునామా | అకౌంట్ నెం. 05224010000030, 10567121000168, 05226011000470. (1). M/s. ఇండస్ట్రీయల్ ఎక్విప్‌మెంట్స్ & సర్వీసెస్, హెచ్. నెం. 28-13-9, సూర్యాబాగ్, డాబాగార్డెన్స్, విశాఖపట్నం -530020, (2). శ్రీ రాకేష్ శర్మ, ప్రొప్రయిటర్: M/s. ఇండస్ట్రీయల్ ఎక్విప్‌మెంట్స్ & సర్వీసెస్, డోర్ నెం.50-27-11, ఫ్లాట్ నెం.LIC B 89, ఎస్.నెం.6, రేసపువానిపాలెం, సీతమ్మధార, విశాఖపట్నం-530013. (3). శ్రీమతి పూల్‌పతి శర్మ - హామీదారు: M/s. ఇండస్ట్రీయల్ ఎక్విప్‌మెంట్స్ & సర్వీసెస్, డోర్ నెం.50-27-11, ఫ్లాట్ నెం.LIC B 89, ఎస్.నెం.6, రేసపువానిపాలెం, సీతమ్మధార, విశాఖపట్నం-530013. |

| | |
|---|---|
| సర్ఫేసీ చట్టం 2002, సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు తేది | 21.03.2024 |
| తేది. 20.03.2024 నాటికి బకాయి మొత్తం | రూ.4,27,11,948.17 + వడ్డీ, ఖర్చులు & ఛార్జీలు |
| సర్ఫేసీ చట్టం 2002, సెక్షన్ 13(4) ప్రకారం స్వాధీనత నోటీసు తేది | 01.06.2024 |
| స్వాధీనత (నిర్మాణాత్మక/భౌతికంగా/లాంఛనాత్మక) | లాంఛనాత్మక స్వాధీనత |

ఇ-వేలం తేది & సమయం: 13.08.2024, ఉ॥ 10.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు
ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 12.08.2024, సా 4.00 గం.లలోపు

| స్థిరాస్తి వివరములు (తనఖాదారు/ఆస్తి యజమాని పేరు) (సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన ఎనకంబరెన్స్‌లు: బ్యాంకు రికార్డుల ప్రకారం ఎనకంబరెన్స్‌లు ఏమీ లేవు) | రిజర్వు ధర (లక్షల్లో) / ధరావత్తు (లక్షల్లో) / బిడ్ పెంపుదల (లక్షల్లో) |
|---|---|
| ఆస్తి నెం.1: విశాఖపట్నం, రేసపువానిపాలెం, సీతమ్మధార నార్త్ ఎక్స్‌టెన్షన్ లేఅవుట్, టిపిటి కాలనీ, డి.నెం 50-27-11, ఫ్లాట్ నెం. LIG-B 89, సర్వే నెం. 6 నందు శ్రీ రాకేష్ శర్మ, తండ్రి: లేటు కెఆర్ శర్మ పేరున గల 267 చ॥గ॥ రెసిడెన్షియల్ భూమి మరియు బిల్డింగ్. ఆస్తికి హద్దులు (సేల్‌డీడ్ 3136/2004 ప్రకారం): తూర్పు: 50 అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: కె.హెచ్. ప్రసాదరావు గారి LIG – B-88 ఇల్లు, పడమర: కె. నాగన్న LIG – B-82 ఇల్లు, ఉత్తరం: ఎస్. సింహాచలం LIG – B-90 ఇల్లు. | రిజర్వు ధర: రూ. 456.85 లక్షలు; ధరావత్తు సొమ్ము: రూ.45.68 లక్షలు; బిడ్ పెంపుదల: రూ. 0.25 లక్షలు |
| ఆస్తి నెం.2: విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, డాబాగార్డెన్స్, అల్లీపురం వార్డు మెయిన్ రోడ్డు, టి.ఎస్.నెం 704 మరియు 1456, బ్లాక్ నెం. 42, డి.నెం. 30-15-138, "వినాయక బిల్డింగ్ షాపింగ్ కాంప్లెక్స్" మొత్తం 1182 చ॥గ॥ స్థలంలో 10 చ॥గ॥ లేదా 8.361 చ॥మీ॥ అవిభాజ్యపు వాటాతో, 3వ అంతస్తులో 800 చ॥అ॥ ఏరియాతో ఆర్‌సిసి ఫ్రేమ్ స్ట్రక్చర్స్ షాపు శ్రీ రాకేష్ శర్మ, తండ్రి: లేటు కెఆర్ శర్మ మరియు శ్రీమతి పూల్‌పతి శర్మ, భర్త: లేటు కెఆర్ శర్మ పేరునగలదు. (సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం. 2/2005 ప్రకారం, డిఆర్‌టి ఒఎ నెం.776/2002 లోని ఆర్‌పి నెం.201 /2003). ఆస్తికి హద్దులు: తూర్పు: హెచ్‌ఎస్ ఆరోరా ఆఫీసు, దక్షిణం: బహిరంగ ప్రదేశం, పడమర: ఎఫ్‌టిడబ్ల్యూ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఆఫీసు మరియు ఉమ్మడి వరండాలు, ఉత్తరం: బహిరంగ ప్రదేశం. | రిజర్వు ధర: రూ. 49.25 లక్షలు; ధరావత్తు సొమ్ము: రూ. 4.90 లక్షలు; బిడ్ పెంపుదల: రూ. 0.25 లక్షలు |
| ఆస్తి నెం.3: విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, విశాఖపట్నం ఎస్‌ఆర్‌ఒ, అల్లీపురం వార్డు, వార్డు నెం. 13, టి.ఎస్.నెం 1678, డోర్ నెం. 28-13-9, బ్లాక్ నెం. 47, ఫ్లాట్ నెం. 55 భాగం స్థలం, అసెస్‌మెంట్ నెం. 18272, మొత్తం 50 చ.గ. లేదా 41.50 చ॥మీ॥ స్థలంతో ఎసిసి షీట్ షెడ్ నిర్మాణపు ప్లింత్ ఏరియా 50 చ॥అ॥ (సేల్‌డీడ్ నెం. 4437/2002 ప్రకారం శ్రీ రాకేష్ శర్మ, తండ్రి: లేటు కెఆర్ శర్మ పేరునగలదు). ఆస్తికి హద్దులు: తూర్పు: కోవిల వరహాలమ్మ ఇల్లు, దక్షిణం: మున్సిపల్ రోడ్డు, పడమర: కాంతిలాల్ జైన్ గారు కాశీరామ్ శర్మకు అమ్మిన ఆస్తిలో భాగం, ఉత్తరం: కెనరా బ్యాంక్ | రిజర్వు ధర: రూ. 54.00 లక్షలు; ధరావత్తు సొమ్ము: రూ.5.40 లక్షలు; బిడ్ పెంపుదల: రూ. 0.25 లక్షలు |
| ఆస్తి నెం.4 : వాల్తేరు వార్డు, డి.నెం. 9-15-1/12, టి.ఎస్.నెం. 1031 నుండి 1038, మొత్తం 360 చ॥గ॥లలో 1/9వ వాటా 40 చ॥గ॥ లేదా 33.45 చ॥మీ॥ అవిభాజ్యపు మరియు అనిర్దేశపు స్థలంతో "ప్రిన్స్ అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్", 2వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 13 శ్రీ రాకేష్ శర్మ, తండ్రి: లేటు కెఆర్ శర్మ పేరునగలదు (సేల్‌డీడ్ నెం. 4044/2000 ప్రకారం). ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం.14, దక్షిణం: ఫ్లాట్ నెం.15 & 16, పడమర: ఉమ్మడి ఏరియా, ఉత్తరం: మున్సిపల్ రోడ్డు. స్థలం హద్దులు (డీడ్ ప్రకారం): దక్షిణం: శ్రీ ఎ డబ్ల్యూ దెలిమా స్థలం మరియు ఇల్లు, తూర్పు: మున్సిపల్ రోడ్డు, పడమర: జెఆర్ పీటర్‌సన్ స్థలం, ఉత్తరం: మున్సిపల్ రోడ్డు. | రిజర్వు ధర: రూ. 52.56 లక్షలు; ధరావత్తు సొమ్ము: రూ.5.30 లక్షలు; బిడ్ పెంపుదల: రూ. 0.25 లక్షలు |
| ఆస్తి నెం.5: వాల్తేరు వార్డు, డి.నెం. 9-15-1/13, టి.ఎస్.నెం. 1031 నుండి 1038, మొత్తం 159 చ॥గ॥లలో 1/3వ వాటా అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 53 చ॥గ॥ లేదా 44.31 చ॥మీ॥ స్థలంతో "ప్రిన్స్ అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్", 2వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 14 శ్రీ రాకేష్ శర్మ, తండ్రి: లేటు కెఆర్ శర్మ మరియు శ్రీమతి పూల్‌పతి శర్మ, భర్త: లేటు కెఆర్ శర్మ పేరునగలదు (సేల్‌డీడ్ నెం. 6685/1989 ప్రకారం). ఫ్లాట్ (వాస్తవికంగా)కు హద్దులు: తూర్పు: ఉమ్మడి ఏరియా/ఓపెన్ స్పేస్, దక్షిణం: ఉమ్మడి వరండా, పడమర: ఫ్లాట్ నెం. 13, ఉత్తరం: ఉమ్మడి స్పేస్. స్థలం హద్దులు (డీడ్ ప్రకారం): దక్షిణం: శ్రీ ఎ డబ్ల్యూ దెలిమా స్థలం మరియు ఇల్లు, తూర్పు: మున్సిపల్ రోడ్డు, పడమర: జెఆర్ పీటర్‌సన్ స్థలం, ఉత్తరం: మున్సిపల్ రోడ్డు. | రిజర్వు ధర: రూ. 68.75 లక్షలు; ధరావత్తు సొమ్ము: రూ.6.80 లక్షలు; బిడ్ పెంపుదల: రూ. 0.25 లక్షలు |

ఇ-వేలం నియమ నిబంధనలు: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని నియమనిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలును అనుసరించి అమ్మకం జరుపబడును. 1. ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే" పద్ధతిపై విక్రయించబడతాయి. 2. అధీకృత అధికారి గారి వద్ద గల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డ్ ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలిసిన అవసరం లేదు. 3. అమ్మకం ఇ-వేలం పోర్టల్: https://www.mstcecommerce.com ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది 13.08.2024, ఉ॥ 10.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు నిర్వహించబడును. 4. అమ్మకం యొక్క పూర్తి వివరములకు, నియమనిబంధనల కొరకు దయచేసి వెబ్‌సైటులు www.ibapi.in, www.mstcecommerce.com, https://eprocure.gov.in/epublish/app & www.pnbindia.in చూడవలెను.

తేది: 03.07.2024, ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

## నూకాంబికను దర్శించుకున్న నూతన కలెక్టర్



పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ అధికారులు

9లో

## గంజాయి రహిత రాష్ట్రాన్ని చూడబోతున్నాం



- హోం మంత్రి వంగలపూడి అనిత
- పాయకరావుపేటలోని బాలికల హైస్కూల్ తనిఖీ
- సిసి కెమెరాలు అమర్చాలని ఆదేశం

9లో

# రాష్ట్రాభివృద్ధికి సహకరించండి

కేంద్రమంత్రులను కలిసిన సిఎం చంద్రబాబు, ఎంపి శ్రీభరత్





9లో

## అమరావతి నిర్మాణానికి ఒక్క అడుగు

- హోంమంత్రి వంగలపూడి అనిత
- మనకున్న ధనాన్ని వృథా చేయొద్దు
- దీనికోసం మనమందరం ముందడుగు వేయాలి



8లో

## గ్రీన్ సిటీలో వెంకన్న వార్షిక బ్రహ్మోత్సవాలు

- పాల్గొన్న దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



9లో



సాగర్‌నగర్ బీచ్‌లో దర్శనమిస్తున్న కల్కి సినిమాలో ఓ సన్నివేశంలో ఉపయోగించిన బుజ్జి కారు. దాన్ని ఆసక్తిగా తిలకిస్తున్న జనం.
- విశాఖపట్నం, ప్రభాతవార్త

## సిపి శంఖబ్రత బాగ్చి దూకుడు

- కిడ్నీ మార్పిడి కేసు విచారణకు ప్రత్యేక బృందం ఏర్పాటు
- ఎన్ఆర్ఐ ఆసుపత్రికి బిగుస్తున్న ఉచ్చు



9లో

## జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి

- బాధ్యతలు స్వీకరించిన అనకాపల్లి జిల్లా నూతన కలెక్టర్ విజయకృష్ణన్



9లో

## కాసులిచ్చుకో.. కబ్జా చేసుకో..!



వార్త ప్రభావం

- కదిలిన రెవెన్యూ అధికారులు-ఆక్రమణల తొలగింపులో మమ అనిపించారు
- ఉన్నతాధికారుల ఆదేశాలను పూర్తిగా అమలు చేయని వైనం
- అక్రమ నిర్మాణాలకు చిన్నచిన్న రంధ్రాలతో సరిపెట్టిన సిబ్బంది

9లో

## సెంటు జాగాలో బహుళ అంతస్థులా?

- ఆశ్చర్యం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



8లో



## కూలిపోయిన ఇంటిని పరిశీలించిన టిడిపి నేతలు



వి.ఆర్.పురం, జులై 05, ప్రభాతవార్త

మండలంలోని రామవరం గ్రామంలో గత మూడు రోజుల క్రితం భారీ ఎత్తున వచ్చిన గాలి,వానకు నేల మట్టమైన కూర లక్ష్మయ్య ఇంటిని శుక్రవారం తెలుగుదేశం పార్టీ మండల కమిటీ బృందం సభ్యులు పరిశీలించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. జరిగిన సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. సంఘటన జరిగింది రాత్రి సమయంలో కావటంతో, కుటుంబ సభ్యులంత నిద్రలో ఉన్నామని, అదృష్టవ శాస్తు ప్రాణాలతో బయట పడ్డామని,తనకు మాత్రమే స్వల్ప గాయాలయ్యాయని ఇంటి యజమాని లక్ష్మయ్య చెప్పాడు. బాధితులను పరామర్శించిన వారిలో స్థానిక సర్పంచ్ రవ్వా బుచ్చమ్మ, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్ రావు, మండల ప్రధాన కార్యాదర్శి బురకా కన్నయ్య, ఆ పార్టీ నాయకులు కోట్ల బాలయ్య, ఆకోజు భాగ్యలక్ష్మి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో గిరిజన మహిళ మృతి

### బాధిత కుటుంబానికి బాసటగా నిలిచిన వైసిపి



వి.ఆర్.పురం, జులై 05, ప్రభాతవార్త

మండలంలోని చింతరేవుపల్లి గ్రామంలో కోటం వెంకటలక్ష్మి (35) అనే గిరిజన మహిళ అనారోగ్యంతో,చికిత్స పొందుతు మృతి చెందింది. శుక్రవారం వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతరేవుపల్లి గ్రామానికి వెళ్లి వెంకటలక్ష్మి భౌతికాయాన్ని సందర్శించి,నివాళి అర్పించారు. కుటుంభ సభ్యులను పరామర్శించారు. కుటుంభానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మృతురాలి దహన సంస్కారాల కోసం, ఆమె భర్త కోటం పాండురాజు కు ఆ పార్టీ మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు,చిన్నమట్టపల్లి సర్పంచ్ పిట్టా రామారావుల చేతుల మీదుగా రూ.6.వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో వైసిపి మండల ఉపాధ్యక్షులు చిక్కాల బాలు, నాయకులు మాచర్ల గంగయ్య, బొడ్డు సత్యనారాయణ, కాపారపు ఉమామహేశ్వరావు, ముత్యాల మురళి, కోటం జయరాజు, చీమల కాంతారావు, మోడెం నరేష్, గూటల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ నూతన పాలకవర్గం



అనకాపల్లి, జులై 05, ప్రభాతవార్త

అనకాపల్లి రోటరీ క్లబ్ నూతన పాలక వర్గం 31 మంది తో ప్రమాణస్వీకారం మహోత్సవమును తాటికొండ నూకయ్య శెట్టి మెమోరియల్ రోటరీ హాల్ లో శుక్రవారం జరిగింది. అనకాపల్లి రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గా సరిపల్లి రాజేష్ కుమార్, సెక్రెటరీగా దేవత అనిల్, ట్రెజరర్ గా గ్రంధి సత్యేంద్ర బాధ్యత వహిస్తూ ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా డాక్టర్ గరుడ బుచ్చిరాజు ( ప్రిన్సిపల్ ఆంధ్ర మెడికల్ కాలేజ్ వైజాగ్) హాజరై ప్రమాణ స్వీకారం చేయించారు. కోరుకొండ బుచ్చిరాజు డిస్ట్రిక్ట్ సెక్రెటరీ ఇండక్షన్ ఆఫీసర్ గా వ్యవహరించారు. బిల్లపాటి చిదంబరం ఇన్సులేషన్ ఆఫీసర్ గా, అసిస్టెంట్ గవర్నర్ గా %ఖ%. మురళీ కృష్ణ నిర్వహించారు. అలాగే పది మంది న్యూ మెంబర్స్ రోటరీ క్లబ్ సభ్యులుగా చేరారు. ఈ ఇన్సులేషన్ కార్యక్రమంలో వికలాంగులు నలుగురికి వీల్ చైర్స్, ఉపాధి నిమిత్తం ఎస్ గంగాభవాని అనే మహిళ కు కుట్టుమిషన్ కడిమిసెట్టి సతీష్ సహకారంతో ఇవ్వడం జరిగింది. అలాగే కోరుకొండ అరుణ బాక్సింగ్ లో నేషనల్ లెవెల్ ఛాంపియన్షిప్ వారికి పారితోషికం ఇచ్చి సత్కరించడం జరిగినది. ఏపీ ఈసెట్ ఎగ్జామ్ లో బిసెట్టి దివాకర్ స్టేట్ సెవెంత్ ర్యాంకు వచ్చినందున వారికి రోటరీ క్లబ్ తరపున సత్కరించి, పారితోషికం అందించారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎస్పీలు



అనకాపల్లి, జులై 05, ప్రభాతవార్త

సాధారణ ఐఏఎస్ ల బదిలీల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పలువురు ఐఏఎస్ లను బదిలీ చేయగా అనకాపల్లి జిల్లా కు కె.విజయని నూతనంగా నియమిస్తూ ఉత్తర్వులు జారి చేసింది. అనకాపల్లి జిల్లా కలెక్టర్ గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా ఎస్పీ కెవీ మురళీకృష్ణ, అదనపు ఎస్పీ అదనపు ఎస్పీ, జిల్లా పోలీసు అధికారులు కలెక్టరేట్ నందు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలిపారు.

## గొలగాంలో భారీ అన్న సమారాధన

అనకాపల్లి, జులై 05, ప్రభాతవార్త

మండలంలోని గొలగాం ఎల్లారమ్మ ఎస్సీ కాలనీలో శుక్రవారం శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఏడవ వార్షికోత్సవం సందర్భంగా భారీ అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. రమాబాయి మహిళా సేవా సంఘం, కాలనీ ప్రెసిడెంట్ వేణుగోపాల్ రావు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 1500 మందికి అన్న సమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా భజన కార్యక్రమాలు, పూజలు నిర్వహించారు. శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్ సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు ఎన్ వేణుగోపాల్ రావు, బి. రాము, పెన్నాడ రాము పిల్లల నాగేష్, గోపాల్ శంకర్ మహిళా సంఘాలు పాల్గొన్నారు.


## సీతం వేదికగా ఘనంగా ప్రారంభమైన "గణితశాస్త్ర అంతర్జాతీయ వెబినార్"



మాధవధార, జులై 05, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఈనెల 5, 6వ తేదీలలో గణిత శాస్త్రంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ వెబినార్ " నాన్‌లీనియర్ అనాలసిస్, మ్యాథమెటికల్ అప్లికేషన్స్" శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. పూర్తిగా ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్న ఈ వెబినార్ వివిధ రంగాలలో గణితశాస్త్ర అనువర్తనాలను గూర్చి సవివరంగా వివరించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామమూర్తి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ వెబినార్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉత్తరాంధ్ర మ్యాథమెటికల్ సొసైటీ ప్రెసిడెంట్ ఆంధ్ర యూనివర్సిటీ గణిత ప్రొఫెసర్ కె. కె. ఎమ్.శర్మ, ఉత్తరాంధ్ర మ్యాథమెటికల్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్, ప్రొఫెసర్ ఎస్. మీనాక్షి సుందరం మెమోరియల్ సొసైటీ సెక్రటరీ ఆంధ్ర విశ్వవిద్యాలయం గణిత శాస్త్ర ప్రొఫెసర్ సి.హెచ్. శ్రీనివాసరావు, జేఎన్టీయూ గురజాడ విజయనగరం రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ డైరెక్టర్ ఆచార్య కె.బాబులు, సీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు, కళాశాల జాయింట్ సెక్రెటరీ, కరస్పాండెంట్ పూజిత, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.వి.రామమూర్తి పాల్గొన్నారు. ఈ వెబినార్‌లో రిసోర్స్ పర్సన్ గా హాజరైన ఉత్తరాఖండకు చెందిన శ్రీదేవ్ సుమన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ అనిత తోమర్ ఫిక్స్ పాయింట్ థియరీ ఉపయోగించి స్టాక్ మార్కెట్ అనాలసిస్ ను గూర్చి వివరించారు.అలాగే జేఎన్టీయూ గురజాడ విజయనగరం కు చెందిన గణిత శాస్త్ర సహాయ ఆచార్యులు డాక్టర్ ఏ.వి.పాపారావు మ్యాథమెటికల్ మోడలింగ్ ఇన్ ఎకాలజీ గూర్చి, ఏ.జి.యు నామినేటెడ్ సైంటిస్ట్ ఫర్ మిస్సిసిపి ప్రొఫెసర్ రవి సదాశివుని వివిధ రంగాలలో సాంకేతికంగా అభివృద్ధి సాధించడంలో గణిత శాస్త్రం పాత్రను గూర్చి, అలాగే ఆంధ్ర యూనివర్సిటీ గణిత శాస్త్ర ప్రొఫెసర్ సిహెచ్ శ్రీనివాసరావు ఫిక్స్ పాయింట్ తిరిగి అనువర్తనాలను గూర్చి సవివరంగా వివరించారు. ఈ సెమినార్లో దేశ విదేశాల నుంచి 250 కి పైగా అధ్యాపకులు రీసెర్చ్ స్కాలర్లు పాల్గొన్నారని వెబినార్ కన్వీనర్ డాక్టర్ జి.శ్రీచందన తెలియజేశారు. వెబినార్ డైరెక్టర్ గా డాక్టర్ కె.శ్రీలత,కో-కన్వీనర్ గా శ్రీమతి వసంత విచికల వ్యవహరించారు.


## దేనంకొండ కృష్ణంరాజు ఆధ్వర్యంలో ఘనంగా విప్లవజ్యోతి అల్లూరి జయంతి వేడుకలు



గాజువాక జులై 05, ప్రభాతవార్త

విశాఖ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు దేనంకొండ కృష్ణంరాజు ఆధ్వర్యంలో మన్యం వీరుడు,స్వాతంత్ర సమర యోధులు,విప్లవజ్యోతి అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాజువాక శ్రీనగర్ లో గురువారం నిర్వహించిన ఈ వేడుకల్లో అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కృష్ణంరాజు మాట్లాడుతూ బ్రిటీష్ వారి కబంద హస్తం నుంచి భారత దేశం విముక్తి కోసం పోరాడి ప్రాణాలను త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి అల్లూరి అని కొనియాడారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్త దాతలకు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో అల్లూరికి ఘన నివాళులు..



నక్కపల్లి, జులై 05,, ప్రభాతవార్త

విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 127 వ జయంతి సందర్భంగా మండలంలోని వేంపాడు, నెల్లిపూడి తో పాటు పలు గ్రామాల్లో విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. క్షత్రియ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## రాయితీపై వరి విత్తనాలు పంపిణీ



గొలుగొండ జులై 05, ప్రభాతవార్త

ఖరీఫ్ సీజనుకు రైతులకు వరి విత్తనాలు పంపిణీ కార్యక్రమం పుత్తడి గైరంపేటలో శుక్రవారం నిర్వహించారు. రైతులకు అవసరమయ్యే వరి విత్తనాలను కేంద్రాలకు రప్పించి అక్కడే పంపిణీ చేపట్టారు. వరి నారుమళ్లు సిద్ధం చేసుకుని ఉన్న రైతులు విత్తనాల కోసం ఎదురుచూస్తుండగా వ్యవసాయ శాఖ ద్వారా విత్తనాలు సరఫరా చేశారు. రాయితీ ద్వారా రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆర్సి నాయుడు, పుత్తడి నారాయణరావు, వ్యవసాయ శాఖ సిబ్బంది వసంత, స్థానిక అగ్రికల్చరల్ అసిస్టెంట్ తో పాటు రైతులు పాల్గొన్నారు.

## 'మీకోసం'కు వినతులు వెల్లువ : జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్



పాడేరు, జులై 05, ప్రభాతవార్త

సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు వినతులు వెల్లు వెత్తాయి. అర్జీదారులు తమ సమస్యలు పరిష్కరించాలని 184 ఫిర్యాదులును సమర్పించారు. జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ భావనా పశిష్ఠ, ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్, సబ్ కలెక్టర్ పి. ధాత్రి రెడ్డి డి. ఆర్. ఓ టి. పద్మావతి తో కలిసి జిల్లా నలుమూల నుండి వచ్చిన అర్జీ దారుల నుండి వినతులు స్వీకరించారు. స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖాధికారులకు వివరించి త్వరితిగతిన పరిష్కరించాలని ఆదేశించారు. సాగు నీటి సమస్యలు, చెక్ డ్యాం నిర్మాణాలు, ఆరోగ్య సమస్యలు వైద్య సేవలు, అంగన్వాడీ కేంద్రాల మంజూరు, భూ సమస్యలు, గురుకులం, ఈ ఎం ఆర్ పాఠశాల సీట్ల కోసం ఎక్కువగా ఫిర్యాదులు అందాయి. స్వీకరించిన ఫిర్యాదులు ఈ విధంగా ఉన్నాయి.వి. ఆర్. పురం మండలం ఉమ్మడి వరం గ్రామానికి చెందిన కురసం సీత తన వికలాంగ కుమారుడు బాలాజీకి సదరం సర్టిఫికేట్ జారీ చేయాలని వినతి పత్రం సమర్పించారు. కొయ్యూరు మండలం శరభన్న పాలెం గ్రామస్తుడు వనశల వేంకటేశ్వర్లు అనే వికలాంగు తనకు మూడు చక్రాల స్కూటీ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించగా ఐటిడిఏ పి ఓ సానుకూలంగా స్పందించారు. వికలాంగుడు దగ్గరకు వెళ్లి స్కూటీ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.పాడేరు మండలంలోని పంజంగి హిల్స్ను సందర్శించే పర్యాటకులకు పార్కింగ్ స్థలం లేక రోడ్డుకి ఇరువైపు వాహనాలు నిలుపుదల చేయడం వలన పర్యాటకులు ఇబ్బందులు పడుతున్నారని పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేయాలని కల్లాలబయలు, కొత్తవలస, ఎస్.కొత్తూరు గ్రామస్తులు మర్రి రామారావు, ఎస్. బోడి రాజు, ఎస్. బాలరాజు తదితరులు వినతి పత్రం సమర్పించారు. పాడేరు మండలం ఇరడాపల్లి సర్పంచ్ గుల్లెలి అశ్విజ ఎస్. బొడ్డపుట్టు గ్రామంలో వెయ్యి మంది రైతు కుటుంబాలు జీవిస్తున్నాయని హుద్ హుద్ తుఫానులో చెక్ డ్యాం శిధిలమై పోయిందని చెక్ డ్యాం పునర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వేంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇ లు డి.వి.ఆర్. ఎం. రాజు, కె. వేణుగోపాల్, ఉప సంచాలకులు ఐ. కొండలరావు, ఐటిడిఏ పరిపాలనాధికారి ఎం. హేమలత, ఐసిడి ఎస్.పి. డి. సూర్యలక్ష్మి, డి.ఆర్.డి. ఏ పి.డి. వి.మురళి, ఎల్.డి. ఎం. నాయుడు, డివిజనల్ పంచాయితీ అధికారి పి. ఎస్. కుమార్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్రావు, పి. హెచ్. ఓ అశోక్ రహదారులు భవనాల శాఖ బాల సుందర బాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జమాల్ భాషా పలుపురు జిల్లా అధికారులు, తాహశీల్దారులు, ఎంపిడి ఓలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులతో విద్యాశాఖ అధికారిణి సమావేశం



భీమునిపట్నం జులై 05,ప్రభాతవార్త

మండల పరిషత్ కార్యాలయం,భీమునిపట్నం నందు మండల విద్యాశాఖాధికారిణి1 ఎం. శివరాణి ఆధ్వర్యంలో భీమునిపట్నం మండల ప్రాథమికోన్నత మరియు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు అందరూ సమయపాలన పాటిస్తూ బయోమెట్రిక్ వేయాలని సూచించారు. స్టూడెంట్ కిట్టు ప్రతి ఒక్కరికి అందేలా ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులందరికీ బేస్ లైన్ పరీక్షలు నిర్వహించి తద్వారా సంసిద్ధత మరియు రెమెడియల్ తరగతులు ఏర్పాటు చేసుకోమని సూచించారు. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం పాఠ్యాంశాలు బోధించాలని తెలియజేశారు. ప్రతి నెల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి పాఠశాలకు సంబంధించిన పలు అంశాలను చర్చించమని తెలిపారు. శివరాణి మాట్లాడుతూ చదువంటే విద్యార్థుల ప్రవర్తనలో మార్పుతోపాటు క్రమశిక్షణ, ఓర్పు తీసుకురావాలని తెలియజేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ కు చెందిన నిజాం ఇన్స్టిట్యూషన్ రమేష్ ,మహేష్ లు ఫిజియోథెరపీకి సంబంధించి ప్రధానోపాధ్యాయులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు పి.మురళీమోహన్, వివిధ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల వనరుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి తనయుడి ట్రస్టు ద్వారా విద్యుత్ మోటర్లు



చింతూరు, జులై 05, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ జలగం వెంగళరావు తనయుడు మాజీ మంత్రి జలగం ప్రసాద్ రావు చారిటబుల్ ట్రస్టు ద్వారా సబ్సిడీపై గిరిజనులకు విద్యుత్ మోటర్లు సరఫరా చేయనున్నారు. గురువారం చింతూరు మండల పర్యటనకు వచ్చిన ఆయన, తన ట్రస్టు ద్వారా విద్యుత్ మోటర్స్ అందించడానికి సుముఖంగా ఉన్నానని, ఎంతమందికి విద్యుత్ మోటార్స్ అవసరము ఉన్నాయో తనకు తెలియజేస్తే విద్యుత్ మోటర్స్ అందజేస్తామని ఆయన స్పష్టం చేశారు చింతూరు మండలం అంటే తనకు అభిమానం అని ఇక్కడి గిరిజన రైతులకు విధ్యుత్ మోటార్ ల అవసరం ఉన్నదని తనకు తెలిసిందని,ఎంత మంది కి కావాలో స్వయంగా తెలుసుకోవడం కోసం ఇక్కడ పర్యటనకు వచ్చినట్టు తెలిపారు. పీసీసీ డెలిగేట్ హబీబ్ ఆధ్వర్యంలో ముకునూరు, నరసింగపేట, రామన్నపాలెం రైతులను కలుసుకుని పొలాలు జలగం వెంగళరావు పరిశీలించారు.ఛారిటీ ట్రస్ట్ ద్వారా రైతులకు 50 శాతం సబ్సిడీ లో మోటార్ లు ఇస్తానని చెప్పారు. రైతులు సగం భరిస్తే మిగతా సగం ట్రస్ట్ భరిస్తుంది అని చెప్పారు. శబరినది, వాగుల దగ్గర ఉన్న పొలాలకు మాత్రమే మోటార్ లు ఇస్తామని అన్నారు.. రైతులు ఆనందంగా తీసుకోవడానికి ముందుకు వచ్చారని . అలాగే మండలం లోని మిగతా గ్రామాల రైతులు ముందుకు వస్తే అందరికీ ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ ఎండీ. హబీబ్, మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ ఎస్కే. అహ్మద్ అలీ, ముకునూరు మాజీ సర్పంచ్ పూజారి పుల్లయ్య,బి. లక్ష్మణ్, బి.కన్నారావు, బి.పుల్లమ్మ, నర్సింగపేట గ్రామం నుండి రవ్వ. రాజయ్య, డి .శ్రీను, ఎస్ .ముత్తయ్య, రామన్నపాలెం గ్రామం నుండి సర్పంచ్ నారాయణ, పండా. నాగరాజు, డీ. వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## చెత్త బుట్టలు పంపిణీ



దుంబ్రిగుడ రూరల్ జులై 05, ప్రభాతవార్త

మండలంలోని కితలంగి పంచాయతీ కేంద్రంలో ఆ పంచాయతీ సర్పంచ్ సుబ్బారావు ఆధ్వర్యంలో శుక్రవారం ఆ పంచాయతీ గిరిజనులకు ఇంటింటికి చెత్తబుట్టలను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చెత్త బుట్టలను ఇంట్లో ఉన్న చెత్తను ఆ బుట్టలో వేసి పంచాయతీ కార్మికులు తెచ్చిన ట్రాక్టర్లు చెత్తను వేసి మీ మీ గ్రామాల్లో ఎటువంటి పారిశుద్ధ్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. పారిశుద్ధ్యం లేకుండా ఉంటే వ్యాధులనుంచి విముక్తి పొందుతామని ఆయన అన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ పడేసి వ్యాధులకు కారణం లేకుండా అందరి సహకారంతోనే మెరుకు సాధ్యపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## జిసిసి గోడౌన్ ,సూపర్ బజార్ లలో విజిలెన్స్ అధికారిని తనిఖీలు



అడ్డతీగల, జులై 05, ప్రభాతవార్త

రంపచోడవరం డివిజన్ అడ్డతీగల మండల కేంద్రంలో గల సివిల్ సప్లయిస్ గోడౌన్ , జిసిసి సూపర్ బాజార్ జిసిసి బ్రాంచ్ కార్యాలయలను జిసిసి విజిలెన్స్ అధికారిని ఉమాదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిసిసి బ్రాంచ్ కార్యాలయంలో పలు రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం గోడౌన్ లో తనిఖీలు నిర్వహించి రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వం అందిస్తున్న నిత్యవసర సరుకులను డిపోలకు చేర్చి ప్రజలకు సకాలంలో చేరేటట్లు చూడాలని తెలిపారు.జిసిసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సూపర్ బజార్ ను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిసిసి బ్రాంచ్ మేనేజర్ గొర్లే చంద్ర శేఖర్,గోడౌన్ సూపరిండెంట్ దేవరపల్లి బాబురావు ,జిసిసి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కలిసిన శివ దత్తు తల్లి కాంతం...



నక్కపల్లి, జులై 05,, ప్రభాతవార్త

అసెంబ్లీలో అడుగు పెట్టాలని నా ఆశ నెరవేరిందని ఉపముఖ్యమంత్రిగా చూడగలిగానని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు తల్లి కాంత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలిసిన సందర్భంలో సంతోషం వ్యక్తం చేస్తూ ఆనందంతో శుభాకాంక్షలు తెలిపారు. 2018లో బాబు నిన్ను కలిశానని, మళ్లీ ఉప ముఖ్యమంత్రిగా కలిసే భాగ్యం కలిగిందని, 2029లో ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రానికి ఎంపికై తర్వాత మళ్ళీ కలుస్తాను అంటూ పవన్ శివ దత్తు తల్లి చెబుతూ దీవెనలు అందజేశారు. తల్లి కాంతం తో పాటు పవన్ ను కలిసిన సందర్భంలో శివ దత్తు కూడా ఉన్నారు.

## ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రతిభను వెలికి తీయాలి : ఆర్జెడి విజయభాస్కర్



కసింకోట జులై 05, ప్రభాతవార్త

ఉపాధ్యాయులు తరగతి గదిలోని విద్యార్థుల యొక్క ప్రతిభను గుర్తించి వెలికి తీయాలని విద్యాశాఖ ఆర్జేడి విజయభాస్కర్ తెలిపారు. మండల కేంద్రమైన కసింకోర్టులోని దీపం జిల్లా పరిషత్ హైస్కూల్లో గత ఐదు రోజుల నుండి ఉపాధ్యాయులకు టీచ్ టూల్స్ పై శిక్షణ కార్యక్రమం జరుగుతున్నది. శుక్రవారం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్జేడి విజయభాస్కర్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యాలను ఉపాధ్యాయులు గుర్తించి తీర్చిదిద్దాలని తెలిపారు. పాఠ్యాంశంలోని ముఖ్య ఉద్దేశాలను విద్యార్థులకు విశదీకరించి తెలిపి విద్యార్థులు నుండి ప్రశ్నలు రాబట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల యొక్క లక్ష్యాలను తెలియజేయలన్నారు. ఉపాధ్యాయులు ప్రణాళికలు తయారుచేసుకొని విద్యాబోధన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం ఆర్ వి అప్పారావు, కసింకోట ఎంఈఓ 2 కే ఎస్ ఎన్ మూర్తి, ఎం ఎస్ కోఆర్డినేటర్ శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చెరువు ఊబిలో కూరుకుపోయి ఒక వ్యక్తి మృతి..



నక్కపల్లి, జులై 05,, ప్రభాతవార్త

స్నానం కోసం దిగి చెరువులో ఊబిలో కూరుకుపోయిన సంఘటనలో ఒక వ్యవసాయ కూలీ శుక్రవారం మృతి చెందాడు. ఎస్సై సన్నీ బాబు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఎన్ .నరసాపురం చెందిన మన బాల సత్తిబాబు( 56) ఉపమాక గ్రామానికి వ్యవసాయ పనులకు వెళ్లి పక్కనే ఉన్న చెరువులో పని ముగించుకుని వచ్చే సమయంలో స్నానంకు దిగాడు. ప్రమాదవశాత్తు ఊబిలో కూరుకుపోవడంతో ఈ విషయాన్ని గమనించిన తోటి కూలీలు బయటికి తీసి చూసేసరికి అప్పటికే మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నారు.

## ప్రమాదవశాత్తు కాలువలో పడి వ్యక్తి మృతి...



ఎలమంచిలి,జులై 05, ప్రభాతవార్త

ఎలమంచిలి పట్టణంలో నాగేంద్ర కాలనీ యానాద్రి కాలవలో పడి ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి చెందినట్లు పట్టణ ఏ ఎస్ ఐ చల్లారావు తెలియజేశారు. ఏఎస్ఐ తెలిపిన వివరాలు ప్రకారం నాగేంద్ర కాలనీకి చెందిన జనపరెడ్డి లక్ష్మణరావు (లక్ష్మణ్ )(50) నివసిస్తున్నారని రెండు రోజుల క్రితం కనబడటం లేదని వారి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం శుక్రవారం ఉదయం కాలవలో మృత దేహం కనబడటంతో పోలీసులకు సమాచారమిచ్చారు దీనిపై మృతదేహాన్ని కాలువ నుండి బయటకు తీయగా లక్ష్మణ్ గా బంధువులు గుర్తించారని దీనిపై కేసు నమోదు చేసి శవ పంచినామా చేసి బంధువులకు మృతదేహాన్ని అప్పగించినట్లు తెలిపారు. తదుపరి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ చల్లారావు తెలిపారు

## వరాహ నదిలో గుర్తు తెలియని మృతదేహం....



ఎలమంచిలి,జులై 05, ప్రభాతవార్త

ఎలమంచిలి మండలం ఏటికొప్పాక సమీపంలో గల వరాహ నదిలో గుర్తుతెలియని మృతదేహం .. ఎలమంచిలి రూరల్ ఎస్సై సింహాచలం తెలిపిన వివరాలు వరాహ నదిలో శుక్రవారం ఉదయం మృతదేహం ఉన్నట్లు ఇచ్చిన సమాచారం మేరకు మాత దేహాన్ని బయటకు తీయగా సుమారు ( 55పురుషుడు )సంవత్సరాలు ఉంటాయని షర్టు కు ఉన్న స్టిక్కర్ పై శ్రీ కన్య టైలర్స్ నర్సీపట్నం అని ఉందని లుంగీ ధరించి ఉన్నాడని రూరల్ ఎస్సై సింహాచలం తెలిపారు. గుర్తుతెలియని మృతదేకంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు

## గృహిణి ఆత్మహత్య..



నక్కపల్లి, జులై 05,, ప్రభాతవార్త

మనస్థాపన గురైన ఒక గృహిణి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని చిన్నదొడ్డిగల్లు గ్రామంలో చోటుచేసుకుంది..! సిఐ అంబటి విజయకుమార్ నేతృత్వంలో ఏఎస్ఐ రాజు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఉపమాక గ్రామానికి చెందిన దొంగల ఆశ (27 )కి చిన్న దొడ్డిగలుగు చెందిన నాగేంద్ర బాబు తో తొమ్మిది సంవత్సరాల క్రితం వివాహమైంది. పనులు రీత్యా భర్త బయటకు వెళ్లడంతో తను కూడా ఏదో పనికి వెళ్తానని తన తల్లిని అడగ్గా తల్లి అంగీకరించకపోవడంతో ఇంట్లో ఉన్న చీమల మందు రెండో తేదీ రాత్రి తీసి ఆత్మహత్యకి పాల్పడింది. కుటుంబ సభ్యులు గమనించి హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా విశాఖ కేజీల చికిత్స బుధవారం రాత్రి మృతి చెందిందని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తీవ్ర కాలు నొప్పితో వృద్ధుడు మృతి



గొలుగొండ జులై 05, ప్రభాతవార్త

తీవ్ర కాలునొప్పి తాళకలేక వృద్ధుడు ఏకా అప్పలనాయుడు(68) ఏఎల్ పురం బీసీ కాలనీలో మృతి చెందాడు. కృష్ణదేవపేట ఎస్సై ఉపేంద్ర ఈ సంఘటనపై మృతుడి భార్య మోకాలమ్మ అందించిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఈ ఎల్ పురం బీసీ కాలనీలో ఈ సంఘటన చోటుచేసుకుందని వృద్ధుడు తన కాళ్ళు నొప్పి తట్టుకోలేక మద్యంలో పురుగులు మందుతాగి గురువారం మద్యాహ్నం ఆత్మహత్య పాల్పడ్డాడు అన్నారు. కృష్ణా దేవి పేట,,నర్సీపట్నం ఆసుపత్రిలో వైద్యసేవలు అనంతరం విశాఖపట్నం కేజీహెచ్ కు తరలించారు. శుక్రవారం ఉదయం వైద్యసేవలు పోందుతూ కె జె హెచ్ మృతి చెందాడు.. ఈ మేరకు కేసు నమోదు చేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉపేంద్ర తెలిపారు..

## చట్టాలపై యువత అవగాహన పెంచుకోవాలి..: రూరల్ సీఐ హరి



గొలుగొండ జులై 05, ప్రభాతవార్త

రాజ్యాంగపరంగా పౌర హక్కుల కోసం అమలు జరిగే చట్టాలపై యువత అవగాహన పెంచుకోవాలని నర్సీపట్నం రూరల్ సీఐ బి హరి అన్నారు. కృష్ణాదేవిపేటలో శుక్రవారం స్థానిక యువతతో చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాజ్యాంగపరంగా వస్తున్న చట్టాలతో పాటు వాటి అనుసంధానంగా ఏర్పాటు చేస్తున్న నూతన చట్టాలపై కూడా అవగాహన పెంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా యువత ప్రొటెక్షన్ ఎంత అవసరమని చట్టాలపై అవగాహన ఉంటే సమాజంలో రాణించడం సులభతరమని సీఐ అన్నారు. ఇప్పటికే యువత పలు అవగాహన లేని చెడు మార్గాల వైపు చూస్తున్నారని ఇది భవిష్యత్తుకు మంచిది కాదని పేర్కొన్నారు చట్టంలో ఉన్న హక్కులను తెలుసుకుంటే తన భవిష్యత్తు మాటలకు ఉపయోగంగా ఉంటుందని తెలుసుకోవడం బాధ్యత గా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై ఉపేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## నిల్వ ఆహారం తిని 11 మంది అస్వస్థత



ఎలమంచిలి,జులై 05, ప్రభాతవార్త

ఎలమంచిలి నియోజకవర్గ అచ్యుతాపురం మండలం మోటూరుపాలెంలో పరిధిలో నిల్వ ఆహారం తిని 11 మంది అస్వస్థతకు గురయ్యారు. అచ్యుతాపురం పీహెచ్సీ వైద్యబృందం సకాలంలో స్పందించడంతో ప్రాణాపాయం తప్పింది. ప్రభుత్వం ఆసుపత్రి శుక్రవారం మోటూరి పాలెంగ్రామాన్ని సందర్శించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ .డీఎంహెచ్ఎ బృందం ఎమ్మార్వో ఎంపీడీవో సందర్శించారు గ్రామంలోప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ మెరుగైన వైద్యం అందించాలి చుట్టుపక్కల ప్రజలందరూ మాస్కులు ధరించాలి శానిటైజింగ్ గ్రామంలో ప్రజల నీ సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పూర్తిస్థాయిలో శానిటైజింగ్ నిర్వహించాలని ప్రతి ఇంటి పరిసర ప్రాంతాలు అన్నిపరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో రాందాస్ విజయ్ నర్సింగ్ రావు జనసేన టిడిపి బిజెపి తదిరులు పాల్గొన్నారు


## విద్యార్థుల హాస్టల్ వసతి కల్పనకు ఎంపీకి వినతి



గూడెం కొత్తవీధి, జులై 05, ప్రభాతవార్త

మండలంలో పెదవలస ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్థానిక ఆశ్రమ పాఠశాలలో హాస్టల్ వసతి కల్పించాలని పెదవలస సర్పంచ్ కృష్ణవంశీ ఎంపీ గుమ్మ తనుజరాణి ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెట్టి వినయ్ లకు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గత 40 సంవత్సరాలుగా ఆశ్రమ పాఠశాలలో హాస్టల్ వసతిని కల్పించేవారని ప్రస్తుత 2024-2025 విద్యా సంవత్సరంలో విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించలెమని తమ పాఠశాలలో చేరాలని అప్పుడే వసతి కల్పిస్తామని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులపై ఆశ్రమ పాఠశాల యాజమాన్యం ఒత్తిడి చేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యనభ్యాసించాలని తల్లితండ్రులు కోరుతున్నారని హాస్టల్ వసతి కల్పించకపోతే విద్యార్థులు చదువుకు దూరమయ్యే అవకాశం ఉందని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని హాస్టల్ వసతి కల్పించి విద్యార్థులకు న్యాయం చేయాలని ఎంపీని ఆయన కోరారు. సానుకూలంగా స్పందించిన ఎంపీ తనుజారాణి సమస్య పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారని ఆయన అన్నారు. పెదవలస వైస్ సర్పంచ్ రమేష్, గ్రామస్తులు నవీన్, ఆనంద్, శంకర్రావు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోస్టల్ ఇన్సూరెన్స్, సేవింగ్స్ పై అవగాహన



అరకులోయ, జులై 05, ప్రభాతవార్త

అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం కళాశాల కి చెందిన కామర్స్ విభాగం మరియు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పోస్టల్ ఇన్సూరెన్స్ మరియు పోస్టల్ సేవింగ్స్ పైన అవగాహన కార్యక్రమాన్ని జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె భరత్ కుమార్ నాయక్ అధ్యక్షత వహించి మాట్లాడారు. అన్ని పాలసీల కంటే పోస్టల్ పాలసీ, పోస్టల్ ఇన్సూరెన్స్ చాల ఉపయోగకరం అన్నారు. పోస్టల్ ఇన్స్పెక్టర్ బి ఉపేంద్ర మాట్లాడుతూ భారతదేశంలో తపాలా శాఖ అందించే పొదుపు, జీవిత భీమా పథకాలను గురించి పోస్ట్ ఆఫీస్ అందించే సేవలు గురించి విద్యార్థులకు వివరించారు. కామర్స్ అధ్యాపకులు ఎస్ రాజు మాట్లాడుతూ ఇన్సూరెన్స్ ఉపయోగాలను గురించి పొదుపు గురించి వివరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓలు పి.నాగబాబు, వై విజయలక్ష్మి, అనిత కుమారి పోస్టల్ సిబ్బంది కె నాగరాజు, పి సాయికిరణ్, ఎస్ఎం హరీష్ కుమార్, పి రవితేజ, సునీల్, కార్తీక్, ఎం గోపాల్, పడాల్, పి సీతారాం, వి రవికుమార్ అధ్యాపకులు బి లచ్చన్న, వి కామేశ్వరరావు, ఎస్ అప్పారావు, పి కొండబాబు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

## నాలుగు పాడిగేదెలు మృతి చెందిన ప్రాంతాన్ని జెడ్పిటిసి పరిశీలన



రాజవొమ్మంగి, జూలై 5, ప్రభాతవార్త

జడ్డంగి మదేరు ఆనకట్ట ఒడ్డున విద్యుత్ వైరు తెగి పడటంతో నాలుగు పాడి గేదెలు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈప్రాంతాన్ని రాజవొమ్మంగి మండల జెడ్పిటిసి వడుగుల జ్యోతి, టిడిపి నేత తెడ్ల రాంబాబు పరిశీలించారు. ప్రమాద వివరాలపై రాజవొమ్మంగి విద్యుత్ శాఖ ఏఇ చిన్నబాబుతో జెడ్పిటిసి ఫోన్‌లో మాట్లాడారు. విద్యుత్ లైన్లపై చెట్టు కొమ్మలు తొలగించిన దాఖలాలు లేవని, గేదెలు చనిపోయిన వెంటనే ఏర్పడే విద్యుత్ అంతరాయాన్ని మీ సిబ్బంది ఎందుకు గుర్తించలేదని ఏఇని జెడ్పిటిసి ప్రశ్నించారు. రైతులకు జరిగిన నష్టంపై ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, భర్త, తెలుగు యువత నియోజక వర్గ అధ్యక్షులు విజయ్‌బాస్కర్ దృష్టికి తీసుకుని వెళ్తామని జెడ్పిటిసి అన్నారు. కన్నీటి పర్యంతమవుతునన్న రైతులను ఆమె ఓదార్చారు. ఈకార్యక్రమంలో టిడిపి నేత తెడ్ల రాంబాబు, కాకూరి చిన్న, సాగిన దుర్గాప్రసాద్, నున్న రవి, విద్యుత్ సిబ్బంది ఆమె వెంట ఉన్నారు.

## విద్యుత్ షాక్‌కు నాలుగు పాడిగేదెలు మృతి

రాజవొమ్మంగి, జూలై 5, ప్రభాతవార్త

మండలంలో జెడ్డంగి మదేరు ఆనకట్ట ఒడ్డున ఓపాలం లో వ్యవసాయ పంపు సెట్‌కు విద్యుత్‌ను సరఫరా చేసే విద్యుత్ లైను వైరు తెగిపడటంతో నాలుగు పాడి గేదెలు మాడి మసైపోయాయి. జెడ్డంగి చైతన్య నగర్‌కు చెందిన గిరిజన రైతు కాకూరి వెంకటేశ్వర్లుకు చెందిన మూడు పాడిగేదెలు, మరో వ్యక్తి ఎ.బాబ్జికి చెందిన ఒక పాడిగేదె కలిపి గత నాలుగు రోజులుగా ఇంటికి రాకపోవడంతో అన్ని గ్రామాల్లో వెతకడం ప్రారంబించారు. శనివారం స్థానికులు సమాచారం మేరకు మదేరు వాడు ఒడ్డున గల ఓపాలంలో విద్యుత్‌షాక్‌కు గురై చనిపోయి నట్లు గుర్తించారు. ప్రమాద ప్రాంతాన్ని రాజవొమ్మంగి ఏఇ చిన్నబాబు పరిశీలించి విద్యుత్‌షాక్ వల్లే గేదెలు చనిపోయినట్లు ప్రభాతవార్తకు వివరణను ఇచ్చారు. విద్యుత్ షాక్ వల్లే నాలుగు పాడిగేదెలు చని పోయినట్లు మరణ ధ్రువీకరణ చేయడం జరిగిందని రాజవొమ్మంగి పశువైద్యాధికారి డా.తరుణ్‌కుమార్ ప్రభాతవార్తకు వివరణ ఇచ్చారు. గేదెలు చనిపోయిన ప్రాంతమంతా దుర్గంద వాసన వెలువడింది. పోస్ట్‌మార్టమ్ చేయడానికి కూడా అవకాశం లేదని డా.తరుణ్‌కుమార్ అన్నారు. పాడిగేదెలు చనిపోవడంతో జీవనాధారం పోయిందని రైతులు వెంకటేశ్వర్లు, బాబ్జి విలపిస్తున్నారు. ఒక్కో గేదె విలువ రూ.80 వేలు ధర ఉంటుందని రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు.

## మండలస్థాయి గోడౌన్‌ను తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారిణి

రాజవొమ్మంగి, జూలై 5, ప్రభాతవార్త

జెడ్డంగి గ్రామంలో గల మండలస్థాయి సివిల్ సప్లయిస్ గోడౌన్‌ను శుక్రవారం మధ్యాహ్నం వైజాగ్ జిసిసి ప్రధాన కార్యాలయ విజిలెన్స్ అధి కారిణి యం.వి.వి.ఎస్.ఉమాదేవి ఆకస్మిక తని ఖీలను నిర్వహించారు. గోడౌన్ ఉన్న స్టాక్ ప్రకా రం ఆన్‌లైన్‌లో ఉన్న వివరాలను చూసారు. నాణ్యతా ప్రమాణాలనుపరిశీలించారు. బియ్యం కాకుండా కార్డుదారులకు బియ్యంకు బదులుగా ఉచితంగా ఇచ్చే చోళ్ళని ఆమె చూసారు. వట్టిగడ్డ, దూసరపాము డిపోలతో బాటురాజవొమ్మంగి సూపర్‌బజార్‌ను తనిఖీలను చేసారు. రాజవొమ్మంగి బ్రాంచ్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. గోడౌన్‌ల నుండి నిత్యావసర వస్తువులను సకాలం లో డిపోలకు చేరేలా చూడాలని గోడౌన్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావుకు ఆమె సూచించారు. గోడౌన్ నిర్వహణ పట్ల సంతృప్తినివ్యక్తం చేసారు. ఈకార్యక్రమంలో విజిలెన్స్ అధికారి;ణి యం.వి.వి.ఎస్. ఉమాదేవి, బ్రాంచ్ మేనేజర్ విజయలక్ష్మి, గోడౌన్ సూపరిండెంట్ రౌతు శ్రీనివాసరావు, అక్కౌండెంట్ గౌరమ్మ, జూనియర్ అసిస్టెంట్ దళే మాతయ్యమ్మ, కాంట్రాక్ట్ సేల్స్ ఉమెన్ సంకురు సుబాషిణి, డీలరు కంచెం రాజ్యలక్ష్మి, గోడౌన్ డిఇఓ అపర్ణ పాల్గొన్నారు.

## నేడు కుక్కలకు ఏఆర్వీ వ్యాక్సిన్ : డా.తరుణ్‌కుమార్

రాజవొమ్మంగి, జూలై 5, ప్రభాతవార్త

జూలై ఆరో తేదీ శనివారం ప్రపంచ జ్యూనాసిస్ డే సందర్భంగా మండలంలో గల అన్ని రైతు సేవా కేంద్రాలు వద్ద పెంపుడు కుక్కలను ఏఆర్వీ వ్యాక్సిన్‌ను వేయడం జరుగుతుందని రాజవొమ్మంగి పశువైద్యాధి కారి డా.తరుణ్‌కుమార్ తెలిపారు. 200 డోసులు ఎఆర్వీ వ్యాక్సిన్‌లు సిద్ధంగా ఉన్నాయన్నారు.

## గిరి ప్రదక్షిణ భక్తులకు సౌకర్యంగా ఏర్పాట్లు చేపట్టండి

### విశాఖ జిల్లా కలెక్టర్ ఎంఎస్ హారేంధిర ప్రసాద్



విశాఖపట్నం,జూలై 5 ప్రభాతవార్త

సింహాచలంలో ఈ నెల 20న శ్రీవరాహ లక్ష్మినరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వ హించే గిరి ప్రదర్శనలో పాల్గొన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని విశాఖజిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ అధికారులకు సూచించారు. గురువారం ఆయన జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ ఇతర ఉన్నత అధికారులతో కలసి సింహాచలం దేవస్థానం తొలి పావంచ అడవివరం, అప్పుఘర్ ,లుంబిని పార్కు, సీతమ్మధార, కైలాసపురం, కైలాసపురం, మాధవధార మాధవ స్వామి, దేవాలయం పరిసరాలు, గోపాలపట్నం, మీదుగా సింహాచలం వరకు గిరి ప్రదక్షిణ రోడ్డు మార్గాన్ని పరిశీలించారు. సింహాచలం గిరి ప్రదర్శన రూట్‌మ్యాప్‌ను సింహాచలం దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరావు, రాంబాబు కలెక్టర్‌కు చూపించారు. అనంతరం గిరి ప్రదర్శనకు లక్షలాదిగా భక్తులు వస్తారని తొలి పావంచ వద్ద కొబ్బరి కాయలు కొట్టే మార్గంలో అధిక సంఖ్యలో బ్యారికేడ్లు కొబ్బరికాయలు కొట్టే ప్రదేశాలు ఎక్కువగా ఏర్పాటు చేయాలని సింహాచలం దేవస్థానం అధికారులను ఆదేశించారు. రోడ్డు మరమ్మతులు పారిశుధ్యం తాగునీరు, విద్యుత్ దీపాలు, మొబైల్ టాయిలెట్స్ అలాగే బీచ్‌లో స్నానానికి దిగే భక్తుల కొరకు లుంబినీ పార్కువద్ద జీవీఎంసీ ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జీవీఎంసీ కమిషనర్ కలెక్టర్ కు వివరించారు. అనంతరం సింహాచలం కొండపైకి వెళ్లే రెండు ఘాట్‌రోడ్ల ప్రవేశ మార్గాలను గిరి ప్రదర్శన రోడ్డు మార్గాన్ని పరిశీలించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మా ఇల్లు గిరి ప్రదర్శన రోడ్లు, లుంబినీ పార్కు, బీచ్‌లో పారిశుధ్య పనులు త్వరితగతిన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పర్యటనలో జీవీఎంసీ అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు, ప్రధాన ఇంజనీరు. రవి, కృష్ణంరాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, డిడిహెచ్ ఎమ్.దామోదరరావు, పర్యవేక్షక ఇంజనీర్లు కేవిఎన్. రవి, వినయ్ కుమార్, రామ్మోహన్‌రావు, వేను గోపాల్ 2,3,8 జోన్ల కమిషనర్లు శైలజ వల్లి, విజయలక్ష్మి, హేమవతి, కార్యనిర్వాహక ఇంజనీరు రత్నాకర్‌రెడ్డి, ఆర్కిటెలు భాస్కర్‌రెడ్డి, హస్సైన్ పాల్గొన్నారు.

## హరే కృష్ణ మూమ్మెంట్ ఆధ్వర్యంలో రథయాత్ర

విశాఖపట్నం, జూలై 5, ప్రభాతవార్త

హరే కృష్ణ మూమ్మెంట్ ఆధ్వర్యంలో శ్రీ జగన్నాథ రథయాత్ర ఉత్సవాన్ని ,ఎంవీపీ కాలనీలో గల ఐఎఎమ్ కాలేజ్ నుండి జూలై 7వ తేదీన అనగా ఆదివారం సాయంత్రం 4.30 గంటలకు ప్రారంభం అవుతుంది. జగన్నాథ రథచక్రాలను మన చేతులతో లాగే మంచి తరుణం. హరినామ సంకీర్తన భక్తుల కోలాటాలు ,మహాప్రసాదం వితరణ ఆధ్యాత్మికమైనసాంస్కృతిక ప్రదర్శనలతో ఈ రథయాత్ర ఐఎఎమ్ కాలేజీ నుండి ప్రారంభమై, ఎంవీపీ డబుల్‌రోడ్డు ,ఇసుకతోట, వెంకోజీపాలెం, గోతినోన్స్, ఎంవీపీ జువెల్లర్స్, సమతా కాలేజీ ,అప్పుఘర్ మీదుగా ఐఎఎమ్ కాలేజీ చేరుకుంటుంది. తదనంతరం జగన్నాథ స్వామికి మహా మంగళారతి భక్తులకు మహాప్రసాదం వితరణ జరుగుతుంది.

## విశాఖ ఉక్కుపై కేంద్రం వెంటనే ప్రకటన చేయాలి

విశాఖపట్నం, జూలై 5, ప్రభాతవార్త

విశాఖ ఉక్కు పరిశ్రమను అమ్మేనిర్ణయాన్ని రద్దు చేస్తున్నట్లు కేంద్ర బిజేపీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం వెంటనే ప్రకటన చేయాలని విశాఖ జిల్లా కార్మిక ప్రజా సంఘాల జేఏసీ డిమాండ్ చేస్తున్నారు, జేఏసీ సమావేశం నేడు సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో విశాఖ ఉక్కు ఎడల కేంద్ర బిజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కుట్రపూరిత చర్యలపై జేసీసీ భాగా స్వామ్య పక్షాల నాయకులు విస్తృతంగా చర్చించారు. స్టీల్ ప్లాంట్ ప్రభుత్వ రంగ సంస్థగా అమ్మడం ఇతర కార్మిక ప్రజా విధానాలను అమలు చేసేనందుకు పార్లమెంటు ఎన్నికల్లో కేంద్రంలో బిజెపి ప్రజలు మెజారిటీ లేకుండా తీర్పు నిచ్చారని సమావేశం హర్షించింది. జెడిఎస్ ఎన్డీఏ ప్రభుత్వం తన దివాలాకోరు ప్రైవేటీకరణ విధానాలపై వెక్కి తగ్గాలని డిమాండ్ చేశారు. ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు బి.భారతి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు యుఎస్ఎన్‌రాజు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఎం. వంటి, కెవిపిఎస్ జిల్లా నాయకులు ఎం.సుబ్బారావు, టి.వీరంజివి, వై.రాజు, జేవీపీ నాయకులు ఎన్.కె.రెహామాన్, పి.వెంకరమణ, టి.సాంబశివరావు, ఎస్.చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధికి సహకరించండి

విశాఖపట్నం, జూలై 5, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శుక్రవారం ఉదయం ఢిల్లీ పర్యటనలో కోరారు. విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్, పలువురు కేంద్ర మంత్రులను మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనలో భాగంగా కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ , కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డాతో భేటీ అయ్యారు. రాష్ట్రానికి కీలకమైన పలు ప్రాజెక్టుల గురించి ఈ సందర్భంగా చర్చించారు. రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు పెమ్మసాని చంద్రశేఖర్, ఇతర తెలుగుదేశం పార్టీ ఎంపీలు పాల్గొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన అంశాలను కేంద్ర మంత్రులతో ప్రస్తావించడంతోపాటు కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తగిన ప్రాధాన్యత నిస్తూ నిధులు కేటాయించాలన్న అంశంపై ప్రధానంగా చర్చలు జరిగాయి. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి పూర్తి సహకారం అందించాలని కోరారు.

## మహిళల నెలసరి సమస్యలకు
# శాశ్వత పరిష్కారం

### మెన్స్ట్రూవల్ కప్స్‌రాకతో నూతన ఒరవడి -దేశచరిత్రలోనే తొలిప్రయోగానికి వేదికైన ఏజెన్సీ -చింతూరు ఐటిడిఎ సహకారంతో మన్యం మహిళల చెంతకు



చింతూరు, జూన్ 05 ప్రభాతవార్త

ప్రకృతి ధర్మం ప్రకారం ప్రతి నెల మహిళల్లో సంభవించే బుతుచక్రం కొందరికి ఇబ్బందికరం గాను, మరికొందరికి అనారోగ్య సమస్యలకు దారితీయటం పరిపాటిగా మారింది. మారుమూల మన్యం ప్రాంతాల్లోని ప్రజలకు ఆధునిక పరిజ్ఞానం వైపు అవగాహన లేకపోవటం, ఆర్థికంగా సమ స్యల కారణంగా పాత పద్ధతుల ప్రకారం శానిటరి ప్యాడ్స్, క్లాత్ ఇతర పద్ధతులు పాటించి కొన్ని రకాల ఇబ్బందులు ఎదుర్కోవలసిన పరిస్థితి. దాంతో పాటు నిత్యం కోట్లది మంది మహిళలు దేశవ్యాప్తంగా శానిటరి ప్యాడ్స్ వాడటం అవి పర్యావరణానికి సైతం పెద్ద ముప్పు సమస్యగా మారినట్టు వైద్య ఆరోగ్యశాఖ, సైంటిస్టులు ఇప్పటికే గుర్తించారు. మహిళల బుతుచక్రం వచ్చిన ప్పుడు వారు పడే ఇబ్బందులు అంతాఇంతా కాదు. ఎన్నో ఆధునిక పద్ధతులు, ఎన్నోరకాల శానిటరి ప్యాడ్స్ అందుబాటు లోకి వచ్చినా పూర్తి స్ధాయిలో అవి సమస్య పరిష్కారానికి దోహదపడకపోవటమేగాక పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఆర్ధిక భారంగా సైతం మారింది పరిస్థితి. శానిటరి ప్యాడ్స్ వంటివి వాడటం వల్ల ఎక్కువ సమయం పనిచేయకపోవటం, అధిక రక్తస్రావం జరిగితె తలెత్తె ఇబ్బందులు,ప్రయాణాలు,విధుల నిర్వహణ, వ్యవసాయ పనులు, ఉద్యోగస్తులు ఈ సమయంలో చెప్పలేనన్న ఇబ్బందులు పడుతున్నట్టు తెలిసింది.ఈ సమస్య పరిష్కారానికి ఎన్నో కంపెనీలు ఎన్నో రకాల ప్రయోగాలు చేపట్టి ఎప్పటికప్పుడు నూతన పద్దలు అమలులోకి తెస్తూనే ఉన్నాయి. అయినా ఈ పరిస్థితిని చక్క దిద్దటానికి మెన్స్ట్రూవల్ కప్స్ ఒక పరిష్కార మార్గంగా కనిపించింది.మెన్స్ట్రూవల్ కప్స్ మార్కెట్‌లోకి వచ్చినా పెద్దగా దానిపై దృష్టి పెట్టినవాళ్ళ సంఖ్య చాలా తక్కువ.వాటిపై చాలా మందికి అవగాహన లేదు.మారుమూల ప్రాంతాల్లో ఉన్న మహిళలకు మెన్స్ట్రూవల్ కప్స్ ఉన్నట్టుగాని,వాటి ద్వారా తమ నెలసరి సమస్యల నుంచి వచ్చే ఇబ్బందుల నుండి బయట పడవచ్చు అనే అవగాహన కాని లేదు.మారుమూల మన్యం ప్రాంతాల్లో స్త్రీల్లో కొంతలో కొంత అవగాహన కల్పించి వారికి ఆర్ధిక సావలంభనతో పాటు సామాజిక ఎదుగుదలలో కీలకపాత్ర పోషిస్తున్న ప్రాజెక్టు వెలుగు.ఈ ప్రాజెక్టు ద్వారా దేశచరిత్రలోనే మొదటిసారిగా చింతూరు ఐటిడిఎ పరిధిలో మెన్స్ట్రూవల్ కప్స్ ఉపయోగించేలా ప్రాజెక్టు అమలుచేయటానికి తీవ్రంగా కృషిచేస్తున్నారు. చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిగా పనిచేస్తూన్న కావూరి చైతన్య ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టిసారించి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో దేశచరిత్రలోనే తొలిసారిగా ఈ ప్రాజెక్టును పైలెట్ ప్రాజెక్టుగా, చింతూరు ఐటిడిఎ పరిధిలోని కూనవరం మండలంలోని భగవాన్‌పురం యస్‌హెచ్‌జిలో పనిచేస్తున్న 10 మంది మహిళలను ఎంపిక చేశారు.వెలుగు మరియు వైద్యఆరోగ్యశాఖ సంయుక్తంగా స్త్రీ వైద్యనిపుణుల పర్యాయవేక్షణలో మెన్స్ట్రూవల్ కప్ వాడే విధానం,వాటి వల్ల ఉపయోగాలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగించి, స్త్రీలు వాటిని ఉపయోగించేలా చర్యలు చేపట్టారు.తద్వారా ఆ మహిళలు గతంకు భిన్నంగా వారి పరిస్థితులపై అధ్యయనం చేశారు.దాంతో తొలిసారిగా మెన్స్ట్రూవల్ కప్స్ వాడిన మహిళలు సంతృప్తి వ్యక్తం చేయటం ఖర్చు కూడా తగ్గటం కప్ ఒకటి రూ॥250 నుంచి 300లోపు మార్కెట్‌లో లభించటం ఒక ఒకప్ కొనుగోలు చేస్తె వేడినీటితో శుభ్రపర్చుకోని దాదాపు 5నుంచి10 సం॥ వరకు వాడుకోవచ్చని, కప్ వాడడం చాలా సురక్షితం, సునితంగా ఉన్నట్టు గుర్తించారు.అసలు మెన్స్ట్రూ వల్ కప్స్ అంటే ఎంటో అనే అనుమానాలు కూడా లేకపోలేదు.మెన్స్ట్రూవల్ కప్స్ అంటె అతి చిన్న కప్పు రూపంలో ఉన్న చిన్న వస్తువు.దీనిని యోనిలో అమర్చుకోని బుతుచక్రం సమయంలో రక్త స్రావం సమస్యల నుంచి పూర్తి స్థాయిలో బయటపడవచ్చు.దీనిని ప్లాస్టిక్, సిలికాన్, రబ్బరు వంటి వాటితో తయారు చేసి తిరిగి మరల మరల వాడుకునే అవకాశం ఉన్న కప్ దీని ద్వారా యోని సమస్యలు, రక్త స్రావం బయటకు రాకుండా ఉండటం పర్యావరణానికి హానికూడా లేకుండా ఉండటం వంటి ఎన్నో ఉపయోగాలు ఉండటంతో సామాజిక ఆరోగ్య కేంద్రాలు,స్త్రీ వైద్యనిపుణులు,పిహెచ్‌సిల పరిధిలో ప్రచారం, అవగాహన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.ప్రయోగాత్మకంగా వాటిని ఉపయోగించి ఇటీవల యస్‌హెచ్‌సికి చెందిర మహిళ సుధారాణి తన అనుభవాలను ఇతర మహిళలకు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ సమక్షంలో వివరించారు.ఐటిడిఎ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు,కళాశాలలు, యస్.హెచ్. జిల్లో ఉన్న వేలాది మంది వీటిని ఉపయోగించేలా చర్యలు చేపట్టి అవగాహన కల్పించేలా ఐటిడిఎ చర్యలు చేపట్టింది. అందుకోసం వైద్యఆరోగ్యశాఖ,వెలుగు సమాఖ్యలను రంగంలోకి దింపారు.ఎపి ప్రభుత్వ సహకారంతో ఐటిడిఎల ద్వారా తొలిదశలో ఉచితంగా ఈ కిట్లను పంపిణిచేసి మన్యం ప్రాంతా ల్లోని మహిళల్లో మెన్స్ట్రూవల్ కప్స్ వాడే విధంగా వారిలో చైతన్యం తీసుకొని వస్తె స్త్రీలకు సంభవించే వివిధ బుతుచక్ర సమస్యలు కొంతవరకు అయినా తగ్గించవచ్చు అనే ఆలోచనతో చింతూరు ఐటిడిఎ ద్వారా ఈ పైలెట్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు.దీనిని మన్యం ప్రాంత మహిళలు పూర్తి స్థాయిలో ఉపయోగించుకోని అనారోగ్య సమస్యల నుంచి దూరంగా ఉండాలని కోరుతూ ఈ కథనం.

## విధులలో అధికార దుర్వినియోగానికి పాల్పడితే కఠిన చర్యలే

### రౌడీ సస్పెక్ షీటర్స్ కదలికపై నిఘా ఉంచండి -సిబ్బందికి ఏ సమస్య ఉన్నా 7995095799 నెంబర్‌కు తెలిచపరచండి -త్రీ టౌన్‌పోలీసు స్టేషన్‌లను సీపీ శంఖబ్రత బాగ్చి ఆకస్మిక తనిఖీ

విశాఖక్రైమ్ ప్రభాతవార్త

విశాఖ నగరంలోని మూడవ పట్టణ పోలీస్ స్టేషన్లను సీపీ డా.శంఖబ్రత బాగ్చి శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. స్టేషన్ అనుకొని ఉన్న ఖాళీ ప్రాంతాలను శుభ్రముచేయించి మొక్కలు నాటాలని ఆదేశించారు. స్టేషన్ తో పాటుగా మరుగుదొడ్లను ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పెండింగ్ కేసులు తక్షణం పరిష్కరించాలని తెలిపారు. అన్ని రిజిస్టర్లు ఎల్లవేళలా అప్టెట్ గా ఉండాలని ఆదేశించారు. ఈసందర్భంగా సీపీ సిబ్బందితో మాట్లాడారు వారికి సమస్యలు ఏమైనా ఉంటే తెలపమని అడిగారు సిబ్బంది తెలిపిన కొన్ని సమస్యలు తక్షణ పరిష్కారం కొరకు చర్యలు తీసుకున్నారు. ఏ సమస్యలు ఉన్నా తాము ఇచ్చిన 7995095799 నెంబరుకు తెలియపరచమని తెలిపారు. ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగ వ్యవహరించాలని చెప్పారు. కేసులను పారదర్శ కముగా విచారణ చేసి త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. క్రైమ్ పోలీస్ స్టేషన్ ఆవరణలోగల సీజ్ చేయబడిన వినియోగంలో లేని వాహనాలను పాడవకుండా తగు చర్యలు తీసికోవాలని తెలిపారు. స్టేషన్ లో పలు విభాగాలలో పనిచేస్తున్న అధికారులు సిబ్బందితో వారి విధి విధానాలు నిర్వహిస్తున్న తీరు పరిశీలించి పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ రద్దీ ఉన్న ప్రాంతాలపై ఎక్కువ దృష్టి సారించాలనన్నారు. బ్లూ కోట్స్ ట్రాకోట్స్ పనితీరు పరిశీలించారు. ట్రాఫిక్ అవగాహనా కార్యక్రమాలను నిత్యం చేపట్టాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖానికి తీసికోవలసిన చర్యలపై చర్చించి, తగు ఆదేశాలు జారీ చేశారు. పర్యాటక ప్రాంతము ఎక్కువగా ఉన్న స్టేషన్ పరిధిలో ఎటువంటి దొంగతనాలు అసాంఘిక చర్యలూ జరగకుండా క్రైమ్ పోలీసులు పోలింసింగ్ చేయాలన్నారు. క్రైమ్ ప్రివెన్షన్ డిటెక్షన్ ప్రాసిక్యూషన్ కు ఎంతో ఉపయోగపడే సీసీటీవీ కెమెరాలు మరిన్ని వినియోగించు విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రౌడీ షీటర్స్ సస్పెక్ట్ షీటర్స్ ప్రతి కదలిక ఎల్లవేళాల పరిశీలంచాలన్నారు. గంజాయి రవాణాదారులను అరెస్టు చేయాలనీ స్టేషన్ల పరిధిలో ఒక్క గంజాయి షెడ్లర్ కూడా ఉండరాదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. విధులలో ఎటువంటి అధికార దుర్వినియోగానికి పాల్పడినా కఠిన చర్యలు తీసుకోబడతాయనీ కావున ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని తెలియజేశారు.

## కాసులిచ్చుకో.. కబ్జా చేసుకో..!

విశాఖపట్నం, జూలై 5, ప్రభాతవార్త

జీవీఎంసీ నాలుగో వార్డు కాపులుప్పడా రెవెన్యూ పరిధి మంగమారిపేట 314సర్వేనెంబర్ లో ప్రభుత్వ భూములు కబ్జాకు గురవ్వడంతో ప్రభాతవార్త ఆ విషయాన్ని శుక్రవారం కాసులిచ్చుకో...కబ్జా చేసుకో...! అనే కథనం ద్వారా వెలుగులోకి తీసుకొచ్చింది. దీంతో రెవెన్యూ అధికారులు సిబ్బందికి ఆదేశాలను జారీ చేశారు. అయితే ఆక్రమణలను తలగించడానికి అలసత్వం చూపించారు కోట్లు విలువచేసే ప్రభుత్వం స్థలాన్ని పరిరక్షించినట్లు కలరింగ్ ఇచ్చారు. దీంతో రెవెన్యూ అదికారులు తీరుపై స్ధానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. జీవీఎంసీ నాలుగో వార్డు కాలపుపాడు రెవెన్యూ 314 సర్వే నెంబర్లు సుమారు అర ఎకరం ప్రభుత్వ స్థలాన్ని ముక్కముక్కలుగా చేసి అక్రమించుకున్నారు. దీని విలువ సుమారు ఐదు కోట్లనై మాటే...అంత విలువైన ప్రభుత్వ స్ధలంలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నా ప్రభుత్వ అధికారులు కాలను మైకంలో పడి అక్రమ తొలగింపలు మమఅనిపించడం సర్వత్రా విమర్శలు గుప్పుమంటున్నాయి. సాక్షాత్తు ఆరీఓడవో ఎమ్మార్వో లు పూర్తి స్ధాయిలో అక్రమాలను తొలగించమని చెప్పినా కింద స్ధాయి రవెన్యూ అదికారులు మాత్రం ఆక్రమణదారులపై సానుభూతి చూపించడంలో ఆంతర్యం ఎంతో తెలియడం లేదు.. దీనికి సాక్ష్యమే మంగమూరి పేటలో శుక్రవారం అనధికారి నిర్మాణాల తొలగింపు..వాస్తవానికి ఎవరైనా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించినా ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు చేపట్టినా వాటని పూర్తిస్థాయిలో తొలగించి హెచ్చరికబోర్డులు ఏర్పాటు చేయడం పద్ధతి..కానీ భీమిలి రెవెన్యూ పరిధిలో మాత్రం సంభందిత అదికారులు కొత్త సంస్కృతిక తెర లేపుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి ఇప్పటికైనా రెవెన్యూ ఉన్నతాధికారులు గ్రహించి మంగమారిపేట 314సర్వేనెంబర్‌లో కబ్జాకు గురవుతున్న అరెకరం ప్రభుత్వ భూమిని పరిరక్షించి అందులో ఆక్రమ నిర్మాణాలను తొలగించాలని స్ధానికులు కోరుకోంటున్నారు.

## నగర పరిశుభ్రతపై ఐఎన్ఏఎస్‌లో జివిఎంసీ పిపిటీ

### -జీవీఎంసీ అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావు



విశాఖపట్నం, జూలై 5, ప్రభాతవార్త

విశాఖ నగర పరిశుభ్రతకు నేవల్ ఆర్మమెంట్ డాపాట్ అధికారులు, ఉద్యోగులు సహకరించి నగరాన్ని మరింత సుందర నగరంగా విశాఖను తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ డా.వి సన్యాసిరావు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన విశాఖ నేవల్ ఆర్మమెంట్ డిపాట్ ఐఎన్ఏఎస్ చీఫ్ జనరల్ అధికారులకు ఉద్యోగులకు విశాఖనగర స్వచ్ఛతపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈసందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ విశాఖను మరింత ఆకర్షణీయ నగరంగా తీర్చిదిద్దేందుకు ఐఎఎఎస్ అధికారులు ఉధికారులు ఉద్యోగులు సహకరించాలని నగర ప్రజలు, పరిశ్రమలు, అదికారులు, ఉద్యోగులు నగర సుందరీకరణకు పాటుపడాలని ముఖ్యంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్2016 యాక్ట్ తను అనుసరించి పరిసరాల పరిశుభ్రతను పాటించాల న్నారు. ఎకో వైజాగ్ క్యాంపియన్ స్వచ్ఛ సర్వేక్షన్ సింగల్ యూస్ ప్లాస్టిక్ బీచ్ పరిశుభ్రత మొదలైన అంశాల పై పవర్‌పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా ఆయన అవగాహనను కల్పించారు. బీచ్ క్లీనింగ్ కార్యక్రమములలో నేవల్ అధికారులు లోనే ఉత్తమ స్ధానం పొందుతూ ప్రపంచ దేశాలకు పరిశుభ్ర నగరంగా ఆదర్శంగా నిలుస్తుందని మరింత సుందరంగా నగరాన్ని తీర్చిదిద్దేందుకు ఎకో వైజాగ్ గా అభివృద్ధి చేయుటకు జీవీఎంసీ ప్రజల సహకారాలు కోరుతూ ఏన్నో ప్రచార అవగాహన కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఈసందర్భంగా ఇండియన్ నేవల్ ఆర్మమెంట్ డిపాట ఛీఫ్ జనరల్ మేనేజర్ పిజె నివారే జనరల్ మేనేజర్ రాజుపాల్ సింగ్ ఇతర అధికారులు విశాఖ నగర స్వచ్ఛతకు సహకరిస్తామని తెలిపారన్నారు.

## గంజాయి రహిత రాష్ట్రాన్ని చూడబోతున్నాం...

నక్కపల్లి, జూలై 5, ప్రభాతవార్త

గంజాయి రహిత రాష్ట్రంగా చూడబోతున్నామని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. పాయకరావుపేటలో శనివారం స్థానిక విలేకరులతో అనిత మాట్లాడుతూ పట్టణ గర్ల్స్ హైస్కూల్ ప్రాంతంలో గంజాయి సేవిస్తున్న కొంతమంది యువకులు స్కూల్ ఆడపిల్లల్ని ఇబ్బంది పెడుతున్నట్లు స్టాఫ్ సమస్య దృష్టికి తీసుకువచ్చినట్లు తెలియజేశారు. దీంతో బాలికల పాఠశాల పరిసర ప్రాంతం వద్ద నిఘా విభాగంలో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది గర్ల్స్ హైస్కూల్ ప్రాంతాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఆడపిల్లలకు రక్షణ కల్పిస్తామన్నారు.ఆడపిల్లలను ఇబ్బంది పెట్టే వారిని ఉపేక్షించకుండా తగిన విధంగా చర్యలు తీసుకుంటమన్నారు. పాయకరావుపేట నియోజక వర్గంలో మండలంలో హైస్కూల్లో విద్యార్థులు వసతి సౌకర్యాలు పర్యవేక్షించడం జరిగిందన్నారు. విద్యార్థులకు సౌకర్యాలు ఎలా ఉన్నాయి. వాళ్లకు మధ్యాహ్నం భోజన పథకం అక్రమంగా అందుతుందా అనే విషయాలపై ఆరా తీయడం జరిగిందన్నారు. పాఠశాల పరిసర ప్రాంతాలలో గంజాయి రవాణా జరుగుతుందా గంజాయి వ్యాపార కార్యకలాపాలు జురుగుతున్నాయా అనే సందేహాపై సమగ్ర దృష్టిసారిస్తున్నట్లు చెప్పారు. పాఠశాల పరిసర ప్రాంతాలలో పోలీసులు అప్రమత్తమయ్యారని తెలియజేశారు.

### జగన్నాథ స్వామి రథయాత్ర నేపథ్యంలో
## అధికారులతో సీపీ సమావేశం

### -ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆదేశాలు

విశాఖక్రైమ్ ప్రభాతవార్త

విశాఖ నగరలంలో ఈనెల 7వతేదీ జరగనున్న జగన్నాధస్వామి రథయాత్ర నేపథ్యంలో ముందుస్తు చర్యలపై సీపీ డా. శంఖబ్రత శుక్రవారం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా టౌన్‌కొత్త రోడ్డులో గతంలోజరిగిన పలు జగన్నాధ స్వామి రథయాత్ర సంబంధిత డ్రోన వీడియోలను పరిశీలించారు రథయాత్రకు వచ్చే భక్తులతోపాటు గా నగర ప్రజలకు ఎటువంట అసౌకర్యం కలగకుండా, ఎక్కడా ట్రాఫిక్ స్తంభించి పోకుండా తగు ముందస్తు చర్యలపై చర్చించి పలు ఆదేశాలు జారీ చేశారు. జగన్నాధస్వామి రథయాత్ర జరుగుతున్న ప్రాంతమంతా సరిపడా లైటింగ్ ఉండేట్లు చూడాలనీ భక్తుల రద్దీ దృష్టిలో పెట్టుకొని అవసరమైన రోప్ పార్టీలను ఏర్పాటు చేయాలన్నారు. నేరాలకు తావుతేకుండా తగు క్రైమ్ పార్టీలను ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైన వాహనాలకు గుర్తింపు కలిగిన పాస్‌లను ఇవ్వాలన్నారు. త్రోపు లాటలు, ఇతర అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూసుకోవాలనిఆదేశాలు జారీ చేశారు. ఈసమావేశంలో జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కే ఫక్కిరప్ప, డి సి పి-1 (ఎల్ అండ్ ఓ) బి లక్ష్మీనారాయణ డిసిపి(క్రైమ్) పి వెంకటరత్నం నగర ట్రాఫిక్ ఉన్నతాధికారులు నగర ఏడిసిపిలు సంబందిత ఏసీపీలు స్టేషన్ ఎస్‌హెచ్ ఓ లు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

అనకాపల్లి, జూలై 5, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా అభివృద్ధిలో ఏపీలో ముందుండేలా నిరంతరం కృషి చేస్తానని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కరానికై ప్రయత్నిస్తానని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ పేర్కొన్నారు. జిల్లాలో సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కరం కోసం నిరతరం శ్రమిస్తానని చెప్పారు. అనకాపల్లి జిల్లా నూతన కలెక్టర్ గా విజయకృష్ణన్ శుక్రవారం కలెక్టరేట్లోని తన ఛాంబర్లో ఉదయం 10.10గంటలకు బాధ్యతలు స్వీకరించారు రాష్ట్ర ప్రభుత్వ మర్గాదర్శకాలకు అనుగుణంగా ప్రజల సంక్షేమానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన విజయ కృష్ణన్‌కు జిల్లా అధికారులు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు తన ఛాంబర్లో కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కెవి మురళీకృష్ణ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విజయభాస్కర్ జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి చిన్నికృష్ణ, నర్సీపట్నం రెవిన్యూ డివిజనల్ అధికారి హెచ్ బి జయరామ్, స్పెషల్ గ్రేట్ డిప్యూటీ కలెక్టర్ ఎస్ వి ఎస్ సుబ్బలక్ష్మి కలెక్టరేట్ ఏవో బి.రాజేశ్వరరావు, ఇతరవిభాగాల సూపరింటెండెంట్లు వివిధ శాఖల జిల్లా స్ధాయి అధికారులు వైద్యాధికారులు తహశీల్దారు ఎంపీడీవోలు పోలీసు శాఖకు చెందిన అధికారులు సిబ్బంది కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## నూకాంబికను దర్శించుకున్న నూతన కలెక్టర్

అనకాపల్లి, జూలై 5, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఇలవేల్పు, అనకాపల్లి గరవరపాలెంలో వెలసిన శ్రీనూకాంబికమ్మవారిని శుక్రవారం అనకాపల్లి జిల్లా కొత్త కలెక్టర్ కే. విజయకృష్ణన్ దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అధికారులు మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మండపంలో ఆశీర్వచనం చేసి అమ్మవారి చిత్రపటం, ప్రసాదాన్ని ఈవో బండారి ప్రసాద్ అందజేశారు. టిడిపి, జనసేన పార్టీ నాయకులు పీలా నాగశ్రీను, బిఎస్ఎన్ కే. జోగినాయుడు, తాడి రామకృష్ణ, ఆళ్ల రామచంద్రరావు , తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్‌సిటీలో వెంకన్న స్వామి 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు

విశాఖపట్నం, జూలై 5, ప్రభాతవార్త

గ్రీన్‌సిటీ యాదవ జగ్గరాజు పేట ప్రాంతంలో కొలువు తీరిన శ్రీ లక్ష్మీ ఆండాళ్ సమేత శ్రీ వైభవ్ వెంకటేశ్వర స్వామి వారిని దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ దర్శించుకున్నారు. దేవస్థానంలో శ్రీ వైభవ్ వెంకటేశ్వరస్వామి వారి 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. స్వామి వారి దర్శనం చేసుకొని తీర్థప్రసాదములు స్వీకరించారు. అనంతరం స్వామి వారి అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ బ్రహ్మాండ నాయకుని సేవలో ప్రతి సంవత్సరం పాల్గొనే అవకాశం కల్పిస్తున్న వైజాగ్ ప్రొఫైల్ వారికి కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వైజాగ్ ప్రొఫైల్ గ్రూప్ వారి కుటుంబ సభ్యులు స్థానిక ప్రజలు మోహిత్, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సీపీ శంఖబ్రత బాగ్చీ దూకుడు

విశాఖక్రైమ్, ప్రభాతవార్త:

విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ రోజంతా ప్రజా సమస్యల పరిష్కారానికి దూకుడుగా పనిచేస్తున్నారు. తాజాగా ఎన్ఆర్ఐ ఆసుపత్రిలో వెలుగు చూసిన కిడ్నీ రాకెట్ కేసులో నిజాలను వెలికితిసి నిందితులను అరెస్ట్ చేసేందుకు సీపీ శంఖబ్రత బాగ్చీ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. నగరానికి చెందిన మూల వెంకట సత్యనారాయణ గోపి భార్యకు కిడ్నీ మార్పిడి చేయాల్సి ఉండగా దాతల నుంచి కిడ్నీలు ఇప్పిస్తామని సీతమ్మధారలో ఉన్న ఎన్ఆర్ఐ ఆసుపత్రి వైద్యురాలు వాణీ, కోఆర్డినేటర్ అనిల్ కలిసి రూ. 28లక్షలు అడిగారు భార్య ప్రాణాలను కాపాడుకోవడానికి సిద్ధమైన గోపీ దఫదఫాలుగా రూ.10లక్షలు ముట్టజెప్పాడు ఆ తర్వాత కిడ్నీ ఏర్పాటు చేయకుండా ఆ ఇద్దరూ ముఖం చాటేయడంతో బాధితులు ప్రభుత్వం ఫథకం జీవన్‌దాన్ ను ఆశ్రయించారు. తర్వాత తన డబ్బును తిరిగి ఇచ్చేయాలని గోపీ వారిని అడిగారు.

అయినప్పటికీ డబ్బులు చెల్లించకపోవడంతో భాదితుడు ద్వారకా పోలీసులిన ఆశ్రయించడంతో అనిల్ వాణిలపై పోలీసులు కేసు నమోదు చేశారు. కనీస నిబంధనలు పాటించకుండా కిడ్నీలేర్పాటు చేస్తామని అసుపత్రి సిబ్బంది చెప్పడం వెనుక అనుమానాలు వ్యక్తం చేస్తూ పోలీసులు విచారణను వేగవంతం చేశారు. ఈకేసు విషయం సీపీ శంఖబ్రత బాగ్చీకి తెలియజేయడంతో తెలియజేయడంతో ప్రత్యేక దృష్టి సారించారు. విచారణకై ప్రత్యేక బృందానిన ఏర్పాటు చేశారు. ఈ స్పెషల్ టీమ్ లో పర్యవేక్షణాధికారులుగా డీసీపీ-1 బి. లక్ష్మీనారాయణ, ద్వారకా సబ్ డివిజన్ ఏసీపీ ఎస్ రాంబాబును విచారణాధికారిగా ద్వారకా సీఐ ఎస్ రమేష్‌ను సహాయకులుగా పెందుర్తి ఎస్ఐ అసిరితాత, పద్మనాభం ఎస్ ఐ జె సురేష్ పెందుర్తి కానిస్టేబుళ్ళు ఆర్ సంతోష్ ఎస్ వాసు (పీసీ 2574) గోపాలపట్నం ట్రాఫిక్ కానిస్టేబుల్ జె శివ (పీసీ 3039) ఎంవీపీ కానిస్టేబుల్ బి మహేష్ (పీసీ 3041) లను బృంద సహాయకులుగా నియమిస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు.

# నేడు ఎంపీ కలిశెట్టి విజయోత్సవ ర్యాలీ...!.

**విజయనగరం, జులై 5 ప్రభాతవార్త ప్రతినిధి**

విజయనగరం పార్లమెంటు సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసిన కలిశెట్టి అప్పల నాయుడు తొలిసారిగా శనివారం విజయనగరం వస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు, కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నారు. ర్యాలీ ఉదయం పది గంటలకు విశాఖ విమానాశ్రయం నుంచి బయలుదేరి మద్దిలపాలెం, ఇసుకతోట, ఎండాడ మీదుగా రాజాపులోవ చేరుకుంటుంది. అక్కడ భోజన విరామం అనంతరం కలిశెట్టి విజయనగరం చేరుకుంటారు. అక్కడి నుంచి నాతవలస, పైడిభీమవరం మీదుగా రణస్థలం చేరుకుంటారు. ఆ తర్వాత రణస్థంలోని రామతీర్థం జంక్షన్ వద్ద జరిగే సభకు విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారని కలిశెట్టి కార్యాలయం ద్వారా విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

# రాజధాని నిర్మాణం కోసం కలిశెట్టి వితరణ...!.



**విజయనగరం, జులై 5 ప్రభాతవార్త ప్రతినిధి**

విజయనగరం పార్లమెంటు సభ్యుడు కలిశెట్టి అప్పల నాయుడు తన ఔదార్యాన్ని చాటుకున్నారు. అమరావతిలో రాజధాని నిర్మాణానికి తనకు తొలిసారిగా అందిన గౌరవ వేతనాన్ని ఆయన వితరణగా అందచేశారు. ఈమేరకు తనకు గౌరవ వేతనంగా అందిన ఒక లక్షా 57 వేల రూపాయల చెక్కును కలిశెట్టి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి శుక్రవారం స్వయంగా అందచేశారు. దీనిపై సీఎం చంద్రబాబు స్పందిస్తూ కలిశెట్టికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# విద్యతోటే ఉన్నత స్థానం...!.

## విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతి రాజు

**విజయనగరం, జులై 5 ప్రభావార్త ప్రతినిధి**



విద్యతో ఉన్నత స్థానాలను అధిరోహించ వచ్చని విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి రాజు అన్నారు. శుక్రవారం ఆమె స్థానిక కస్పా పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లను పుస్తకాలను అందచేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందన్నారు. అవసరం మేరకు ఉపాధ్యాయుల పోస్టులను కూడా భర్తీ చేస్తుందన్నారు. విద్యాపరంగా ప్రభుత్వం అందచేస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆమె ఆకాంక్షించారు. విద్యార్థులపై ఎలాంటి వత్తిడి లేని నిర్ణయాలను మాత్రమే ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.

# ఎమ్మెల్సీ హరిప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపిన వబ్బిన

**శృంగవరపుకోట, జూలై 5 ప్రభాతవార్త :**



ఎమ్మెల్సీగా ఎన్నికైన పి.హరిప్రసాద్‌కు ఎస్.కోట నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్‌చార్జి వబ్బిన సత్యనారాయణ శుభాకాంక్షలు తెలిపారు. మంగళగిరిలో జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్సీ హరప్రసాద్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వబ్బిన మాట్లాడుతూ జనసేన పార్టీ స్థాపించిన నాటి నుంచి హరిప్రసాద్ పార్టీ రాజకీయ వ్యవహారాల కార్యదర్శిగా పనిచేస్తున్నారని పార్టీకి ఎనలేని సేవలు అందించాలని అందువల్ల పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆయనకు ఎమ్మెల్సీగా సముచిత స్థానాన్ని కల్పించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో పలువురు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# స్పెషల్ డ్రైవ్‌లో వాహనాలకు ఫైన్ : టౌన్ సిఐ

**సాలూరు, జూలై 5 ప్రభాతవార్త :**



సాలూరు పట్టణ టౌన్ పోలీస్‌స్టేషన్ ఎదురుగా ఉన్న జాతీయ రహదారిపై సిఐ వాసునాయుడు ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. వివరాల్లోకి వెళితే శుక్రవారం ఉదయం నిర్వహించిన ఈ డ్రైవ్‌లో నెంబర్ ప్లేట్ లేని 20 ద్విచక్ర వాహనాలను గుర్తించి వెంటనే పోలీస్టేషన్‌కి తరలించి అపరాధ రుసుము వేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలను నడపడం మోటార్ వాహనాల యాక్ట్ ప్రకారం నేరమన్నారు. కాబట్టి వాహనదారులు వారి వాహనాలకు నెంబర్ ప్లేట్ సక్రమంగా ఉండేటట్లుగా చూసుకోవాల్సిందిగా సూచించారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించడమే

**పాచిపెంట, జూలై 5 ప్రభాతవార్త :**



రైతులకు అందుబాటులో ఉంటూ వారికి రైతులు పంటలు పండించే సమయానికి సరైన సూచనలు అందజేసి సాగుఖర్చును తగ్గిస్తూ దిగుబడిని పెంచడమే ధ్యేయమని ఏఓ కొల్లి తిరుపతిరావు అన్నార. మండలంలో శుక్రవారం కోష్టవలస గ్రామంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో మాట్లాడుతూ నాణ్యమైన అధిక పంట దిగుబడులు సాధించాలంటే వ్యవసాయ భూమి బలంగా ఉండాలని ఎలాంటి పోషక లోపాలు లేకుండా భూమిలో సేంద్రీయ, కర్బనం శాతం ఒక శాతం కంటే ఎక్కువ ఉండాలని కానీ ప్రస్తుతం 0.01 కంటే తక్కువగా ఉండటం వల్ల పంటలలో దిగుబడులు ఘనీయంగా తగ్గిపోతున్నాయన్నారు పంటల దిగుబడికి రసాయన ఎరువుల మీద ఎక్కువగా ఆదార పడాల్సి వస్తుందని కాబట్టి సేంద్రీయ ఎరువులు రసాయన ఎరువులతో కలిపి సమతుల్యంగా వాడుకోవాలన్నారు. కలుపు మందులు ఎక్కువగా వడటం వల్ల ఆరుద్ర పురుగులు వానపాములు వంటి అనేక ఉపయోగకరమైన పురుగు నశించిపోతాయన్నారు. కాబట్టి రసాయన గుళికలు రసాయన కలుపు మందులకు పూర్తిగా రైతులు స్వస్తి పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వినోద్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

# భూసర్వే రద్దు చేయాలి



**రామభద్రపురం, జూలై 5 ప్రభాతవార్త :**

సమగ్ర భూ రీసర్వే పేరిట గత ప్రభుత్వం చేపట్టిన సర్వేను రద్దు చేయాలని జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మజ్జి రాంబాబు కోరారు. ఈ మేరకు మండల తహశీల్దార్ సులోచనారాణికి గురువారం వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ భూ సర్వే అనేక లోపాలతో జరగడం వల్ల రైతు ఇక్కట్లు వర్ణణాతీతంగా ఉన్నాయన్నారు. అధిక విస్తీర్ణం ఉన్న రైతుకు స్వల్ప విస్తీర్ణం ఉన్న రైతుకు అధిక విసీర్తణం నమోదైందని దీనివల్ల అవసరం మేరకు భూములు అమ్మకాలు కొనుగోలు చేసి సమయంలో సబ్ రిజిస్టార్ కార్యాలయంలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన చెందారు. రిజిస్ట్రేషన్ జరగక అత్యవసర పరిస్థితుల్లో నగదు దొరక్క రైతాంగం ఇక్కట్లకు గురవుతున్నారన్నారు. అలాగే నిర్ణీత సమయానికి సర్వే పూర్తి చేయాలనే ఆంక్షలతో ఫీల్డ్ మీదకు వెళ్ళకుండా రైతుల సమక్షంలో సర్వే చేయకుండా సిబ్బంది తూతూ మంత్రంగా సర్వే మమ అనిపించేశారు. దీనివల్ల భూ రికార్డులు తప్పులు తడకగా నమోదయ్యాయన్నారు. నూతన రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రీ సర్వే రద్దు చేసి సమగ్ర భూ సర్వే చేయించి రైతులు న్యాయం చేయాలని కోరారు.

# పురిటిపెంట ఆసీలు పాటు రూ.1,60వేలకు

**గజపతినగరం, జూలై 5 ప్రభాతవార్త :**



రెండుసార్లు వాయిదా పడుతూ వచ్చిన పురిటిపెంట రోజువారీ మార్కెట్ వసూలకు గాను శు క్రవారం మధ్యాహ్నం నిర్వహించిన ఆసీలు వేలంపాట ఎట్టలకే ఖరారైంది. ఇన్‌చార్జి ఈవోపిఆర్‌డి సుదర్శనరావు, కార్యదర్శి జనార్థనరావు, సర్పంచ్ విజయలక్ష్మి, ఉప సర్పంచ్ మండల సురేష్ సమక్షంలో మూడోసారి నిర్వహించిన ఈ వేలంపాటలో ఐదుగురు పాటదారులు పాల్గొన్నారు. శనపతి బంగారమ్మ అత్యధికంగా లక్షా 69 వేల రూపాయలకు పాడి ఆసీలు వేలంపాటను తన సొంతం చేసుకున్నారు. దీంతో బంగారమ్మకు వేలం పాటను ఖరారు చేస్తూ డిఎల్‌పిఒ అనుమతికి ఇక్కడ పంచాయతీ అధికారులు సిఫార్సు చేశారు.

# భూమిని సారవంతం చేసుకోవాలి



**గరుగుబిల్లి, జూలై 5 ప్రభాతవార్త :**

మండలంలోని ఖడ్గవలస, లఖనాపురం గ్రామాలలోని ప్రకృతి వ్యవసాయం ద్వారా చేస్తున్న రైతులు వేసుకున్న నవధాన్యాలు సాగును ఆర్‌వైఎస్ఎస్ ట్రాన్స్ఫర్మేషన్ సభ్యుడు ఎస్.రాజారావు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు అందరూ తప్పనిసరిగా భూమిని సారవంతం చేసుకోవడానికి నవధాన్యాలు వేసుకోవాలన్నారు. 20నుంచి 30 రకాలు విత్తనాలు వల్ల బహుళ ప్రయోజనం కలుగుతుందన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు సాధించడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రతి రైతు తప్పనిసరిగా తీసుకునేలా రాష్ట్రంలో అన్ని జిల్లాలలో ప్రణాళికలు తయారు చేశామన్నారు. సిబ్బందితో రైతులు సహకరిస్తే అమలు చేయడం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటలకు మంచి డిమాండ్ ఉంటుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం, దేశం పురోగాభివృద్ధి చెందడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎప్ఎజి అన్నపూర్ణ, దేవీ ప్రసాద్, రైతులు సత్యనారాయణ, శరత్, పోలినాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్టూడెంట్స్ కిట్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**బలిజిపేట, జూలై 5 ప్రభాతవార్త :**



ప్రభుత్వం అందజేస్తున్న స్టూడెంట్స్ కిట్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని బలిజిపేట మండల విద్యాశాఖ అధికారి సామల సింహాచలం అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ ప్రాథ మిక పాఠశాల చిన్నారులకు యూనిఫాం వస్త్రాలు, బూట్లు, తదితర స్టూడెంట్ కిట్స్‌ను ఎంఈవో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు స్కూల్ బ్యాగ్ షూస్, యూనిఫాం మొదలైనవన్నీ ఉచితంగా అందజేస్తున్నారని వీటిని విద్యార్థులు వినియోగించుకుని చక్కగా చదువుకోవడం ద్వారా మంచి భవిష్యత్ ఉంటుందని తెలిపారు. హెచ్.ఎం తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంఈఓల సమస్యలపై డీఈవోకి వినతి



**పార్వతీపురం, జూలై 5 ప్రభాతవార్త :**

జిల్లాలో పని చేస్తున్న ఎంఈవో ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు పార్వతీపురం మన్యం జల్లా విద్యాశాఖాధికారిణి జి.పగడాలమ్మ హామీ ఇచ్చారని ఎంఈఓ 1 అసోసియేషన్ ఏపీ రాష్ట్ర అద్యక్షుడు సామల సింహాచలం తెలిపారు. ఈ మేరకు శు క్రవారం ఎంఈవో 1 అసోసియేషన్ మన్యం జిల్లా నాయకులు ఎస్.నాగభూషణరావు, డి.గౌరునాయుడులతో కలిసి డీఈవోకి వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. ముఖ్యంగా ఏంఈవో కార్యాలయాల నిర్వహణ గ్రాంట్స్ గత ఏడాది నుంచి విడుదల చేయకపోవడం వల్ల ఆఫీస్ నిర్వహణ ఖర్చులు ఏంఈవోలు భరించాల్సి వస్తోందని ఇందల్ల ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. అదేవిధంగా ఏంఈవో 1,2లకు ప్రభుత్వ ఉత్తర్వులు 89 ప్రకారం జాబ్‌చార్ట్ అమలు చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. ఏంఈవో కార్యాలయాలుగా ఉన్న మండల వనరుల కేంద్ర భవనాలు చాలా వరకు శిథిలావస్థకు చేరిన నేపథ్యంలో ఎమ్మార్సీలను ఆధునీకరించడానికి తగిన ప్రతిపాదనలు ఉనన అధికారులు పంపించాలని కోరడం జరిగిందన్నారు. ఈ మ వినతిపై డీఈవో సానుకూలంగా స్పందించారని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. తమ సమస్యల పట్ల చక్కగా స్పందించిన డీఈఓ ఎంఈవో అసోసియేషన తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు సామల పేర్కొన్నారు.

# యువత సామాజిక సేవకు ముందుకు రావాలి

**చీపురుపల్లి, జూలై 5 ప్రభాతవార్త :**



చీపురుపల్లి రామాంజనేయ కాలనీ హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆశయ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నెల రోజులు పాటు విజయనగరం సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఇంటర్న్షిప్‌లో భాగంగా కమ్యూనిటీ రూరల్ డెవలప్‌మెంటు కార్యక్రమంలో ఆశయ సంస్థ ద్వారా రక్తదానం, అవగాహన సంచార గ్రంథాలయం వివిధ సామాజిక సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశయ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ మాట్లాడుతూ నేటి యువతరం చదువుతో పాటు సామాజిక సేవ చేయడానికి ముందుకు రావాలని గ్రామల అభివృద్ధికి సహకరించాలని రావాలని పిలుపునిచ్చారు. అనంతరం వారికి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీతం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు సాయి, వినయ్, సంధ్య, రమ్య మాదవ్, సౌజన్య వారికి అభినందించారు.

# వికలాంగుని సంఘ ప్రెసిడెంట్‌ను సన్మానించిన మావుడి



**మక్కువ, జూలై 5 ప్రభాతవార్త :**

పార్వతీపురం మన్యం జిల్లా వికలాంగుల సంఘం ప్రెసిడెంట్‌గా ఎన్నికైన పొట్నూరు నారాయణరావును తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మావుడి ప్రసాదరావు నాయుడు తన నివాసంలో సన్మానించారు. ఈ సందర ్భంగా ప్రసాదరావు నాయుడు మాట్లాడుతూ సంఘ నాయకునిగా ఎన్నిక కావడం ఎంతో సంతోషకమన్నారు. మన్యం జిల్లా ప్రెసిడెంట్‌గా బాధ్యత ఉందన్న విషయాన్ని గుర్తించుకుని ముందుకు సాగాలని నారాయణరావుకు ఆయన సూచించారు. జిల్లా ప్రెసిడెంట్‌గా అందరినీ కలుపుకుంటూ వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు వికలాంగులు పాల్గొని కేక్ కట్ చేశారు.

# విద్యుదాఘాతంతో భార్యాభర్తలు మృతి...!.

**మెంటాడ (ఉమ్మడి విజయనగరం జిల్లా) జూలై 5 ప్రభాతవార్త :**



ఉమ్మడి విజయనగరం జిల్లా మెంటాడ మండలంలో విషాదం చోటు చేసుకుంది. విద్యుదాఘాతంతో భార్యాభర్తలు మృతి చెందారు. మండలంలోని మీసాలపేట గ్రామంలో శుక్రవారం ఉదయం ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. కె.ఈశ్వరరావు అనే వ్యక్తి శుక్రవారం ఉదయం పొలంలోకి నీరు కట్టడానికి వెళ్ళి విద్యుత్ తీగలు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలియని ఈశ్వరరావు భార్య ఆదిలక్ష్మి భర్త ఇంకా ఎందుకు రాలేదోనని పొలానికి వెళ్ళింది. పొలంలో భర్త పడి ఉండడాన్ని గమనించి లేపుదామని తాకగా విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఆమె కూడా అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన దంపతులకు ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు.

# కౌలు రైతులకు అవగాహన



**లక్కవరపుకోట, జూలై 5 ప్రభాతవార్త :**

మండలంలోని పలు గ్రామాలలో కౌలు రైతులకు వ్యవసాయశాఖ అలాగే రెవెన్యూ శాఖ అధికారుల ఆధ్వర్యంలో కౌలు రైతుకార్డ్స్‌పై అవగాహన కార్యక్రమాలు శుక్రవారం నిర్వహించారు. రంగాపురం గ్రామంలో జరిగిన సదస్సులో ఎల్.కోట మండల వ్యవసాయ అధికారిణి స్వాతికుమారి పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం 11 నెలలు వ్యవధిలో కూడిన సిసార్‌సి కార్డ్స్ వల్ల కౌలు రైతులు బ్యాంకు రుణాలు రైతు భరోసా ఇతర ప్రభుత్వ సబ్సిడీ విత్తనాలు పంటలు బీమా వంటివి పొందవచ్చున్నారు. ఈ నెల 10 వరకు గ్రామ విఆర్ఒ, విఆర్ఎల ఆధ్వర్యంలో ఈ సదస్సులు నిర్వహించి అర్హత ఉన్న రైతులను సిసిఆర్‌సి కార్డుకి ఎంపిక చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార క్రమంలో ఆయా గ్రామాల విఆర్ఒలు రైతులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

# తెలుగు సైన్యం వెంట నేనుంటా ఎమ్మెల్యే జగదీశ్వరి

**కురుపాం, జూలై 5 ప్రభాతవార్త :**



తెలుగుదేశం కార్యకర్తల సైన్యం వెంట నేను మీకు అండగా ఎప్పుడూ ఉంటానని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. శుక్రవారం అభినందన సభ విజయోత్సవ కార్యక్రమం కురుపాంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైరుచర్ల విరేష్‌చంద్రదేవ్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. మొదటగా కురుపాం దూళికేశ్వరాలయం నుంచి బారీ ఊరేగింపు మెయిన్ రోడ్డు గుండా సాయిబాబా గుడి ఎదురుగా ఉనన సీతయ్యమ్మ గ్రౌండ్ వరకు బారీ ఎత్తున వేలా మంది కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో అడుగడుగునా హారతులు ఇస్తూ శాలువలు కప్పుతూ దండలతో ప్రతి ఇంట ఘనంగా ఆమెకు అభినందలు తెలిపారు. ఊరేగింపు అనంతరం రాష్ట్ర కార్యదర్శి విరేష్‌దేవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు ఎనిన కష్టాలు పడ్డారో తనకు తెలిసినని అందుకు తాను మీ వెంట అండగా ఉంటానని అందుకు ఏ ఒక్కరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. సభకు అధ్యక్షతన వహించిన వీరేష్‌దేవ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఐదు మండలాల నాయకులు కార్యకర్తలు ఎంతో కష్టపడి 30 సంవత్సరాలు తరువాత మళ్ళీ టీడీపీ అడ్డగా కురుపాం నియోజకవర్గం మారిందని అది మీ ఆశీస్సులేనన్నారు. తనకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడ, లోకేష్ అప్పగించిన పనిని మీ అందరి సహకారంతో జగదీశ్వరిని గెలిపించుకోగలిగామనా న్నరు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంప ఆర్టీ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి దత్తి లక్ష్మణరావు, జియ్యమ్మవలస మండల అధ్యక్షుడు బొంగు సురేష్, అరుకు పార్లమెంటు ప్రతినిధి డొంకాడ రామకృష్ణ, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి మల్లేష్, బిజెపినాయకులు ధూళికేశ్వరరావు, కోలా రంజిత్‌కుమార్, పురుషోత్తంనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠశాల కిట్లను పంపణీ చేసిన టీడీపీ నాయకులు



**గరివిడి, జూలై 5 ప్రభాతవార్త :**

మండలంలోని కొండపాలెం, దుమ్మెద గ్రామాల్లో విద్యార్థులకు టీడీపీ నాయకులు మళ్ళీ బడికిపోదాం పాఠశాల కిట్లను పంపిణీ చేశారు. కొండపాలెంలో మాజీ వైస్ ఎంపిపి బలగం వెంకటరావు, బొడ్డేపల్లి ప్రసన్నకుమార్, పాకలపాటి వర్మరాజు, ఎం.ఎం నిర్మల, బంగారాజు, గొట్టిముక్కల స్తిరాజు, డిసిసిబి డైరెక్టర శివుకు కాంతరావు, దుమ్మెదతోల యజ్జిపురపు సత్యం తదతరులు స్కూల్ బ్యాగ్‌లను పంపిణీ చేశారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తున్నామని దేశీయులు అన్నారు. వద్యార్థులు ఉన్నతంగా చదవాలని వారు కోరారు.

# ప్రమాదవశాత్తూ కాలుజారి మహిళ మృతి

**గుర్ల, జూలై 5 ప్రభాతవార్త :**



గుర్ల గ్రామానికి చెందిన కమ్మింది సామాలమ్మ (44) ప్రమాదవశాత్తూ మృతి చెందినట్లు మృతురాలు అన్నయ్య గుంటమాని రాము ఫిర్దాఉలో పేర్కొన్నారు. ఫిర్యాదులో పేర్కొన్న మేరకు శుక్రవారం ఉదయం మృతురాలు కొత్తగా కట్టిన ఇంటి నుంచి నీరు పట్టుకునేందుకు వెళ్ళింది. ఇంటి నుంచి బటకు వస్తుండగా కొత్త ఇంటికి మెట్లు లేక పోవడం వల్ల ఇసుక మూటలపై నుంచి దిగుతుండగా ప్రమాదవశాత్తూ కాలుజారి కింద పడిపోయింది. ఈ సంఘటనలో తల వెనుక అరుగు బలంగా తగలడం వల్ల తలకు వాపు బలంగా గాం కావడం వల్ల చికిత్స నిమిత్తం విజయనగరం ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్ళారు. అక్కడ వైద్యాధికారి అప్పటికే ఆమె మృతి చెందినట్లు నిర్థారించారు. మృతరాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతురాలు అన్నయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పిహెచ్‌సిలలో అన్ని మందులు ఉండాలి

**సాలూరు, జూలై 5 ప్రభాతవార్త :**



సాలూరు నియోజకవర్గంలో ఉనన ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు అవసరమైన అన్ని మందులు అందుబాటులో ఉండాలని స్త్రీ,శిశు గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మిడి సంద్యారాణి వైద్య అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. శుక్రవారం సంద్యారాణి నివాసం వద్ద వైద్యాధికారులతో చరవాణితో సమీక్ష జరిపారు. ఆమె మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ఉన్న పిహెచ్‌సిలకు మలేరియాకు సంబందించి మందులు అందుబాటులో ఉండేటట్లు జిల్లా కలెక్టర్‌కు అలాగే డిఎంఅండ్‌హెచ్‌ఒకు గత నెలలో సూచించానన్నారు. అలాఏగ జ్వరాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని డిఎంఅండ్‌హెచ ఒను ఆదేశించారు. హాస్టల్, స్కూల్ విద్యార్థులు వేడి నీళ్ళు తాగాలని జ్వరం వాంతులు ఏ అనారోగ్య సమస్య వచ్చిన వెంటనే సిహెచ్‌సి అలాగే పిహెచ్‌సిలకు వెళ్ళాలని పలు సూచనలు చేశారు.

# ప్రజాప్రతినిధులను గౌరవించాలి : ఇవోపిఆర్‌డి

**శృంగవరపుకోట, జూలై 5 ప్రభాతవార్త :**




ప్రజాప్రతినిధులను గౌరవించాలని మళ్ళీ ఇలాంటి తప్పులు పునరావృతం కాకుండా చూడాలని ఇవోపిఆర్‌డి లక్ష్మి తెలిపారు. శుక్రవారం మండలంలోని బొడ్డవర రామాలయంలో గ్రామసభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా కొంతవరకు రసబాస జరిగింది. ఇటీవల జరిగిన పింఛన్లు పంపిణీలో కూడా సర్పంచ్ మీనాకు జరిగిన అవమానానికి ఆమె సభలో తీవ్ర ఆవేదనకు గురయ్యారు. గిరిజన సర్పంచ్ అనే చిన్న చూపుతో తనను ప్రతీ కార్యక్రమానికి పిలిచి ఆహ్వానించి అవమానిస్తున్నారని ఆమె ఆరోపించారు. పార్టీలకు అతీతంగా తను గ్రామ అభివృద్ధికి పూర్తిగా కృషి చేస్తున్నామని అయినప్పటికీ తనపై కొందరు రాజకీయ పక్షపాతం చూపిస్తున్నామని ఆమె అన్నారు. అనంతరం ఇవోపిఆర్‌డి మాట్లాడుతూ సర్పంచ్‌కు జరిగిన అవమానాలకు చింతిస్తున్మాన్నారు. ఇకపై ఇలాంటి సమస్యలు తలెత్తకుండా పంచాయతీ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా అందరం కలిసి కృషి చేద్దామని ఆమె సూచించారు. టీడీపీ నాయకులు ఇందుకూరి శ్రీనురాజు, మురళీమోహనరాజులు మాట్లాడుతూ సర్పంచ్ అంటే మాకు గౌరవం ఉందని ఆమెను ఎవరు అవమానించలేదన్నారు. గ్రామ అభివృద్ధికి పూర్తిగా సహయసహకారాలు అందిస్తామనానరు. ఈ కార్యరకమంలో వైస్ సర్పంచ్ అడారి అప్పారావు, గ్రామ ఇన్‌చార్జి కార్యదర్శి బంగారునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

इंडियन बैंक
ఇండియన్‌బ్యాంక్
బొబ్బిలి బ్రాంచ్, కేరాఫ్ : వెంకట రమణ ఏజెన్సీస్, చర్చ్ సెంటర్, బలిజిపేట రోడ్డు, బొబ్బిలి, విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 535558.

**ఇ-వేలం ద్వారా వాహనం అమ్మకం**

ఈ దిగువ ఉదహరించిన ఖాతాదారులు మా బ్యాంకు నుండి వాహనముల కొనుగోలు నిమిత్తం లోను సౌకర్యమును పొందియున్నారు. బ్యాంకుకు చెల్లించవలసిన వాయిదాలను సక్రమంగా చెల్లించనందున బ్యాంకు వారు వాహనములను స్వాధీనం చేసుకొని "యధాతథ స్థితి"లో వేలం ద్వారా అమ్ముటకు నిర్ణయించినారు. వాహనం లోన్ తాలూకు అసలు బకాయిసొమ్ము, వడ్డీ మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనుటకై ఆన్‌లైన్ వేలమునకు ఆహ్వానించడమైనది.

| ఋణగ్రహీత పేరు & అకౌంట్ నెం. | వాహనం & మోడల్ | వాహనం నెం. | రిజర్వు ధర & ఇఎమ్‌డి |
| --- | --- | --- | --- |
| శ్రీ గొర్లె వెంకట నాయుడు అకౌంట్ నెం.6707958162 | MARUTHI CIAZ SMART HYBRID DELTA/PETROL | AP35AR0222 | రూ.4,80,000/- రూ.48,000/- |

ఇ-వేలం తేది మరియు సమయం : 26-07-2024 ఉ॥ 11.00 గం॥లకు
బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయం : 25-07-2024 సా॥ 04.00 గం॥ల వరకు
బిడ్ పెంపుదల : బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను రూ.1,000/-లతో గుణింపు ఆన్‌లైన్‌లో హెచ్చించవలెను.

నియమ నిబంధనలు : 1) రిజర్వు ధరకన్నా తక్కువ ధరకు వాహనము అమ్మబడదు. 2) విజయవంతమైన పాటదారుడు అంగీకరించిన అమ్మకపు ధర 7 రోజులలోపు చెల్లించవలెను. చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసు లేకుండా అప్పటి వరకు చెల్లించిన మొత్తమును కోల్పోవుదురు. 3) వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. 4) తేది.15-07-2024 నుండి 24-07-2024 తేదిన ఉ॥ 10 గం॥ల నుండి మ॥ 12 గం॥ల వరకు వాహనములను తనిఖీ చేసుకోగలరు. వాహన తనిఖీ కొరకు సంప్రదించవలసిన నెంబర్లు: 89442 53377. 5) ఇతర వివరములకు బ్రాంచ్ మేనేజ్, ఇండియన్ బ్యాంక్, బొబ్బిలి బ్రాంచ్, విజయనగరం జిల్లా. మొబైల్ నెం.: 96521 56611 నందు మరియు ఇ-వేలం కొరకు మెస్సర్స్ C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ ధరణికృష్ణ, మొబైల్ నెం.9948182222 నందు సంప్రదించవచ్చును. ధరావత్తు చెల్లించు అకౌంట్ నెం.6097913389, (IFSC: IDIB000V026), అకౌంట్ పేరు: E-Auction EMD Account.

తేది : 05-07-2024, ప్రదేశం : బొబ్బిలి
సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

# అధికారులు అంకితభావంతో పని చేయాలి

## -జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం, జూలై 5 ప్రభాతవార్త



అధికారులు అంకితభావంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ జి.ఆర్. రాధిక, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్‌లతో కలిసి జిల్లా అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అర్హత కలిగిన ప్రతీ లబ్ధిదారునికి అందించే దిశగా అంకితభావంతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. అందరూ చురుకుగా ఉంటూ పని చేయాలన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే తెలియజేయాలని చెప్పారు. సిబ్బందిని అప్రమత్తతతో పని చేయించాలని, అన్ని శాఖలు సమన్వయంతో విధులు నిర్వహించిన నాడే మంచి ఫలితాలు సాధించగలమన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, టెక్కలి సబ్‌కలెక్టర్ నూరుల్ కమార్, శ్రీకాకుళం, పలాస ఆర్డీఓలు సిహెచ్ రంగయ్య, భరత్‌నాయక్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, జెడ్పీ సీఈఓ వెంకటేశ్వరరావు, డీపీఓ వెంకటరావు, ఐసిడిఎస్ పీడీ శాంతిశ్రీ, డిఆర్‌డిఎ కిరణ్‌కుమార్, డ్వామా పీడీ చిట్టిరాజు, ఎపిసి జయప్రకాష్ మైన్స్ డిడి సత్యనారాయణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి.మీనాక్షి, సీపిఓ లక్ష్మీ ప్రసన్న, ఆర్అండ్‌బి ఎస్ఈ జాన్ సుధాకర్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రీధర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించాలి

కొత్తూరు, జూలై 5 ప్రభాతవార్త



మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించాలని కొత్తూరు మండల విద్యాశాఖాధికారులు సిహెచ్.గోవింద, ఎన్.శ్రీనివాసరావులు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం మండలంలోని వంశధార నదీతీర గ్రామమైన వసపలోని కెజిబివి పాఠశాలను ఆకస్మిక సందర్శన చేశారు. ఈ మేరకు కెజిబివి పాఠశాలలో మధ్యాహ్న భోజన ఏర్పాట్లపై ఆరా తీశారు. భోజనం ఎలా ఉందని విద్యార్థులతో నేరుగా మాట్లాడుతూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తూ రుచికరంగా వండి పెట్టాలని ఆదేశించారు. ఇదిలా ఉండగా పాఠశాలలో 254 మంది విద్యార్థినిలు ఉండాల్సి ఉండగా 228 మంది మాత్రమే అందుబాటులో ఉన్నట్లు స్థానిక విలేకర్లకు ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠశాలను నెమ్మదిగా నేర్చుకునే (స్లో లెర్నర్స్) గుర్తించి రోజువారీ ప్రత్యేక తరగతులను ఏర్పాటు చేసి వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు అందించారు. అనంతరం విద్యార్థినిలతో కలిసి సహపంక్తి భోజనం చేయడం విశేషం. మండల విద్యాశాఖాధికారుల ఆకస్మిక తనిఖీ సమయంలో కెజిబివి పాఠశాల ప్రిన్సిపాల్ పల్ల రాధిక ట్రైనింగ్‌లో ఉన్నట్లు తెలిసింది. పాఠశాల ఆకస్మిక సందర్శన సమయంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఎన్.ఉషారాణి సిబ్బంది ఉన్నారు.

# ముఖ్యమంత్రి దృష్టిలో పెట్టి న్యాయం చేస్తాం

రేగిడి, జూలై 5 ప్రభాతవార్త






ఆంధ్రప్రదేశ్ సచివాలయం అమరావతిలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కార్మికశాఖ వాసంశెట్టి సుభాష్ మొదలగు కేబినెట్ మంత్రులను అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్ ఉద్యోగులు, రాష్ట్ర నాయకులు కలిసి వారి పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని వారికి అందజేశారు. అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్ ఉద్యోగులు మంత్రులతో మాట్లాడుతూ ఉద్యోగులను జీవో నెంబర్ 686 ప్రకారం నియామకాలు చేపట్టి గత ప్రభుత్వం, సిఎఫ్‌డబ్ల్యు అధికారులు అనాధికారికంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులకు ఈ మెయిల్ ద్వారా సమాచారం తెలియజేస్తూ వేతనాలు అమలు చేయకుండా తీవ్ర అన్యాయానికి గురి చేశారని తక్షణమే యుపిహెచ్‌సి మరియు నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులందరికీ మినిమం టైంస్కేల్ ఒకే కేడర్, ఒకే వేతనం, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, సమానం సౌకర్యాలు కల్పించాలని వినతిపత్రం ద్వారా సమస్యలు వారికి అందజేశారు. అలాగే ఢిల్లీ, హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్, అస్సాం, హర్యానా, ఒడిశా మొదలగు రాష్ట్రాలు వలె మన రాష్ట్రంలో నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేసేందుకు అవసరమైన తగు చర్యలు చేపట్టాలని కోరారు. గత ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగా ఉద్యోగాల నుంచి తొలగించిన చంద్రన్న సంచార చికిత్స 104 ఎఎన్ఎంలకు తక్షణమే ఉద్యోగాలు ఇచ్చి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. మంత్రులు నారా లోకేష్, అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్, సుభాష్‌లు మాట్లాడుతూ వినతిపత్రాన్ని పరిశీలిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టిలో పెట్టి తగు న్యాయం చేసేలా కృషి చేస్తామని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్ ఉద్యోగులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.సింహాచలం, చైర్మన్ డి.దయమని, గౌరవఅధ్యక్షులు నాగేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజా రత్నరాజు, బి.విజయ్, చాందిని, మఠాన్, అనురాధ, బేబిరాణి, సునీత, రాజ్యలక్ష్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ఓటమి చెందిందని మనస్థాపంతో ఆత్మహత్యాయత్నం

ఆముదాలవలస, జూలై 5 ప్రభాతవార్త



మండల పరిధి జగన్మోహన్‌రెడ్డి రెండవసారి ముఖ్యమంత్రి కాలేదని పార్టీ అధికారంలోకి రాలేదని ఎన్నికల ఫలితాల నుంచి మనస్థాపనకు గురై చివరకు గడ్డి మందు తాగి వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన విషయం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే పాత నిమ్మతొర్లాడ గ్రామానికి చెందిన పెంట చిన్నప్పడు (27) గడ్డి మందు తాగి గురువారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పార్టీ ఓటమి చెందిందని తరచూఐ బాధపడుతూ మనస్థాపానికి గురయ్యారు. పార్టీ ఓటమిని జీర్ణించుకోలేక కుటుంబ సభ్యుల వద్ద తన స్నేహితుల వద్ద ఆవేదన వ్యక్తం చేసేవాడు. చివరికి గురువారం పొలానికి కలుపు నివారించేందుకు వినియోగించే గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అపస్మారక స్థితిలో ఉన్న అతన్ని కుటుంబ సభ్యులు వైద్య సేవల కోసం జెమ్స్ ఆసుపత్రికి తరలించారు. వైద్య సేవలు అందుతున్నప్పటికీ అపస్మారక స్థితిలోనే ఉన్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. పెంట చిన్నప్పడుకు భార్య లావణ్య, నాలుగేళ్ల కుమార్తెతో పాటు తల్లి సరస్వతి ఉన్నారు. భర్త ఇటువంటి ఘటనకు పాల్పడడంతో భార్య రోధన వర్ణనాతీతం. చిన్నపిల్లలతో తాను ఎలా బతికేది అంటూ ఏడుస్తోంది. అసలే పేదరికంతో బాధ పడుతున్న వారికి వైద్య ఖర్చులు భారంగా మారాయి. విషయం తెలుసుకున్న మండల పార్టీ అధ్యక్షుడు తమ్మినేని శ్రీరామమూర్తి ఆసుపత్రికి వెళ్లి కుటుంబ సభ్యులకు ఓదార్పు చేపట్టి పార్టీపరంగా కుటుంబం ఆదుకునేందుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

# పౌష్టికాహారం పంపిణీలో తేడాలొస్తే చర్యలు

ఇచ్ఛాపురం, జూలై 5 ప్రభాతవార్త



గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు అందించే పౌష్టికాహారం పంపిణీలో తేడాలొస్తే చర్యలు తప్పవని ఐసిడిఎస్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ జి.చిన్మయదేవి అన్నారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగరాణి ఆధ్వర్యంలో కస్పా జాలారీవీధి, కొత్తవీధి అంగన్వాడీ కేంద్రాల్లో టేక్ హోం రేషన్ విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ లావణ , సూపర్‌వైజర్ సుజాత పాల్గొన్నారు. గొల్లవీధి అంగన్వాడీ ప్రీస్కూల్‌లో బాలసంజీవిని పంపిణీ కార్యక్రమం చేపట్టారు. నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కాళ్ల జయదేవ్ వీటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాళ్ల జయ, ఉమా,పాల్గొన్నారు.



కంచిలి మార్కెట్ యార్డ్‌లో సెక్రటరీగా పని చేస్తున్న చొక్కర తాతారావు ఆరోగ్యం బాగులేనందున శుక్రవారం మరణించారు.

ప్రభాతవార్త-కంచిలి

# కౌలు రైతులు గుర్తింపు కార్డు కోసం ధరఖాస్తు చేసుకోవాలి

ఇచ్ఛాపురం, జూలై 5 ప్రభాతవార్త



కౌలు రైతులు గుర్తింపు కార్డుల కోసం ధరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయాధికారి భార్గవి అన్నారు. బెల్లుపడ, ఈదుపురం, కొఠారిలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. ఖరీఫ్ మరియు రబీ సీజన్‌కు రెవెన్యూశాఖ కౌలు రైతు గుర్తింపు కార్డు అందిస్తుందని దీని ద్వారా రైతు బీమా, పంటల బీమా, ఇన్‌ఫుట్ సబ్సిడీ వర్తిస్తుందని చెప్పారు. గత ఏడాది సేకరించిన మట్టి నమూనాలను రైతులకు అందజేశారు.

# నేడు పెంపుడు జంతువులకు ఉచిత ర్యాబీస్ టీకాలు

కోటబొమ్మాళి, జూలై 5 ప్రభాతవార్త



ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా శనివారం కోటబొమ్మాళి పశువైద్య ప్రాంతీయ ఆసుపత్రిలో ఉదయం 8 గంటల నుంచి పెంపుడు జంతువులకు ఉచితంగా రాబీస్ టీకాలు వేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని పెంపుడు జంతువుల యజమానులు సద్వినియోగం చేసుకోవాలని పశువైద్య సహాయ సంచాలకులు డాక్టర్ మంద లోకనాథం తెలిపారు. కుక్కల నుంచి మనుషులకు, అలాగే మనుషుల నుంచి కుక్కలకు సోకే వ్యాధుల నివారణకు ఈ టీకాలు వేయాలని, ప్రాణాంతక వ్యాధులైన ర్యాబీస్, అంత్రాక్స్, బ్రూసెల్లోసిస్ వ్యాధులు ప్రజలకు ప్రబలకుండా ఈ టీకాలు కుక్కలకు వేయించాలని ఆయన సూచించారు.

# అందుబాటులో ఉంటా... అభివృద్ధి చేస్తా

## జిల్లా నూతన కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం, జూలై 5 ప్రభాతవార్త



ఎంతో చైతన్యం కలిగిన జిల్లా శ్రీకాకుళం జిల్లా అని అందరికీ అందుబాటులో ఉంటూ అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయం, ప్రజల సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తానని నూతన కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. ఎక్కువ శాతం ప్రజలు జిల్లాలో వ్యవసాయంపైనే ఆధారపడుతున్నందున ఆ రంగాన్ని ముందుకు తీసుకెళ్లడం తన తొలి ప్రాధాన్యత అని చెప్పారు. కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన తొలిసారిగా మీడియా ప్రతినిధులతో సమావేశమై ఒక్కొక్కరిని పేరుపేరునా పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆయన కొద్దిసేపు మాట్లాడారు. తనది మహారాష్ట్ర అని, ఇంజనీరింగ్ చదివి 2016 ఐఎఎస్ బ్యాచ్ అధికారిగా రాష్ట్రంలో అడుగుపెట్టి గుంటూరు అసిస్టెంట్ కలెక్టర్‌గా పని చేసి తర్వాత నూజివీడు సబ్ కలెక్టర్‌గా తొలిసారి విధుల్లో చేరిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. కాకినాడ, విజయవాడ లాంటి పెద్ద కార్పోరేషన్లకు కమిషనర్‌గా పని చేసానని చెప్పారు. వ్యవసాయం, విద్య, వైద్యం లాంటి అంశాలపై పక్కా ప్రణాళిక రూపొందించుకుని ఫలితాలు సాధిస్తామని, ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. రెండు పెద్ద కొర్పోరేషన్లకు కమిషనర్‌గా పని చేసిన అనుభవం ఉన్నందున జిల్లాలో పట్టణాల అభివృద్ధికి తన వంతు సహకారం పూర్తిస్థాయిలో ఉంటుందని చెప్పారు. అనంతరం ఆయన జిల్లాలో ప్రధాన సమస్యల గురించి, వంశధార ప్రాజెక్టు, నదుల అనుసంధానం లాంటి అంశాలపై జర్నలిస్టులు ప్రస్తావించిన అంశాలను ఆసక్తిగా విన్నారు. అలాగే అక్రిడేషన్లు, జర్నలిస్టు ఇళ్ల స్థలాలకు సంబంధించి కొందరు ప్రస్తావించిన అంశాలపై కూడా సానుకూలంగా స్పందిస్తూ మరో మూడు నాలుగు వారాల్లో మరోసారి కలిసి చర్చిద్దామని, జిల్లాలో ఎలాంటి ప్రజా ప్రయోజన సమస్యలున్నా నేరుగా తనకు సంప్రదించవచ్చునని కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్ చెప్పారు.

# తోటవాడలో ఎరువుల పంపిణీ

బూర్జ, జూలై 5 ప్రభాతవార్త



మండలంలోని తోటవాడ పంచాయతీలో రాజుపేట, తోటవాడ గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ నాయకుడు, మాజీ వైస్ ఎంపీపీ ప్రభాకర్ గురువారం ఖరీఫ్ సీజన్‌కి అవసరమైన ఎరువులను రైతులకు అందజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రైతుల సంక్షేమం ధ్యేయంగా పని చేస్తున్నారని ఇందులో భాగంగానే సుఖీభవ పేరుతో వ్యవసాయ ఖరీఫ్ సీజన్‌లో వ్యవసాయ పెట్టుబడుల కోసం 20వేల రూపాయలు అర్హులైన ప్రతి రైతుకు వారి ఖాతాలో నేరుగా జమ చేయనున్నారని భరోసా ఇచ్చారు. రైతులందరికీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు వంటివి నాణ్యమైనవి అందిస్తున్నారన్నారు. ఆయనతో పాటు మాజీ సర్పంచ్ గేదెల ప్రసాదరావు, టీడీపీ నాయకులు సీపాన ధనుంజయరావు, వ్యవసాయశాఖ సిబ్బంది, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పూడికతీత పనులు పరిశీలన



కంచిలి, జూలై 5 ప్రభాతవార్త

మండల పరిధిలో గల మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పైడిగాం ఛానెల్ జలంత్రకోట మరియు బూరగాం గ్రామ పంచాయతీల్లో ఎంజిఎన్ఆర్‌జిఎస్ ద్వారా జరుగుతున్న పూడికతీత పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వి.నీరజ, జి.ధనుంజయ, ఎపిఓ (ఎంజిఎన్ఆర్‌జిఎస్) టీఏలు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# పెంపుడు కుక్కలకు రాబీస్ వ్యాధి నిరోధక టీకాలు

కంచిలి, జూలై 5 ప్రభాతవార్త



ఈ నెల 6వ తేదీ శనివారం జూనోసిస్ డే సందర్భంగా కంచిలి పశు వైద్యశాలలో పెంపుడు కుక్కలకు రాబీస్ వ్యాధి నిరోధక టీకాలు వేయ బడునని పశు వైద్యాధికారి డాక్టర్ టి. శిరీష తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.



మండలం పెద్ద శ్రీరాంపురం గ్రామ పంచాయతీ ఒరియానారాయణపురం గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, సతీష్, అప్పలరాజు, ప్రసాద్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ప్రభాతవార్త-కంచిలి

శ్రీకాకుళం వార్త



# నిరుపేద శస్త్రసచికిత్సకు ఆర్థిక వితరణ

ఇచ్ఛాపురం, జూలై 5 ప్రభాతవార్త

తేలుకుంచి గ్రామానికి చెందిన చొక్క పుష్ప అనే నిరుపేదకు కంటి శస్త్రచికిత్స నిమిత్తం 12వేల రూపాయలను అందజేశారు. గ్రామానికి చెందిన యువభారత్ సేవా ఫౌండేషన్ ఈ మొత్తాన్ని కంటి ఆపరేషన్ నిమిత్తం అందజేశారు.

# శాకాంబరిదేవి రూపంలో దుర్గాదేవి

కోటబొమ్మాళి, జూలై 5 ప్రభాతవార్త



మండలం పాకివలస గ్రామంలో కొలువై ఉన్న కనకదుర్గాదేవి శుక్రవారం శాకంబరిదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం అమ్మవారికి ప్రీతిపాత్రమైన రోజు కావడం, ఇదే రోజు అమావాస్య కావడంతో భక్తులు అమ్మవారిని పలు రకాల కూరగాయలతో శాకాంబరిదేవిగా అలంకరించారు. దీంతో భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# కుటుంబ ఆదాయం తక్కువగా ఉన్న మహిళలను గుర్తించండి : ఏపీఎం

ఆముదాలవలస, జూలై 5 ప్రభాతవార్త



మహిళా స్వయంశక్తి సంఘాలలో పదివేల లోపు కుటుంబ ఆదాయం ఉన్న మహిళలను గుర్తించి మండల సమాఖ్యకు తెలియపర్చాలని వెలుగు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అసిస్టెంట ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. శుక్రవారం స్థానిక దూసి పంచాయతీలో మహిళా సంఘాలతో ఏర్పాటు చేసిన గ్రామైక్య సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం తక్కువ ఆదాయం ఉన్న కుటంబాలలో జీవనోపాదులను మెరుగుపర్చడానికి అవసరమైన రుణ సౌకర్యం శ్రీనిధి బ్యాంకు ద్వారా కల్పించి వారి కుటుంబ ఆదాయాన్ని మెరుగుపర్చుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. ప్రతి కుటుంబంలో ఆడపిల్లలను కూడా మగ పిల్లలతో సమానంగా చదివించాలని ఎట్టి పరిస్థితుల్లోనూ బాల్య వివాహాలు వేయకూడదని, ఆడపిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం ప్రతినిధులతో పాటు క్లస్టర్ కోఆర్డినేటర్ చంద్రరావు, విఓఏ సువర్ణ, స్వయంశక్తి సంఘాల లీడర్లు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై సమీక్షా సమావేశం

పార్వతీపురం, జూలై 5 ప్రభాతవార్త :



డయేరియా, సీజనల్ వ్యాధులను ప్రబలకుండా మున్సిపల్ సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో కమిషనర్ స్టాఫ్ డయేరియా కార్యక్రకమం, సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకుని మున్సిపల్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మున్సిపల్ సిబ్బందికి సూచనలు ఇస్తూ వార్డులలో డీసిల్టింగ్, యాంటీ లార్వా స్ప్రేయింగ్ ఖచ్చితంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. తాగునీరు సరఫరా సమయంలో సంబందిత ఎనిమిది సెక్రటరీలు కోఆర్డినేషన్ టెస్ట్‌లు తరుచుగా చేసి రీసోర్స్‌ను కార్యాలయ సంబందిత అధికారులకు అందజేయాలని సూచించారు. ప్రజలందరూ నీటి వేడి చేసుకుని తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈ, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ తదితరులు కూడా పాల్గొన్నారు.

# నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప దేవాలయం

చీపురుపల్లి, జూలై 5 ప్రభాతవార్త :



చీపురుపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ అయ్యప్ప ఆలం నిర్మాణానికి చీపురుపల్లిలో మెయిన్‌రోడ్డుకు చెందిన సుంకర సాయికృష్ణ మమత కుటుంబ సభ్యులు యాభై వేల రూపాయలు నగదును వితరణగా ఇచ్చారు. ఆలయ ట్రస్టు బోర్డు మెంబర్స్ అప్పికొండ ఆదిబాబు, ఎస్.వి.జి శ్రీనివాసరావు, గంట్యాడ విష్ణుమూర్తి, దాసరి రవిశంకర్, దిలీప్‌కుమార్, దనుక, ఒమ్మి రమేష్, గురుస్వామి గుడ్డ శ్రీనివాసరావు, గొల్లస్వామి కడగల సూర్యారావులకు శుక్రవారం ఆలయ ప్రాంగణం వద్ద శంకర్‌సాయికృష్ణ దంపతులు అందజేశారు.

# విద్యతోనే వ్యక్తి అభివృద్ది ముడి

## ఎంఎల్ఏ లోకం నాగమాధవి


నెల్లిమర్ల,జూలై 5 ప్రభాతవార్త :



విద్యతోనే వ్యక్తి జీవితం , అభివృద్ధి ముడిపడి ఉంటుందని, ప్రతి విద్యార్థి విద్యపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని ఎంఎల్ఏ లోకం నాగమాధవి అన్నారు. మండలంలోని కొండవెలగాడ ఉన్నత పాఠశాలలో విద్యార్దులకు స్టూడెంట్ కిట్‌ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎంఎల్ఏ లోకం నాగమాధవి తన చేతుల మీదుగా విద్యార్దులకు స్కూల్ బ్యాగ్‌లు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యారంగానికి తమ కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇవ్వనున్నదని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్దులు, వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగారాజు, సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్‌లతో పాటు , ఎంపీపీ అంబళ్ల సుధారాణి,టిడిపి మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్‌గ్రామ సర్పంచ్ గదల బంగారమ్మ,టిడిపి జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు,వైసిపి నాయకుడు అంబళ్ల శ్రీరాములునాయుడు, టిడిపి నాయకులు దంతులూరి అజయ్‌బాబు, మొయిద సత్యనారాయణ (శ్రీను), సీతంనాయుడు, చల్లా రాము, జనసేన నాయకుడు గదల అచ్చింనాయుడు,ఎంఎం నాయుడు,బిజెపి నాయకుడు బూర్లె శ్రీదర్, ఎంపీడీఓ జి.రామారావు,తహసీల్దార్ డి.ధర్మరాజు, ఎంఇఓలు ఉపాధ్యాయుల సూర్యనారాయణమూర్తి, ఈపు విజయ్‌కుమార్, ఉన్నత పాఠశాల హెచ్ఎం జ్ఞాన ప్రసాద్, విద్యార్దులు , విద్యార్దుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బొబ్బిలి ప్రభుత్వఆసుత్రిని ప్రవేటుకు ధీటుగా చేస్తా

బొబ్బిలి, జూలై 5 ప్రభాతవార్త :



స్థానిక సిహెచ్‌సిని కార్పోరేటు ఆసుపత్రికిగా దీటుగా తయారు చేయిస్థానని ఎమ్మెల్యే అర్‌విఎస్‌కెకె రంగారావు(బేబినాయన)వెల్లడించారు. శుక్రవారం ఆసుపత్రి అభివృద్ధి సలహా మండలి సమావేశం ప్రధాన డాక్టర్ గేదెల శశిభూషణరావు అద్యక్షతన నిర్వహించారు. ఈసమావేశంకు ఎమ్మెల్యే చైర్మన్‌గా విచ్చేసారు.ముందుగా అసుత్రిలో అన్నివార్డులు పరిశీలన చేసి ఎవరు ఏమిటి ఎందకు పని చేస్తారు. అన్నివివరాలు తెలుసు కొన్నారు. ఇక్కడ కావలసిన సౌకర్యాలు అతిత్వొరలో కల్పిస్థామని అన్నారు. కావలిసిన వసతులు నాసొంత సొమ్ముతోనైనా కల్పిస్థామని అన్నారు. పైన రెండవ ఫ్లోర్ కు జిల్లాఅధికార్లు రప్పించి ఎష్టిమేషన్ వేయిస్థామని అన్నారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ ఈదే సొమ్ముతో రెండు ఫ్లోర్లుకాగా ఇక్కడ గతప్రభుత్వాలు చేసిన తప్పదమే అన్నారు.దీనివలన రెండొఫ్లోరుకు అన్నివిధాలుగా పనులు చేపట్టి అప్పుడు 100పడకలువచ్చే విధాగా చర్యలు తీసుకొంటామని అన్నారు.ఇంకా ఆసుపత్రికి కావలసిన సౌకర్యాలపై యుద్ధప్రాతిపధకపై పనులు చేడతామని అన్నారు.ఈకార్యక్రమంలో ఎంపిడిఓ రవికుమార్ , డాక్టర్ రామనరేష్, పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యేకు గణంగా సన్మానించారు.

# ప్లేయర్ల శాలరీ క్యాప్ రూ.100 కోట్లకు పెంపు





## ఒక్కో ఫ్రాంచైజీ 25 మంది కొనుగోలుకు వీలు

## ఐపిఎల్ వేలానికి బిసిసి ఊహించని ట్విస్ట్

**న్యూ ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)-2025, సీజను 18 కోసం సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఈలోపే ఎడిషన్‌కు ముందుగా జరిగే ఆటగాళ్ల మెగా వేలం సన్నాహాలు జరుగుతున్నాయి. ఇందులో తొలి అడుగుగా ఇప్పుడు ఆటగాళ్ల శాలరీ క్యాప్, రిటైన్ తదితర అంశాలపై చర్చలు మొదలయ్యాయి. ఐపిఎల్ మెగా వేలం కోసం నిబంధనలను రూపొందించడానికి భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) ఈ నెలాఖరులో సమావేశం కానుంది. ఇప్పటికే ఫ్రాంఛైజీలు తమ డిమాండ్లను క్రికెట్ బోర్డు ముందుంచాయి. ఇందులో ప్రధాన డిమాండ్లను పరిశీలిస్తే జట్టులో 8 మంది ఆటగాళ్లను ఉంచుకోవడం, ఆర్‌టిఎం కార్డ్‌ను కూడా ఉపయోగించడం, వేలం మొత్తాన్ని (శాలరీ క్యాప్) 100 కోట్ల నుండి 120 కోట్ల రూపాయలకు పెంచడం వంటి అంశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో డిసెంబరులో జరగనున్న ఈ మెగా ఆక్షన్‌కు బోర్డు ఇప్పటికే కొన్ని షరతులు పెట్టింది. ఫ్రాంచైజీలతో జర్చలు జరిపిన క్రికెట్ బోర్డు ఆటగాళ్ల రిటైన్, శాలరీ క్యాప్ విషయంలో స్పష్టత తీసుకుంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ మొదలైనప్పటి నుండి ఇప్పటి వరకూ ప్లేయర్ల శాలరీ క్యాప్ విషయంలో స్థిరంగా పెరుగుదల కనిపిస్తూ వచ్చింది.

2008లో ఈ మొత్తం 5 మిలియన్ డాలర్లుగా (41.75 కోట్ల రూపాయలు) ఉంటే ప్రస్తుతం అది 100 మిలియన్ డాలర్లకు (835.07 కోట్ల రూపాయలు) చేరింది. 2025 ఐపిఎల్ వేలానికి సంబంధించి ఫ్రాంచైజీల శాలరీ క్యాప్ 20 శాతం పెంచేందుకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు దాదాపు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. అన్ని ఫ్రాంచైజీల సిఇఒలు ప్లేయర్ల శాలరీ క్యాప్ పరిమితిని పెంచాలని క్రికెట్ బోర్డును ఇప్పటికే కోరాయి. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2023 నుండి 2024 మధ్య కాలానికి ఫ్రాంచైజీలకు 5 శాతం శాలరీ క్యాప్ పెరగగా అంటే 95 కోట్ల రూపాయల నుండి 100 కోట్ల రూపాయలకు పెరగ్గా, ఇప్పుడు ఐపిఎల్-2025 మెగా వేలానికి ముందు జీతం పరిమితిని కనీసం 10 నుండి 20 శాతం పెంచాలని ఫ్రాంచైజీల హెడ్‌లు ప్రతిపాదించారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ నిబంధనల ప్రకారం ఒక్కో ఫ్రాంచైజీ గరిష్టంగా 25 మంది ఆటగాళ్లను, 8 మంది విదేశీ ప్లేయర్లు కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది.

అంటే ఈ ఆటగాళ్లను కొనుగోలు చేయడానికి ఫ్రాంచైజీలకు 110కోట్ల రూపాయల నుండి 120 కోట్ల రూపాయల వరకూ వ్యయం అవుతుంది. ఆమేరకు ఐపిఎల్- 2025 వేలానికి శాలరీ క్యాప్ నిర్ణయించేందుకు దాదాపు ఒక అంగీకారానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఇక కొనుగోలు పరిమితికి సంబంధించి ఆటగాళ్లలో కొంత మందిని అలాగే ఫాంచైజీలు ఉంచుకుం టాయి.



శుక్రవారం టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మను సత్కరిస్తున్న మహారాష్ట్ర సిఎం షిండే

## రోహిత్ మరో ముగ్గురికి ఘనసత్కారం

### రూ.11 కోట్ల నజరానా అందించిన మహారాష్ట్ర సిఎం షిండే

**ముంబయి,జులై 4:** టి20 ప్రపంచకప్‌ను సాధించిన టీమిండియాను మహారాష్ట్ర ముఖ్యమంత్రి సత్కరించారు. వర్షా బంగ్లాలో శుక్రవారం టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ మరో ముగ్గురు టీమ్ సభ్యులను సత్కరించారు. రోహిత్‌శర్మతోపాటు యశస్విజైస్వాల్, శివమ్‌దూబే, సూర్యకుమార్‌యాదవ్‌లను కూడా మహారాష్ట్ర ప్రభుత్వం తరపున సత్కరించి ప్రభుత్వ గౌరవాన్ని, భారత్‌ప్రతిష్టను మరింత ఇనుమడింప చేసారని ప్రశంసించారు. వర్షాబంగ్లాలో టీమ్ కెప్టెన్ రోహిత్‌శర్మను దుశ్శాలువ జ్ఞాపికతో సత్కరించారు. అలాగే టీమ్ సభ్యులు యశస్విజైస్వాల్, శివమ్‌దూబే, సూర్యకుమార్‌యాదవ్‌లను కూడా సత్కరించి వారి విజయపటిమను అభినందించారు. సిఎం షిండే సూర్యకుమార్‌యాదవ్ ప్రతిభను ప్రత్యేకించి ప్రశంసించారు. టి20 ఫైనల్‌మ్యాచ్‌లో సూర్యకుమార్ క్యాచ్‌తో మ్యాచ్ విజయం వరించిందని,అద్భుత ప్రతిభతో ఎస్కైవై పట్టిన క్యాచ్‌తీరును ప్రశంసించారు. అంతేకాకుండా షిండే ప్రభుత్వం టీమిండియా ప్రపంచకప్‌ను 17 ఏళ్ల తర్వాత సాధించి ప్రతిష్టను ఇనుమడింపచేసిందని చెపుతూ రూ.11 కోట్ల రూపాయలు నగదు పురస్కారాన్ని కూడాప్రకటించారు. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను ప్రపంచకప్‌లో టీమిండియా ఓడించడం తనకెంతో సంతోషం కలిగించిందని అన్నారు. దక్షిణాఫ్రికాతోఫైనల్‌లోసూర్యకుమార్‌యాదవ్ బౌండరీలైన్ వద్ద పట్టిన అద్భుతక్యాచ్ మ్యాచ్ మలుపు తిప్పేసిందన్నారు. మహారాష్ట్ర క్రికెట్‌కు చెందిన పరాస్ మాంబ్రే, అరుణ్ కనాడేలు టీమిండియా సహాయక సిబ్బందిగా తమ పాత్రను విజయవంతంగా నిర్వర్తించారని సీఎం షిండే అభినందించారు. ఈకార్యక్రమంలో డిప్యూటిసిఎం దేవేంద్ర ఫడ్నవిస్ మరికొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా పాల్గొన్నారు.

## కెనడా ఓపెన్‌లో రాణిస్తున్న భారత్ షట్లర్ ప్రియాన్షు

**న్యూ ఢిల్లీ:** కెనడా ఓపెన్ కప్-2024లో భారత్ యువ షట్లర్ తన్యా హేమంత్ రాణిస్తోంది. ఈ నేపథ్యంలో రెండో రౌండ్‌కు చేరింది. కెనడాలోని కల్గరిలో జరుగుతున్న మహిళల సింగిల్స్‌లో తన్యా హేమంత్ 21-11, 21-11తో ఐర్లాండ్‌కు చెందిన రాచెల్‌ను చిత్తు చేసి రెండో రౌండ్‌కు చేరింది. ఇక పురుషుల సింగిల్స్ మరో భారత్ యువ షట్లర్ ప్రియాన్షు రజావత్ రెండో రౌండ్‌లోకి ప్రవేశించాడు. తొలి రౌండ్‌లో డెన్మార్క్‌పై గెలిచి రెండో రౌండుకు చేరాడు. 39వ ర్యాంక్ రజావత్ 1721, 2116, 2114తో తన కంటే మెరుగైన ప్రత్యర్థి అయిన డెన్మార్క్‌కు చెందిన ఆటగాడు, 8వ సీడ్ రాస్మస్ జెమ్కెను ఓడించాడు.

## పారిస్ ఒలింపిక్స్‌కు ఇండియా అథ్లెటిక్స్ రెడీ



### మొత్తం 28 మందితో కూడిన ట్రాక్ అండ్ ఫీల్డ్ బృందం

### 26 నుండి ఆగస్టు 11 వరకూ క్రీడలు

**న్యూ ఢిల్లీ:** ప్రతిష్టాత్మక పారిస్ ఒలింపిక్స్-2024 కోసం ఇండియా అథ్లెటిక్స్ టీమ్ సిద్దమైంది. అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పారిస్ ఒలింపిక్స్ కోసం 28 మంది సభ్యులతో కూడిన భారతీయ ట్రాక్ అండ్ ఫీల్డ్ బృందాన్ని శుక్రవారం ప్రకటించింది. భారత్ బృందానికి జావెలిన్ త్రోయర్, టోక్యో ఒలింపిక్స్ గోల్డ్ మెడలిస్ట్ నీరజ్ చోప్రా నాయకత్వం వహించనున్నాడు. ఈ విశ్వ క్రీడలు ఈ నెల 26 వ తేదీ నుండి ఆగస్టు 11 వరకూ జరగనున్నాయి. ఈ ఒలింపిక్స్‌లో భారత్‌నుండి 28మంది అథ్లెట్లు పాల్గొంటున్నారు. ఈ బృందంలో 17 మంది పురుషులు, 11 మంది మహిళలు ఉన్నారు. ఈట్రాక్ ఫీల్డ్ కంటెంజెంట్‌లో భారత్ గోల్డెన్ బాయ్ మరియు పురుషుల జావెలిన్ త్రో డిఫెండింగ్ ఛాంపియన్ నీరజ్ చోప్రా కీలక పాత్ర వహించనున్నాడు. 26 ఏళ్ల నీరజ్ పారిస్‌లో ఆసియా క్రీడల రజత పతక విజేత కిషోర్ జెనాతో కలిసి పాల్గొననున్నాడు.అతను పురుషుల జావెలిన్ త్రో ఈవెంట్‌లో ఒలింపిక్స్‌లో అరంగేట్రం చేయబోతున్నాడు. అలాగే గత ఏడాది ఆసియా క్రీడల్లో బంగారు పతకంసాధించిన అన్నూరాణి మహిళల జావెలిన్ త్రోఈవెంట్‌లో పాల్గొననుంది. నీరజ్, అన్నుతో పాటు, అవినాష్ సేబుల్, ఆసియాలోని టాప్ పురుషుల షాట్‌పుట్ అథ్లెట్లలో ఒకరైన తజిందర్ పాల్ సింగ్ తూర, మహిళల రేస్ వాకర్ ప్రియాంక గోస్వామి, ముహమ్మద్ అనాస్, అమోజ్ జాకబ్ గత ఒలింపిక్స్ ఎడిషన్‌లో పోటీ పడ్డారు.

## కెనడా ఓపెన్ క్వార్టర్స్‌లోకి త్రిసా, జాలీ ద్వయం



**న్యూ ఢిల్లీ:** ప్రతిష్టాత్మక కెనడా ఓపెన్ కప్ మహిళల డబుల్స్‌లో భారత్ యువ షట్లర్ ద్వయం త్రిసా జాలీ, గాయత్రి గోపీచంద్‌లు క్వార్టర్స్‌లోకి దూసుకెళ్లింది. అలాగే పురుషుల విభాగంలో ప్రియాన్షు రజావత్ ముందంజలో ఉన్నాడు. శుక్రవారం జరిగిన మహిళల డబుల్స్‌లో త్రిసా జాలీ-గాయత్రి గోపీచంద్ జోడీ అదరగొట్టింది. తమ కంటే తక్కువ ర్యాంక్ ద్వయమంఐన నటస్జా అంథోనిసెన్-అలిస్సా ట్రిస్టోనెటోనో జోడీపై త్రిసా, గాయత్రీ ద్వయం విక్టరీ సాధించింది. తొలి సెట్ కోల్పోయినా పట్టు విడవక పోరాడిన త్రిసా, గాయత్రి జంట 17-21, 21-7, 21-8తో అలవోకగా గెలుపొందింది. మరో మ్యాచ్‌లో కృష్ణ సాయి-అనుమ ద్వయం, మిక్స్‌డ్ డబుల్స్‌లో రోహన్-రుత్విక జంట ఓటమి పాలయింది. ఇక పురుషుల విభాగంలో భారత్ యువ షట్లర్ ప్రియాన్షు రజావత్ సైతం క్వార్టర్స్‌లోకి అడుగుపెట్టాడు. జపాన్‌కు చెందిన తకుమా ఒబయశినితో జరిగిన రెండో రౌండ్ మ్యాచ్‌లో రజావత్ తన రాకెట్ పవర్ చూపించాడు. తన కంటే మెరుగైన ర్యాంకర్ అయిన తకుమాకు రజావత్ వరుస సెట్లలో చుక్కలు చూపించాడు. వరు సెట్లలో 21-19, 21-11తో జయభేరి మోగించి క్వార్టర్స్‌లోకి కాలు మోపాడు. తర్వాత రౌండ్‌లో నాలుగో సీడ్ అండర్స్ అంటోన్సెన్‌తో భారత్ షట్లర్ తలపడనున్నాడు.

## 'అదానీ'పై హిండెన్‌బర్గ్ ఆరోపణల్లో చైనా హస్తం?:

### మహేశ్ జెత్మలానీ ఆరోపణలు!


**న్యూఢిల్లీ, జులై 5:** అదానీ గ్రూప్, హిండెన్‌బర్గ్ వివాదంపై ప్రముఖ న్యాయవాది మహేశ్ జెత్మలానీ కీలక వ్యాఖ్యలు చేశారు. హిండెన్‌బర్గ్ నివేదిక వెనక చైనా వర్గాల హస్తం ఉందని ఆరోపించారు. అమెరికాకు చెందిన వ్యాపారవేత్త మార్క్ కింగ్‌డన్, అదానీ గ్రూప్‌పై నివేదికను సిద్ధం చేసేందుకు హిండెన్‌బర్గ్‌ను నియమించుకున్నారని తెలిపారు. అదే సమయంలో దానీ షేర్లలో ట్రేడ్ చేసేందుకు కోటక్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్‌ను కూడా సంప్రదించారని ఆరోపించారు. హిండెన్‌బర్గ్‌కు భారత మార్కెట్ల నియంత్రణాధికార సంస్థ సెబి గతవారం షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయం విదితమే. అదానీ గ్రూప్ కంపెనీల షేర్ల విషయంలో 'సహేతకం కాని ట్రేడింగ్' జరిపిందని ఆరోపణలు చేసింది. నివేదిక విడుదలకు ముందే కింగ్‌డన్‌తో హిండెన్‌బర్గ్ అనుబంధం మొదలైందని అందులో పేర్కొంది. తద్వారా అదానీ కంపెనీల షేర్లలో షార్ట్ పొజిషన్లు తీసుకుని నివేదిక విడుదల చేశాక వాటిని వదిలించుకోవడం ద్వారా కింగ్‌డన్ సొమ్ము చేసుకున్నారని ఆరోపించింది. ఇది హిండెన్‌బర్గ్, కింగ్‌డన్ కుట్రలో భాగమని పేర్కొంది. ఈ పరిణామాల ఆధారంగా మహేశ్ జెత్మలానీ తాజాగా ఎక్స్‌లో సుదీర్ఘ పోస్ట్ చేశారు. అది జెత్మలానీ మాటల్లోనే..హిండెన్‌బర్గ్‌ను అదానీ గ్రూప్‌పై నివేదికను రూపొందించడానికి అమెరికన్ వ్యాపారవేత్త మార్క్ కింగ్‌డన్ నియమించారు. అదానీ షేర్లలో ట్రేడింగ్ కోసం ఆఫ్‌షోర్ ఫండ్, ఆఫ్‌షోర్ ఖాతాల ఏర్పాటుకు కోటాక్ మహీంద్రా ఇన్వెస్ట్‌మెంట్‌ని కింగ్‌డన్ సంప్రదించారు.




అలా కోటాక్ ఇండియా ఆపర్చునిటీ ఫండ్ (కెఐఒఎఫ్) ఉనికిలోకి వచ్చింది. హిండెన్‌బర్గ్ నివేదిక తయారీకి ముందే మారిషస్ మార్గంలోఅదానీ షేర్లలో కెఐఒఎఫ్ పెద్ద షార్ట్ పొజిషన్‌లను తీసుకుంది. దీని కోసం 'కింగ్‌డన్ మాస్టర్ ఫండ్' నిధులు అందించింది. ఈ ఫండ్‌లో కింగ్‌డన్ భార్య అన్లాచెంగ్‌తో సహా ఆయన కుటుంబానికి గణనీయ వాటాలున్నాయి. అన్లా చెంగ్ ఒక చైనీస్ అమెరికన్. అమెరికాలో చైనీస్ ప్రయోజనాల కోసం పనిచేస్తోంది. ఆమె చైనా ప్రాజెక్ట్ అనే చైనా అనుకూల మీడియా సంస్థలను నిర్వహించారు. వీటికి అక్కడి కమ్యూనిస్ట్ పార్టీతో సంబంధం ఉందని ఆరోపణలు రావడంతోఅవి మూతపడ్డాయి అంటూ హిండెన్‌బర్గ్ వెనక చైనా వర్గాల హస్తం ఉందని జెత్మలానీ ఆరోపించారు.


## వరల్డ్‌లోనే ఫస్ట్ సిఎన్‌జి బైక్..

**ముంబై, జులై 5:** ప్రపంచంలోనే తొలి సిఎన్‌జి బైక్‌ను ప్రముఖ ఆటో దిగ్గజం బజాజ్ ఆటో శుక్రవారం విడుదల చేసింది. ఫ్రీడమ్ 125 పేరుతో దీన్ని లాంచ్ చేసింది. అట్టహాసంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి కేంద్ర ఉపరిత రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ హాజరయ్యారు. సిఎన్‌జితో పాటు పెట్రోల్‌తో కూడా నడిచే విధంగా ట్విన్ ట్యాంక్‌ను అమర్చారు. పెరిగిన పెట్రోల్ ధరల నుంచి వాహనదారులకు ఈ బైక్ ఊరటనిస్తుందని బజాజ్ ఆటో తెలిపింది. ఫ్రీడమ్ 125 బైక్ మూడు వేరియంట్లలో లభిస్తుంది. ఫ్రీడమ్ డిస్క్ ఎల్ఇడి, ఫ్రీడమ్ డ్రమ్ ఎల్ఇడి, ఫ్రీడమ్ డ్రమ్ వేరియంట్లలో ఈ బైక్ లభిస్తుందని బజాజ్ ఆటో పేర్కొంది. డ్యూయల్ టోన్ కలర్‌తో ఏడు రంగుల్లో ఈ బైక్ లభిస్తుందని తెలిపింది. 125 సిసి ఇంజిన్ కలిగిన ఫ్రీడమ్ 125లో 2 కేజీల సిఎన్‌జి ట్యాంక్, 2 లీటర్ల పెట్రోల్ ట్యాంక్ ఉంటుంది. రెండూ కలిపి 330 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుందని కంపెనీ వెల్లడించింది. ఈ ఇంజిన్ 9.5 పిఎస్ పవర్, 9.7 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తు చేస్తుంది. సిఎన్‌జి, పెట్రోల్ ట్యాంక్‌ను సీటు కింద అమర్చారు. ఈ బైక్ 11 రకాల సేఫ్టీ టెస్టుల్లో పాస్ అయ్యిందని కంపెనీ తెలిపింది. ప్రమాదాలు జరిగినప్పుడు సిఎన్‌జి లీక్ కాకుండా భద్రతా పరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపింది. సాధారణ పెట్రోల్ బైక్‌తో పోలిస్తే 50శాతం తక్కువ ఆపరేటింగ్ ఖర్చుతో ఈ బైక్ నడుస్తుందని, కేవలం ఐదేళ్లలోనే రూ.75 వేల వరకు దీంతో ఆదా చేసుకోవచ్చని బజాజ్ ఆటో పేర్కొంది. సిఎన్‌జి, పెట్రోల్ మోడల్ ఎప్పుడు కావాలంటే అప్పుడు మార్చుకోవచ్చని కంపెనీ చెబుతోంది. బైక్‌ను ఆపకుండానే ఫ్యూయెల్ ఆప్షన్‌ను మార్చుకోవచ్చని తెలిపింది. బ్లూటూత్ కనెక్టివిటీతో కన్సోల్, మోనో షాక్ సస్పెన్షన్, పొడవైన సీటుతో ఈ బైక్ వస్తోంది. ఎల్ఇడి రౌండ్ హెడ్‌ల్యాప్ అమర్చారు.



## గ్యాస్ సిలిండర్లకు క్యూఆర్ కోడ్!

**న్యూఢిల్లీ, జులై 5:** లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ (ఎల్‌పిజి) సిలిండర్లకు త్వరలో క్యూఆర్ కోడ్‌లతో వస్తాయని కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ తెలిపారు. సిలిండర్లకు క్యూఆర్ కోడ్ చర్చ కొనసాగుతోందని చెప్పారు. క్యూఆర్ కోడ్ ఇవ్వడం వల్ల సిలిండర్ల సరఫరాలో అవకతవకలు తగ్గుతాయని అన్నారు. వంటగ్యాస్ సిలిండర్‌ల ట్రాకింగ్, ట్రేసింగ్, ఇన్వెంటరీ నిర్వహణను మెరుగుపరచడంలో సహాయపడతాయని వివరించారు. సిలిండర్ల క్యూఆర్‌కోడ్ ముసాయిదా గ్యాస్ సిలిండర్ రూల్స్ (జిసిఆర్)లో పొందుపరిచినట్లు వివరించారు. తుది నోటిఫికేషన్ త్వరలో వెలువడుతుందని వాణిజ్య అండ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. పెట్రోలియం పేలుడు పదార్థాల భద్రతా సంస్థ పనితీరులో సామర్థ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో పెట్రోలియం, పేలుడు పదార్థాలు, బాణసంచా, ఇతరసంబంధిత పరిశ్రమల ప్రముఖులనుంచి అభిప్రాయాలను కోరేందుకు దేశ రాజధానిలో జరిగిన వాటాదారుల సంప్రదింపులలో మంత్రి ఈ ప్రకటన చేశారు. ఈసమావేశాన్ని పరిశ్ర మల ప్రోత్సాహం, అంతర్గత వాణిజ్య విభాగం (డిపిఐఐటి) ఏర్పాటు చేసింది. డిపిఐఐటి కింద పనిచేసే పెసో, 1884 ఎక్స్‌ప్లోజిన్స్ చట్టం, 1934పెట్రోలియం చట్టం నిబంధన లను నియంత్రించే కీలక బాధ్యతను పర్యవేక్షిస్తుంది. సమావేశంలో గోయల్ పిఇఎస్ఒ ద్వారా మంజూరు చేయబడిన లైసెన్సుల కోసం లైసెన్సింగ్ ఫీజులో మహిళా పారిశ్రామిక వేత్తలకు 80శాతం, ఎంఎస్ఎంఇలకు 50శాతం రాయితీని ప్రకటించారు.



# వాణిజ్యం

## ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 5:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం ఫ్లాట్‌గా ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లనుంచి ప్రతికూల సంకేతాలతో నష్టాల్లో ప్రారంభమైన సూచీలు, చివరికి కొనుగోళ్ల మద్దతుతో కాస్త గట్టెక్కాయి. ముఖ్యంగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు షేర్లలో అమ్మకాలు సూచీలను పడేయగా, జియో ఐపిఒ వార్తల నేపథ్యంలో రిలయన్స్ ఇండస్ట్రీస్‌లో కొనుగోళ్లు సూచీలను కొంతవరకు నిలబెట్టాయి. సెన్సెక్స్ ఉదయం 79,778.98 పాయింట్ల వద్ద ఆరంభంలోనే నష్టాలతో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 79,478.96 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. చివర్లో కోలుకుని చివరికి 53.07 పాయింట్ల లాభంతో 79,996.60 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 21.70 పాయింట్ల లాభంతో 24,323.85 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.48 గా ఉంది. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎన్‌టిపిసి, హిందుస్థాన్ యూనిలీవర్, ఎల్అండ్‌టి, నెస్లే ఇండియా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐటిసి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, సన్‌ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టైటాన్ కంపెనీ, టాటా స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టాటా మోటార్స్, ఏసియన్ పెయింట్స్, టిసిఎస్, బజాజ్ ఫిన్‌సర్వ్, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్, టెక్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.




అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 87.30 డాలర్లు, బంగారం ఔన్సు 2371 డాలర్ల వద్ద ట్రేడయింది.

## ఎయిర్‌టెల్ కస్టమర్ల డేటా లీక్!

**ముంబై, జులై 5:** ప్రముఖ టెలికం సంస్థ భారతీఎయిర్‌టెల్ ఓ వివాదం చుట్టుముట్టింది. దాదాపు 37.5 కోట్ల మంది కస్టమర్ల వ్యక్తిగత వివరాలు హ్యాకింగ్‌కి గురైనట్లు వార్తలు వచ్చాయి. తాజాగా వీటిని ఎయిర్‌టెల్ తీవ్రంగా ఖండించింది. 'న్యూజెన్' పేరుతో ఉన్న హ్యాకర్, ఓ డేటాబేస్‌ను ఉంచాడు. దాన్ని ఎయిర్‌టెల్ కస్టమర్లకు సంబంధించిన డేటాగా పేర్కొన్నాడు. దాంట్లో యూజర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, చిరునామా, ఇ-మెయిల్ ఐడి తదితర వివరాలు ఉన్నాయని తెలిపాడు. కావాల్సిన వారు 50 వేల డాలర్లు చెల్లించి యాక్సెస్ చేసుకోవచ్చని చెప్పుకొచ్చాడు. అయితే ఆ డేటా బేస్‌లో నిజంగానే కస్టమర్ల వ్యక్తిగత వివరాలు ఉన్నాయా? అనేది ఎవరూ ధ్రువీకరించలేదు. ఈ వార్తల్ని ఎయిర్‌టెల్ అధికార ప్రతినిధి తీవ్రంగా ఖండించారు. తమ సెక్యూరిటీ వ్యవస్థలోకి ఇతరులు చొరబడిన ఆనవాళ్లు లేవని స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రాథమిక విచారణ పూర్తి చేశామని తెలిపారు. ఎలాంటి లోసుగులు గుర్తించలేదన్నారు. సంస్థ ప్రతిష్టను దిగజార్చడానికి కొంతమంది చేస్తున్న కుట్రగా ఆయన అభివర్ణించారు.




## క్షీణించిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు షేరు

**ముంబై, జులై 5:** ప్రైవేట్ రుణదాత హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు తన మొదటి వ్యాపార అప్డేట్స్ నివేదించిన తర్వాత, అడ్వాన్సులు, డిపాజిట్లు రెండింటిలో వరుస పతనాన్ని చూపించిన తర్వాత శుక్రవారం ప్రారంభ ఒప్పందాలలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు షేర్ దర 4శాతానికిపైగా క్షీణించింది. దేశంలో అతిపెద్ద ప్రైవేట్ రంగ రుణదాత హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు అడ్వాన్సులు 0.8శాతం క్వార్టర్ ఆన్ క్వార్టర్ (క్యూఒక్యూ) మార్చి 2024 చివరి నాటికి రూ.25.1 లక్షల కోట్ల నుంచి జూన్ 2024 చివరి నాటికి రూ.24.87 లక్షల కోట్లకు పడిపోయాయి. ఏదేమైనా, బ్యాంకు అడ్వాన్సులు సంవత్సరానికి ఆధారంగా రూ.16.30 లక్షల కోట్ల నుంచి 52.6శాతం పెరిగాయి. 2025 మొదటి త్రైమాసికంలో డిపాజిట్లు రూ.23,79,000 కోట్లు, రూ.19,13,100 కోట్ల నుంచి 24.4శాతం వృద్ధిని నమోదు చేశాయి. మొత్తం డిపాజిట్ల మార్చి 31, 2024 నాటికి ఊ.23,79,800 కోట్లతో పోలిస్తే డిపాజిట్లు ఒకేస్థాయిలో ఉన్నాయి. జులై 2023 విలీన ప్రభావం మినహా బ్యాంకు డిపాజిట్లు జూన్ 30, 2023 కంటే 16.5శాతం పెరిగాయని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు తక్కువ ధర డిపాజిట్ల కరెంట్, సేవింగ్స్ ఖాతాల నిష్పత్తి నిష్పత్తి మార్చి 2024చివరి నాటికి 38.2శాతంనుంచి జూన్ 2024 చివరినాటికి 36.3 శాతం తగ్గింది. మొదటి త్రైమాసికంలో లిక్విడిటీ కవరేజ్ నిష్పత్తి మునుపటి త్రైమాసికంలో 115 శాతంతో పోలిస్తే 123 శాతానికి మెరుగుపడింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.